www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 66 సోమవారం, డిసెంబర్ 01, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad





# అంగారకుడి తరహా వాతావరణంలోనూ డ్రోన్లను ఎగరేశారు

## - యువత శక్తిపై మోదీ ప్రశంసలు



**న్యూ ఢిల్లీ :** అంగారకుడి (మార్స్) తరహా గ్రహ వాతావరణంలోనూ డ్రోన్లను ఎగురవేసినందుకు పుణెకు చెందిన యువజనుల టీమ్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందనలు తెలిపారు. ఆ వీడియోను చూస్తే చంద్రయాన్-2 గుర్తుకొచ్చిందని పేర్కొన్నారు. భారతదేశ యువత, ప్రత్యేకించి జెన్-జీ కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు, యువశక్తి అభినందనీయమన్నారు. ఆదివారం 'మన్ కీ బాత్' 128వ రేడియో షోలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ మేరకు పేర్కొన్నారు. ఇస్రో నిర్వహించిన డ్రోన్ కాంపిటీషన్‌కు సంబంధించిన ఒక వీడియోను తాను ఇటీవలే సోషల్ మీడియాలో చూసినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. మార్స్ తరహా వాతావరణంలోకి పుణె యువజనుల టీమ్ వదిలిన డ్రోన్ చాలాసార్లు పడిపోయిందని, అయినా వాళ్లు పట్టు విడవకుండా ప్రయత్నించి కొంతసమయం పాటు డ్రోన్ ఎగిరేలా చేయగలిగారని మోదీ తెలిపారు. వరుస వైఫల్యాల తర్వాత కొత్త ఆత్మ విశ్వాసం మొగ్గ తొడగడం ఆ యువజనుల కళ్లలో తనకు స్పష్టంగా కనిపించిందన్నారు. ఈ వీడియోను చూడగానే ఇస్రో నెట్‌వర్క్ నుంచి దారితప్పిన చంద్రయాన్-2 ల్యాండర్ విక్రమ్ తనకు గుర్తుకొచ్చిందని ప్రధాని చెప్పారు. చంద్రయాన్-2 వైఫల్యం తర్వాతే చంద్రయాన్-3 విజయవంతమైందని ప్రధాని గుర్తు చేశారు.'ఆ వైఫల్యం శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది''2019 సంవత్సరంలో చంద్రయాన్-2 మిషన్ ఫెయిల్ కావడంతో శాస్త్రవేత్తలు నిరాశకు లోనయ్యారు. ఆనాడు విక్రమ్ ల్యాండర్‌తో ఇస్రోకు కమ్యూనికేషన్ తెగిపోయింది. ఈ వైఫల్యం ఇస్రో శాస్త్రవేత్తలను నిలువరించలేకపోయింది. వైఫల్యం ఎదురైన రోజు నుంచే వారు చంద్రయాన్-3 భావి విజయం కోసం పక్కా ప్రణాళిక రచించడం మొదలుపెట్టారు. చివరకు చంద్రయాన్-3 సక్సెస్ అయింది. యువత, శాస్త్రవేత్తల బలమైన సంకల్పమే వికసిత భారత్‌కు పెద్ద బలం' అని ప్రధాని మోదీ చెప్పారు. ఇన్ఫినిటీ క్యాంపస్‌తో అంతరిక్ష రంగానికి ప్రయోజనం'హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్‌కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్ వల్ల భారతదేశ అంతరిక్ష రంగానికి ప్రయోజనం కలుగుతుంది. భారత యువత ఆలోచనలో వచ్చిన మార్పుకు, యువశక్తి పెరిగిన తీరుకు ఈ మార్పులు నిదర్శనాలు. శాటిలైట్లు, జీపీఎస్, నావిగేషన్ సౌకర్యాలు లేని కాలాన్ని ఒక్కసారి ఊహించుకోండి. ఆ టైంలోనూ నావికులు భారీ నౌకలతో సముద్ర మార్గాల్లో రాకపోకలు సాగించేవారు. అత్యంత కచ్చితత్వంతో గమ్యస్థానా లకు చేరుకునేవారు. ఇప్పుడు ప్రపంచ పరిస్థితులు మారాయి. అయినప్పటికీ ఇంకా కొన్ని సవాళ్లు, ప్రశ్నలు మిగిలే ఉన్నాయి' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ'కొన్ని రోజుల క్రితమే నేను ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ ఎంఆర్ఓ కర్మాగారాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించాను. విమానాల మరమ్మతులు, పునరుద్ధరణ, నిర్వహణ విభాగానికి అది ఊతమిస్తుంది. గత వారమే ఐఎన్ఎస్ మాహీ నౌకను భారత నేవీకి అందించాం. భారత నౌకాదళం శక్తిని మరింత పెంచే దిశగా కసరత్తు జరుగుతోంది. ఈవిషయంలో అస్సలు రాజీపడం. మనదేశ యువత, శాస్త్రవేత్తల నిబద్ధత, సంకల్పశక్తిని చూస్తే నాకు చాలా గర్వంగా, ఉత్సాహంగా అనిపిస్తుంది. తేనెటీగల పెంపకం (ఎపీకల్చర్)పైనా ఇప్పుడు మన రైతులకు ఆసక్తి పెరుగుతోంది. 2030 కామన్వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చే బిడ్‌ను భారత్ గెలవడం సంతోషకరం' అని మోదీ తెలిపారు.'వందేమాతరం'తో స్వాతంత్ర్య కాంక్ష రగిలిందిజాతీయ గేయం వందేమాతరం 150వ వార్షికోత్సవాలు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం, అయోధ్య రామ మందిరంలో జరిగిన ధర్మ ధ్వజారోహణ కార్యక్రమం గురించి కూడా 'మన్ కీ బాత్'లో మోదీ ప్రస్తావించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో 'వందేమాతరం' గేయం పోషించిన కీలక పాత్రను ఆయన వివరించారు. ఆ గేయం దేశభక్తుల్లో ఆత్మగౌరవాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందని తెలిపారు. నేటికీ ఆ గేయం ప్రతీ భారతీయుడి మదిలో సగర్వంగా నిలిచి ఉందన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణే పరమావధిగా పనిచేస్తామని మోదీ చెప్పారు.

## తెలుగు తమ్ముళ్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి, నవంబరు30 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం) తెలుగుదేశం పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పేదల సేవలో కార్యక్రమంలో నేతలు అందరూ పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల్లో నిరంతరం ఉంటేనే మంచి రాజకీయ నేతలుగా రాణించగలరని సూచించారు. ప్రజల కష్ట, నష్టాలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణీలో అందరూ నేతలు తప్పని సరిగా పాల్గొనాలని. ఇది పేదల సేవగా భావించాలని సూచించారు. ఫించన్ల పంపిణీలో నేతలు భాగస్వామ్యంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఏలూరు జిల్లాలో సీఎం పర్యటన.కాగా, ఏలూరు జిల్లాలో సీఎం చంద్రబాబు (సోమవారం) పర్యటించనున్నారు. ఉంగుటూరు మండలం గొల్లగూడెంలో పెన్షన్ల పంపిణీలో పాల్గొననున్నారు. అనంతరం గొల్లగూడెంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. ముఖాముఖిలో కార్యకర్తలతో పలు అంశాలపై మాట్లాడనున్నారు. అలాగే, నల్లమాడులో జరిగే ప్రజావేదికలో పాల్గొననున్నారు .

## తెలంగాణలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేక ఎంఎస్ఎం పార్కులు



**హైదరాబాద్, నవంబర్ 30:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేక ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభం కావాలని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 2017-18 నుంచి 2023-24 వరకు మహిళా శ్రామికశక్తి 22 శాతం నుంచి 40.3 శాతంకు గణనీయంగా పెరుగుదల నమోదు చేసిందని మంత్రి వెల్లడించారు.తెలంగాణలో మహిళా శ్రామికశక్తి 52.7 శాతంగా ఉందని, ఇది జాతీయ సగటు 45.2 శాతం కంటే అధికమని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మహిళా స్టార్టప్స్‌ను గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌గా తీర్చిదిద్దేందుకు 'వీ హబ్ 2.0' రూపకల్పన చేస్తున్నామన్నారు. స్కిల్స్, టెక్నాలజీ, ఫైనాన్స్, మార్కెట్, మెంటార్షిప్ ఎకోసిస్టమ్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందని మంత్రి చెప్పారు.ఈ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధే సమాజ ప్రగతికి మార్గం చూపుతుందని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు పేర్కొన్నారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని స్పష్టం చేశారు.ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుంచి రుణాలు పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని కూడా మంత్రి పేర్కొన్నారు. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

## టేకులపల్లిలో భారీగా గంజాయి పట్టివేత




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** భారీగా గంజా యి పట్టుబడింది. టేకులపల్లి మండల ంలోని సాయన్నపేట క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా టేకులపల్లి పోలిసులు రూ.99లక్షల 83వేల గల 199.673కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ప్యాకెట్ల రూపంలో కారు డిక్కీలో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నారు. ఇల్లందు డీఎస్పీ చంద్రభాను తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

## సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల నిబంధనను ఉల్లంగిస్తున్నారు



**హైదరాబాద్, నవంబరు30 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాల పర్యటనలు చేయడంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కవిత ట్వీట్ పెట్టారు. పట్టణ ప్రాంతాల్లో సీఎం పర్యటనలకు. ప్రభుత్వ సొమ్ముతో ప్రచారం చేస్తున్నారా. అని ప్రశ్నించారు.ఎన్నికలు గ్రామాల్లో ఉంటే .. జిల్లా కేంద్రాలకు వెళ్లి ముఖ్యమంత్రి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారా అని ఎద్దేవా చేశారు. అక్కడికి జిల్లా ప్రజలు అందరినీ ప్రభుత్వ సొమ్ముతో తరలించి ఏం సందేశం ఇస్తారని దెప్పిపొడిచారు. ఇది ముమ్మాటికీ ఎన్నికల నిబంధనను ఉల్లంఘించటమేనని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఈ విషయంలో జోక్యం చేసుకుని, ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనను వెంటనే నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు.

## రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం




**హైదరాబాద్, నవంబర్ 30:** తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రెండో దశ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. నేటి నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఈ నామినేషన్లను స్వీకరిస్తారు. 3వ తేదీన ఈ నామినేషన్లను పరిశీలించనున్నారు. డిసెంబర్ 5వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ.. అదే రోజు అభ్యర్థుల జాబితాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 14వ తేదీన ఈ రెండో దశ ఎన్నికల పోలింగ్ జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 193 మండలాల్లోని 4,333 పంచాయతీలు, 38,350 వార్డులకు ఈ ఎన్నికలు నిర్వహిస్తారు.తొలి విడతలో.ఇక తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ గడువు నిన్నటితో అంటే.. నవంబర్ 29వ తేదీతో ముగిసింది. గత అర్ధరాత్రి వరకు ఈ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం జరిగింది. శనివారం చివరి రోజు కావడంతో నామినేషన్లు దాఖలు చేసేందుకు భారీగా అభ్యర్థులు పోటెత్తారు. దాఖలైన నామినేషన్లను అధికారులు.. మొదటి దశలో 31 జిల్లాల్లోని 189 మండలాల పరిధిలో 4,236 గ్రామ పంచాయతీలు, 37,440 వార్డు లకు పోలింగ్ జరగనుంది. మరోవైపు మూడో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 182 మండలాల్లోని 4,159 పంచాయతీలు, 36,452 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి.నవంబర్ 25న..నవంబర్ 25వ తేదీ మంగళవారం తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 12,728 సర్పంచ్ స్థానాలకు.. 1,12,242 వార్డులకు మొత్తం మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనుంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో పోలింగ్ నిర్వహించనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. ఆ రోజు నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

## రాహుల్ గాంధీకి కేటీఆర్ సంచలన లేఖ



**హైదరాబాద్, నవంబరు30 :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదివారం బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రవేశపెట్టిన హైదరాబాద్ ఇండస్ట్రీయల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ పాలసీను స్వతంత్ర భారతదేశంలో అతిపెద్ద భూ కుంభకోణాల్లో ఒకటని ఆరోపణలు చేశారు. అత్యంత అవినీ తితో కూడుకున్న ఈ విధానం తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర ఆందోళన, అనుమానాలు కలిగించిందని చెప్పుకొచ్చారు.రాష్ట్రంలో జరుగుతున్న అక్రమాల గురించి కాంగ్రెస్ అధిష్టానానికి తెలుసా, లేకుంటే తెలిసి కావాలని మౌనంగా ఉన్నారా ప్రశ్నించారు. ఈ అవినీతి విధానం కారణంగా అత్యంత విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలు వాటి అసలు మార్కెట్ విలువలో నామమాత్రపు ధరకే పూర్తిగా సొంతం చేసుకోవడానికి వీలు కల్పిస్తోందని, దీనివల్ల తెలంగాణ ప్రజలకు ?5 లక్షల కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

## దూసుకొస్తున్న దిత్వా తుఫాను

### - ఏపీలో పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ



**విశాఖపట్నం, నవంబరు30:** దిత్వా తుఫాను నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ తెలిపారు. తుఫాను గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా కదులుతోందని వివరించారు. తుఫాను పుదుచ్చేరికి 110 కిలోమీటర్లు, చెన్నైకు దక్షిణ - ఆగ్నేయంగా 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని.. ఇప్పుడు తీరాన్ని అనుకొని కొనసాగుతోందని వెల్లడించారు. తమిళనాడు పుదుచ్చేరి తీరప్రాంతం నుంచి (ఆదివారం) కనీసం 60 కిలోమీటర్లు.. సాయంత్రం నాటికి 30 కిలోమీటర్ల దూరం వరకు పయనిస్తోందని చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో చెదురుముదురుగా అక్కడక్కడా వర్షాలు పడే అవకాశం ఉందని వివరించారు. ఈ రోజు దక్షిణ కోస్తా తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు.దక్షిణ కోస్తా, రాయలసీమ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూల్, కడపకు ఫ్లాష్ ఫ్లడ్ అలర్ట్ ప్రకటించారు. ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, కడప, అన్నమయ్య, తిరుపతి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. కోనసీమ, కృష్ణా, గుంటూరు, పల్నాడు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అన్ని దక్షిణ కోస్తా పోర్టులో మూడో నెంబర్, ఉత్తర కోస్తా పోర్ట్‌లో రెండో నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ పేర్కొన్నారు.

# రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవు

**-మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి నవంబర్ 30( పీపుల్స్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని మొగుళ్ళపల్లి ఎస్ఐ బోరగాల అశోక్ హెచ్చ రించారు. ఆదివారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ప్రత్యర్థులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు, పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు దెబ్బ తినేలా..దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏదైనా ఇతరులకు హాని కలిగించే పోస్టులు షేర్ చేసినా నేరంగా పరిగణించి గ్రూప్ అడ్మిన్ ను కూడా బాధ్యులను చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# నల్గొండలో సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్ అదే కారణం

**నల్గొండ జిల్లా, నవంబర్ 30:** తిప్పర్తిమండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీలో ఓ సర్పంచ్ అభ్యర్థి భర్త కిడ్నాప్ అయ్యారు ఆయన భార్యను నామినేషన్ వేయకుండా అడ్డుకునే ప్రయత్నంలో భాగంగానే ఇలా చేసినట్లు తెలుస్తోంది.అసలేం జరిగిందంటే.?తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బీసీ మహిళకు రిజర్వేషన్ కేటాయించారు ఎన్నికల అధికారులు. దీంతో ఆ ఎన్నికను ఏకగ్రీవం చేసేందుకు మరో సర్పంచ్ అభ్యర్థి భర్త ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ప్రణాళిక అమలులో భాగంగా మామిడి నాగమ్మ( అనే మహిళను ఎన్నికల పోటీ నుంచి తప్పించే ప్రయత్నంలో.. ఆమె భర్త మామిడి యాదగిరిని కిడ్నాప్ చేసినట్టు సమాచారం. కిడ్నాపర్లు యాదగిరికి మూత్రం తాగించి, చిత్రహింసలు పెట్టి చివరకు పోలీసులకు అప్పగించారు. ఇదే సమ యంలో యాదగిరి భార్య నామినేషన్ వేయడంతో కిడ్నాప్ ప్లాన్‌కు తెరపడినట్టయింది.అయితే.. కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులైన సందీప్ రెడ్డి అనే వ్యక్తి ఈ కిడ్నాప్ చేశారని బాధితులు ఆరోపి స్తున్నారు. ఈ కిడ్నాప్ ఘటనపై స్థానిక మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి భాస్కర్ రావు(లు జిల్లా ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తమకున్యాయంబాధితులు పోలీస్ స్టేషన్‌లోనే బైఠాయించారు.

# ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై రాయితో దాడి

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ఓ యువకుడు ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడ్డాడు. చలానా విధించారనే కోపంతో విచక్షణా రహితంగా దాడికి దిగాడు. ఈ ఘటన కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిందితుడిపై కేసు నమోదు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు కొత్తపేట చౌరస్తా వద్ద విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ అప్పారావు హెల్మెట్ పెట్టుకోకుండా బైక్ మీద వెళ్తున్న భరత్ అనే యువకుడిని ఆపారు. అతడికి చలానా విధించారు. చలాన్ వేయడం పట్ల భరత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. ముందు అక్కడి నుంచి వెళ్లిపోయి 15 నిమిషాల తర్వాత తిరిగి వచ్చాడు. రాయి తీసుకొచ్చి కానిస్టేబుల్ అప్పారావుపై దాడి చేశాడు అప్పారావు దగ్గరున్న ట్యాబ్‌ను ధ్వంసం చేశాడు . దీంతో స్థానికులు భరత్‌ను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

# ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు కానీ మున్సిపాలిటీల్లో మాత్రం లేవు

**నారాయణఖేడ్ :** బీఆర్ఎస్ అందరికి భరోసా ఇచ్చిందని.. కాంగ్రెస్ మాత్రం అవినీతికి భరోసా ఇచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి చీరలు కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇస్తున్నాడు.. కేవలం ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు పంచుతున్నారు.నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఓట్లు లేవని చీరలు పంచడం లేదు.కేసీఆర్ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు చీరలు ఇస్తున్నాడు. మహిళలకు ఇచ్చిన చీరలు యూనిఫామ్ చీరల్లాగా ఉన్నాయన్నారు.కేసీఆర్ రంగుల చీరలు ఇచ్చారు. కోటి 30 లక్షల చీరలను ప్రతి బతుకమ్మకు కేసీఆర్ ఇచ్చారు. ఈ ప్రభుత్వం ఇస్తుంది 50 లక్షల చీరలే. మహిళలకు నెలలకు 2500 ఇస్తానని చెప్పావు. అది ఇస్తే మహిళలకు సారె పెట్టినట్టు. రెండేళ్లకు 60 వేల రూపాయలు ప్రతీ మహిళకు బాకీ పడ్డ రేవంత్ రెడ్డి ముందు అది చెల్లించి సారె పెట్టిన అని చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌కు బీఆర్ఎస్ హయాంలో రోజూ మంచినీళ్లు వచ్చేది. ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. 100 కోట్ల రూపాయలను నారాయణఖేడ్ తండాలకు కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసింది. ఆ డబ్బును రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదు.8 చెరువులు సాంక్షన్ చేసి భూమి ఇచ్చామన్నారు.కాళేశ్వరం నీళ్లను బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇవ్వాలని కేసీఆర్ బసవేశ్వర ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశారు. బసవేశ్వర ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో రేవంత్ రెడ్డి చెప్పాలి. బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కోసం బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంది. అవసరమైతే పాదయాత్ర కూడా చేస్తాం. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు. ఎందుకు సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడం లేదో ఉత్తంకుమార్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

# ఎన్నికల్లో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**నాగర్ కర్నూలు జిల్లా :** కొల్లాపూర్ నియోజక వర్గంలో 131 గ్రామపంచాయతీ (స్థానాలకు 1,216 వార్డు మెంబర్ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ భారీ పోలీస్ పహారా లో జరుగుతుంది. ఆదివారం రెండవ దఫా నామినేషన్లు ప్రారంభం కావడంతో కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల క్లస్టర్, నార్లాపూర్ ముక్కిడిగుండం , లచ్చనాయక తండా , అంకిరావుపల్లిలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ప్రారంభ మయ్యాయి.ఎల్లూరు క్లస్టర్ పరిధిలో బోడబండ తండా, అమరగిరి, మొలచింతలపల్లి, సింగోటం క్లస్టర్ పరిధిలో జవాయిపల్లి, మాచినేని పల్లి, యన్మన్ బెట్ల, రామాపురం క్లస్టర్ పరిధిలో చింతలపల్లి సోమశిల ,తాళ్లా నర్సిమ్మాపూర్, బోయలపల్లి గ్రామ పంచాయతీలకు నామినేషన్లు మొదలయ్యాయి.ఈ సందర్భంగా నామినేషన్ సెంటర్లను ఎస్పై రిషికేష్ తనిఖీ చేశారు. ఎన్నికల నామినేషన్ కేంద్రాల వద్ద ఎవరైనా అలజడి సృష్టించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నామినేషన్ కేంద్రాల వద్ద అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందికి సూచించారు.

# లక్ష్మీదేవిపేట కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

**స్వంత గూటికి చేరిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు & మాజీ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల పున్నం..**
**ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్..**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 30( పీపుల్స్ న్యూస్)**లక్ష్మీదేవిపేట గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి భీరెల్లి స్వప్న-మనోజ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు.లక్ష్మీదేవిపేట గ్రామంలో మాజీ వార్డు సభ్యులు మాజీ గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల పున్నం తిరిగి భారాసలోకి రావడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతించారు.ఈ సందర్భంగా భారాస కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.లక్ష్మీదేవిపేట గ్రామంలో గత 10సంవత్సరాల్లో చేసిన అభివృద్ధి పనులే మన అభ్యర్థిని గెలిపిస్తాయాని అన్నారు. ప్రభుత్వం అబద్ధపు హామీలతో కాలయాపన చేస్తుందని,ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రాబోయే రోజుల్లో ఖచ్చితంగా కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని,ప్రజలందరూ గమనిస్తున్నారని ఖచ్చితంగా పంచాయతీ ఎన్నికల్లో భారాస అభ్యర్థులు గెలుస్తున్నారని అన్నారు. లక్ష్మీదేవిపేట గ్రామ మాజీ సర్పంచ్ గా భీరెల్లి రాజయ్య గ్రామ ప్రజలందరికీ సుపరిచితుడని,నేడు అతని కుమారుడు మనోజ్, తండ్రి స్ఫూర్తితో గ్రామానికి సేవ చేయడానికి ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు.ఖచ్చితంగా భారాస అభ్యర్థి ఈ గ్రామంలో విజయం సాధించభోతున్నారని అన్నారు.గ్రామంలో నాయకులు సమన్వయంతో పని చేసి అభ్యర్థి విజయంకై కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారాస మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి డి సి సి బి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావ్, మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామి, మాజీ మేడారం డైరెక్టర్ తండ రమేష్,భారాస సీనియర్ నాయకులు నడిగొట్టు సుదర్శన్ ఉప సర్పంచ్ అజ్మీర హరీష్, అంతటి రాము, ముడిగె రాజ్ కుమార్,మూడ్ తిరుపతి,గుండె యాదగిరి,అంతగిరి రాజు, చంద్రగిరి రాజయ్య, చిలుక కుమార్,నూనేటి సమ్మయ్య ,వీరగాని రమేష్,ఏదుల రజినీకాంత్,జేరిపోతుల కిరణ్,కొండ రాజు,సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలకు స్వచ్ఛ జలాలు అందించేందుకు కృషి


**- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**











**పటాన్ చెరు, నవంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలోని నూతన కాలనీలకు సైతం మిషన్ భగీరథ , జలమండలి ద్వారా స్వచ్ఛ జలాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో గల అపార్ట్మెంట్ వాసులకు జలమండలి ద్వారా మంచినీటి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు నూతన రిజర్వాయర్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనరల్ సెక్రటరీ ఐలయ్య, శ్రీరాములు, కేడీసీ అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ అరుణ్ బాబు యాదవ్, జనరల్ సెక్రటరీ కోట గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి బీజేపీకి షాక్ బీఆర్ఎస్‌లో చేరిన ముద్విన్ గ్రామ బీజేపీ నాయకులు



**నాగర్ కర్నూల్ జిల్లా :** కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కల్వకుర్తి నియోజకవర్గం ముద్విన్ గ్రామానికి చెందిన బీజేపీ కీలక నాయకులు మూకుమ్మడిగా ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ గూటికి చేరారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీశ్ రావు నివాసంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.ముద్విన్ గ్రామానికి చెందిన మారగోని నర్సింహతో పాటు సీనియర్ నాయకులు గురిగల మహేశ్, పట్నం శ్రీను, పట్నం నరేశ్, జీల శ్రీశైలం, దొడ్లపాటి నర్సింహ, మారమూని మల్లయ్య, గంగాపురం రాకేశ్ సహా సుమారు 60 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి హరీశ్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ బీజేపీలు తోడు దొంగలు అని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసిందని మండిపడ్డారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ తేలేకపోయారని, పక్క రాష్ట్రాలకు వేల కోట్లు ఇస్తుంటే మనకు గుండు సున్నా మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం మనకు చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించడంలో, రాష్ట్ర హక్కులను కాపాడటంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ అన్నట్లుగా వీరి వ్యవహారం ఉందని విమర్శించారు.హామీలు అమలు చేయకపోగా, ప్రజలకే కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని హరీశ్ రావు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను.. మా బాకీ పైసలు ఎప్పుడిస్తారు అని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. ఒకప్పుడు కేసీఆర్ హయాంలో కళకళలాడిన కల్వకుర్తి, హైదరాబాద్ పరిసర ప్రాంతాలు.. నేడు రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో వెలవెలబోతున్నాయని అన్నారు. రియల్ ఎస్టేట్ రంగాన్ని కుదేలు చేసి, సామాన్యుడి ఆస్తి విలువను పాతాళానికి తొక్కేశారని అన్నారు. తెలంగాణ అస్తిత్వం నిలబడాలన్నా, అభివృద్ధి పరుగులు పెట్టాలన్నా అది కేవలం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కష్టకాలంలో ప్రజలకు అండగా నిలిచే ఏకైక నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని హరీశ్‌రావు అన్నారు. జైపాల్ యాదవ్ నేతృత్వంలో కల్వకుర్తిలో మళ్ళీ గులాబీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు.


# కొండగట్టులో భారీ అగ్ని ప్రమాదం - 32 దుకాణాలు దగ్ధం



**జగిత్యాల జిల్లా :** ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా కొండగట్టు స్టేజీ సమీపంలో శనివారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్ షాట్ సర్క్యూట్ కారణంగా సుమారు 32 దుకాణాలు మంటల్లో కాలిపోయాయి. జగిత్యాల నుంచి కొండగట్టు చేరుకున్న అగ్నిమాపక వాహనంలో నీటి కొరత వల్ల సహాయక చర్యలు ఆలస్యం అయ్యాయి. భారీ స్థాయిలో మంటలు చెలరేగడంతో అర్ధరాత్రి స్థానికులు పరుగులు తీశారు. మంటలను అదుపు చేసేందుకు అధికారులు, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు.ఈ అగ్ని ప్రమాదం చిరు వ్యాపారులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. అభయ హనుమాన్? విగ్రహం దారిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా చెలరేగిన మంటలతో వరుసగా 32 దుకాణాలు దగ్ధమయ్యాయి. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తారనే అంచనాతో తమ దుకాణాల్లో పూజా సామగ్రి, ఆట వస్తువులు ఎక్కువగా నిల్వ చేసుకున్నామని, ఒక్కొక్కరి దుకాణంలో సుమారు రూ.15 లక్షల విలువైన వస్తువులు కాలి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కట్టుబట్టలతో మిగిలిపోయామని అగ్ని ప్రమాదం బాధిత దుకాణదారులు వాపోయారు.మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం : కొండగట్టులో అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్? విచారం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. బొమ్మల దుకాణాల్లో అగ్ని ప్రమాదంతో ఆస్తి నష్టం జరిగిందని అధికా రులు తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించాలని కలెక్టర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరా : కొండగట్టు స్టేజీ సమీపంలో అగ్ని ప్రమాదంపై కేంద్రమంత్రి బండి సంజయ్? ఆరా తీశారు. దుకాణాలు దగ్ధమైన ఘటనపై జగిత్యాల జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అగ్నిప్రమాదంపై సమాచారం అందిన వెంటనే ఫైర్? సిబ్బంది అక్కడికి వెళ్లారని తెలిపారు.

# తక్షణమే లెదర్,ఇండస్ట్రీ ఏర్పాటుకు భూమిని కేటాయించాలి..!!

## పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశి..
## చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన ఎంపీ గడ్డం వంశీ


VAMSI KRISHNA GADDAM
MEMBER OF PARLIAMENT
LOK SABHA
PEDDAPALLI CONSTITUENCY

Ph. No: 8008292924
Date: 22-11-2025

LR No. 882/22-11-2025/ Delhi

To,
The Chief Secretary,
Government of Telangana,
Secretariat, Hyderabad.

Subject: Request for immediate allotment of Ac.10.00 gts land for establishment of Leather Park / Mini Leather Industry at Lingapur Village, Anthergaon Mandal, Peddapalli District – Reg.

Respected Sir,

I wish to bring to your kind notice that the Telangana Leather Industries Promotion Corporation Limited (TGLIPCL) has earlier submitted a proposal for allotment of Ac.10.00 gts of land for establishment of a Mini Leather Industry / Leather Park at Lingapur Village, Anthergaon Mandal, Peddapalli District, in coordination with CSIR – Central Leather Research Institute, Chennai.

As per the reference cited by the District Collector, Peddapalli, it was informed that the land is now available and can be allotted for the project. Accordingly, necessary action is required immediately to initiate the process.

It is to submit that, earlier in 2004, the Tahsildar, Ramagundam had handed over 24.29 acres in Sy.No.132 of Lingapur Village to the General Manager, DIC Karimnagar, and subsequently 5 acres were allotted to the AP Social Welfare Residential School for Girls. The remaining land is still available with the Government. Relevant correspondences and Panchanama copies have already been submitted by TGLIPCL.

Further, it is brought to notice that:
- The State Government has allocated Rs.3247.00 lakhs under SH(04) Investments in TG LIPCO for FY 2025-26.
- CSIR – CLRI, Chennai is preparing the Detailed Project Report (DPR) for establishment of Mega Leather Units (MLUs) and Leather Park.
- This project will create employment opportunities for at least 500 SC/ST families across Peddapalli, Mancherial, Asifabad, Jagitial and Rajanna Siricilla districts, as the area already has major industrial establishments like NTPC, RFCL, Singareni, CISF Battalions, Police Commissionerate, Govt. Residential Schools, etc.

PTO.

Member of Consultative Committee for the Ministry of Heavy Industries
Member of Standing Committee - Science and Technology
33, Ferozeshah Road, New Delhi - 110001
Email: vamsi.gaddam@sansad.nic.in, Phone No: 8008292924

**గోదావరిఖని నవంబర్ 30 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ శివారులో లెదర్ఇండస్ట్రీ ఏర్పాట్లు కు తక్షణమే భూమి కేటాయించి త్వరగా పనులు చేపట్టాలని పెద్దపెల్లి పార్ల మెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుకు లేఖ రాశారు, దళితులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను చేపడుతుందని అందులో భాగంగా, అంతర్గాం మండలం లింగాపూర్ గ్రామ శివారులో 25 సంవత్సరాల క్రితం లెదర్ ఇండస్ట్రీ కోసం భూమి కేటాయించినప్పుడు కి తర్వాత వచ్చిన ప్రభుత్వాల వల్ల హద్దులు నిర్వహించకపోవడం మూలంగా కాలయాపన జరిగిందన్నారు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కూడా 25 ఎకరాల గాను 10 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని, తక్షణమే లెదర్,ఇండస్ట్రీ ఏర్పాటుకు భూమిని లేదర్,ఇండస్ట్రీ సంస్థకు అప్పగించాలని లేఖలో కోరారు లింగా పూర్ గ్రామంలో లెదర్ ఇండస్ట్రీ ఏర్పాటు జరిగితే, దాదాపు 500 నుండి 1000 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ,చీఫ్ సెక్రటరీకి లేఖ రాసిన పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు, ఇందుకోసం ప్రత్యేకమైన చొరవ తీసుకొని పూర్తి సహకారాలు అందిం చిన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కి, ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామికి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంపెల్లి సతీష్, జిల్లా కో కన్వీనర్, మండల అధ్యక్షులు ఇండిబిల్లి రవీంద్ర కుమార్ కృతజ్ఞతలు తెలిపారు,

# ఈ నెల 11న గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు




**గోదావరిఖని నవంబర్ 30 (పీపుల్స్ న్యూస్):** గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ (సింగరేణి) స్టేడియం క్రిస్మస్ శోభతో ముస్తాబుకానుంది. ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో.ఈ నెల డిసెంబర్ 11వ తేదీ గురువారం సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించబడుతున్న క్రిస్మస్ సెలబ్రేషన్" కార్యక్రమం ఘనంగా జరగనుంది.ఈ మహాసభలో పాస్టర్ రాజా హేబేల్ ప్రధాన ప్రసంగికులుగా క్రిస్మస్ సందేశాన్ని అందించనున్నారు. ముఖ్య అతిథిగా రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సభకు విచ్చేసి పాల్గొననున్నారు. సభకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో విశ్వాసులు, యువత, కుటుంబాలు హాజరు కావడానికి సిద్ధమవుతున్నారని నిర్వాహకులు తెలిపారు %ఈ కార్యక్రమం ద్వారా ప్రేమ, శాంతి, సహోదర భావం సందేశం ప్రతి ఇంటికీ చేరాలని పాస్టర్ యం. మహిపాల్ రెడ్డి (చైర్మన్ – **8886500700**), పాస్టర్ పి. డిలైట్ (కన్వీనర్ **9440619475**), పాస్టర్ కె. సొలొమోన్ రాజు (ఫైనాన్షియల్ కన్వీనర్ %-% **8522925551**) తెలిపారు. బ్రదర్ ఆర్. జిమ్మి బాబు, బ్రదర్ దయానంద్ గాంధి , బ్రదర్ విలాసాగరపు శ్రీనివాస్ లు కోఆర్డినేటర్లుగా వ్యవహరించనున్నారు.ప్రతి ఒక్కరూ సమయానికి హాజరై ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొనాలని నిర్వాహకులు కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 983 మందిపై కేసులు



**హైదరాబాద్:** సైబరాబాద్ కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు తమ పరిధిలో రెండురోజుల పాటు చేపట్టిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 983 మందిపై కేసులు నమోదు చేశారు. హైదరాబాద్ కమిషరేట్ పరిధిలో 28,29తేదీల్లో చేపట్టిన డ్రైవ్‌లో మొత్తం 552 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో 438 మంది ద్విచక్ర వాహనదారులు , 45 మంది త్రీ వీలర్స్, 69 మంది ఫోర్ వీలర్స్ ఉన్నారని పేర్కొన్నారు.మరోవైపు సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. 431 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. 325 మంది ద్విచక్ర వాహనదారులు, 16 ఆటోలు, 86 కార్లు, 4 బైక్ వాహనదారులపై కేసులు నమోదైనట్లు వారు పేర్కొన్నారు. సైబరాబాద్‌లో గత వారం తనిఖీల్లో పట్టుబడ్డ 320 కేసులను కోర్టులు పరిష్కరించాయని, కోర్టు 264 మందికి జరిమానా,35 మందికి జరిమానాతో పాటు సోషల్‌సర్వీస్, 21 మందికి జరిమానా, జైలుశిక్ష విధించారని పోలీసులు తెలిపారు.

# అంతర్గాం లో మొదలైన నామినేషన్లు..!!




**గోదావరిఖని నవంబర్ 30 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా రెండవ విడత సర్పంచ్ నామినేషన్ లో భాగంగా అంతర్గాం మండలంలో 15 స్థానాలకు గాను, మొదటిరోజున 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి. అంతర్గం మండలంలో రవి నాయక్, మూర్ మూర్ నుండి ఉమాదేవి సాగర్, టిటిఎస్ కేంద్రంలో సర్పంచి స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. 132 వార్డులకు గాను 15 నామినేషన్ ను దాకాలు అయినట్లు అసిస్టెంట్ ఎలక్షన్ అథారిటీ ఆఫీసర్, ఎంపీడీవో సుమలత తెలిపారు.




# వార్డు అభివృద్ధి నా లక్ష్యంగా పనిచేస్తా..!!

## - కుర్ర రిషి


**పెద్దపల్లి ,అంతర్గాం, నవంబర్ 30 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని 7 వార్డు నుంచి వార్డు సభ్యుడిగా పోటీ చేస్తూన్న అభ్యర్థి (కుర్ర రిషి) మాట్లాడుతూ, వార్డు అభివృద్ధి కోసం ప్రజా ఆశీర్వాదం కావాలని కోరారు. గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులను ప్రజల సాక్షిగా పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను వ్యక్తిగతంగా గుర్తించి పరిష్కరించేలా శ్రమిస్తానని, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, విద్యుత్ లైన్లు, వీధి లైట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధి తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రతి ఇంటి విన్నపాన్ని వినడమే నా రాజకీయ ధర్మం అని తెలిపారు.ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.




# ఆయన కండ్లు ఇద్దరికి వెలుగులు..!

- **అనారోగ్యంతో వృద్ధుడు మృతి**
- **స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**
- **నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన**

**గోదావరిఖని నవంబర్ 30 (పీపుల్స్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా గోదావ రిఖనిలోని కళ్యాణ్ నగర్ కు చెందిన గుల్బం సత్యనా రాయణ(67) అనే వృద్ధుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చేశాడు. మృతుని కండ్లను దానం చేయడం ద్వారా, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని, ఇది గొప్ప కార్యమని కుటుంబ సభ్యులకు గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ప్రతిని ధులు నేత్రదానంపై అవగహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబం విషాదంలో కూడా నేత్రదానంకు అంగీకారం తెలిపారు. వారు నేత్ర దానం చేయడానికి ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు సహకారంతో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ ద్వారా మృతుని



కార్నియాలను సేకరించి, హైదరాబాద్ తరలించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన తీరని బాధలో ఉండి కూడా, మృతుని కళ్లను దానం చేసి మరో ఇద్దరి కంటి చూపును ప్రసాదించడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ లను లయన్స్ డీజీ సింహరాజు కోదండరాం, ఆర్ సీ రాజేందర్, జెడ్ సీ లయన్ నార్ల ప్రసాద్, క్లబ్ పీ ఎస్ టీ లయన్స్ మామిడిపెల్లి శ్రీధర్, కొల్లూరి విజేందర్, కొలిపాక సతీష్, గోదావ రిఖని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రేణుకుంట చందర్ కుమార్, జోన్ – 2 ఐ విజన్ కో–ఆర్డినేటర్ కోదాటి ప్రవీణ్ తోపాటు పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు. నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, అనంత రాములు, కవిత, కే.ఎస్.వాసు తదితరులు అభినందించారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు, కోర్టులు కొరడా

## - సైబరాబాద్ లో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 431మందిపై కేసు

DRUNK AND DRIVE REPORT FROM 28.11.2025 To 29.11.2025


| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 27 |
| Rajendra Nagar Tr PS | 43 |
| Shamshabad Tr PS | 44 |
| Gachibowli Tr PS | 31 |
| Shadnagar Tr PS | 38 |
| Chevella Tr PS | 49 |
| Narsingi Tr PS | 10 |
| Raidurgam Tr PS | 23 |
| Miyapur Tr PS | 25 |
| Kukatpally Tr PS | 36 |
| Balanagar Tr PS | 25 |
| Jeedimetla Tr PS | 20 |
| Alwal Tr PS | 33 |
| KPHB Tr PS | 00 |
| Medchal Tr PS | 17 |
| RC Puram Tr PS | 10 |
| Total | 431 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 325 |
| 3 Wheeler | 16 |
| 4 Wheeler | 86 |
| Heavy vehicle | 4 |
| Total | 431 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 00 |
| 18-20 | 07 |
| 21-30 | 181 |
| 31-40 | 150 |
| 41-50 | 71 |
| 51- 60 | 15 |
| 61 Above | 07 |
| Total | 431 |

| BAC Count | No of cases booked |
|---|---|
| < 50 | 68 |
| 51-100 | 168 |
| 101-150 | 93 |
| 151-200 | 49 |
| 201-300 | 42 |
| 301-500 Above | 11 |
| Total | 431 |

**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ట్రాఫిక్ పోలీసులు, కోర్టులు కొరడా ఝులిపిస్తున్నాయి. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 431 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 325 ద్విచక్ర వాహనదారులు, 16 ఆటోలు, 86 కార్లు, 4 భారీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 378




మంది 35 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 200 ఎం.జీ /100 ఎంఎల్ మధ్య, 42 మంది 201 ఎం.జీ /100 ఎం ఎల్ నుంచి 300 ఎంజి /100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 ఎంజీ /100 ఎంఎల్ నుంచి 550 ఎం.జీ /100 ఎంల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిని చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసులు మాట్లాడుతూ మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత %-%2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం లో మొత్తం 320 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. వీరిలో 264 మందికి జరిమానా, 35 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 21 మందికి జరిమానా, జైలు శిక్ష విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.


# దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్ చెరు, నవంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** దేవాలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో గల రామాలయం జీర్ణోదారణ పనులకు సంపూర్ణ సహకారం అందిస్తామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హానర్ ల్యాబ్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఆలయం ప్రాకారం నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయాన్ని దైవత్వం ఉట్టిపడేలా పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, సీనియర్ నాయకులు విజయ భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి, పరిశ్రమ ప్రతినిధి రవీందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు



# పీసీబీని గాలికొదిలేసింది

- ఏడాదిగా బోర్డు మీటింగ్ నిర్వహించని చైర్మన్
- పరిశ్రమల్లో ఏం జరుగుతుందో తెలియని దుస్థితి
- గుట్టలు గుట్టలుగా పేరుకుపోతున్న ఫైళ్లు
- పరిశ్రమలను తనిఖీ చేయని మంత్రి కొండా సురేఖ
- మొద్దునిద్రలో నియంత్రణ బోర్డు అధికారులు




**సిటీ బ్యూరో:** తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిని కాంగ్రెస్ ప్రభుత్వం గాలి కొదిలేసింది. ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లవుతున్నా ఇప్పటిదాకా పరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్య కారకాలు, వాటి వల్ల ప్రజల ఇబ్బందులపై సీఎం రేవంత్‌రెడ్డి సహా ఉన్నతాధికారులెవరూ దృష్టి సారించడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖల్లో కాలుష్య నియంత్రణ మండలికి ప్రత్యేక స్థానం ఉంటుంది. అన్ని శాఖలతో దీనికి సంబంధం ఉంటుంది. ముఖ్యంగా నగరంలోని ప్రతిది పీసీబీతో ముడిపడి ఉంటుంది. కర్మాగారాల నుంచి దవాఖానల దాకా అన్ని రంగాలు పీసీబీతో సంబంధాన్ని కలిగి ఉంటాయి. ప్రజల ఆరోగ్యం, నేల, గాలి, నీరు సహా పంచభూతాలు ఈ బోర్డుతో అనుసంధానమై ఉంటాయి. అలాంటి కాలుష్య నియంత్రణ మండలిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నది. ముఖ్యంగా బోర్డు చైర్మన్‌గా వ్యవహరించే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దీన్ని పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఆయన బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటిదాకా బోర్డు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని తెలుస్తున్నది. మరోవైపు పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తనకున్న విశిష్ట అధికారాలతో ఏనాడూ రాష్ట్రంలోని ఒక్క పరిశ్రమను కూడా తనిఖీ చేయలేదు. పర్యావరణ పరిరక్షణపై రెండేండ్లలో ఒక్క రివ్యూ కూడా నిర్వహించలేదు.

**చైర్మన్ ఉన్నట్టా? లేనట్టా?**

పీసీబీకి చైర్మన్, మెంబర్ సెక్రటరీగా ఐఏఎస్ అధికారులు ఉంటారు. మెంబర్ సెక్రటరీ పూర్తి వ్యవహారాలను నిర్వర్తిస్తారు. వీటిని చైర్మన్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ప్రతి మూడు నెలలకోసారి బోర్డు మీటింగులు నిర్వహిస్తారు. అధికారుల పనితీరు, పాలనా పరమైన నిర్ణయాల్లో లోటుపాట్లపై దిశా నిర్దేశం చేస్తారు. పాలనా పరమైన నిర్ణయాలు, ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ఫైళ్లను పరిశీలించి అనుమతులిస్తారు. చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వర్తిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పటి సీఎస్ శాంతి కుమారి మాత్రం ఎప్పటికప్పుడు బోర్డు మీటింగులు నిర్వహిస్తూ పరిశ్రమల అనుమతులు, కాలుష్య కారకాలను వెదజల్లే వాటిపై చర్యలకు. సంబంధించిన అన్ని పనులను చక్కబెట్టేవారు. ఎప్పటి ఫైళ్లను అప్పుడే క్లియర్ చేస్తూ అధికారులపై అదనపు భారం పడకుండా చూసుకునేవారు. కానీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పీసీబీ చైర్మన్‌గా రామకృష్ణారావు ఈ ఏడాది మే నెలలో బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఆయన కాలుష్య నియంత్రణ మండలిని కనీసం సందర్శించ లేదు. బాధ్యతలు స్వీకరించి ఆరు నెలలు దాటినా ఇప్పటి వరకు ఒక్కసారి కూడా బోర్డు మీటింగ్ నిర్వహించలేదని తెలుస్తున్నది. అసలు పీసీబీకి చైర్మన్ ఉన్నారా? లేరా? అని పర్యావరణ వేత్తలు, సామాజిక కార్యకర్తలు సందేహాలు వ్యక్త. కాలుష్య కోరల నుంచి ప్రజలను సంరక్షించే ప్రభుత్వ అధికారులు మొద్దునిద్ర వీడాలని కోరుతున్నారు.

**మంత్రి.. పర్యావరణ పరిరక్షణ మరిచారా?**

కేబినెట్‌లో పర్యావరణ శాఖ మంత్రి పాత్ర అత్యంత కీలకం. పర్యావరణానికి, ప్రజలకు హాని కలిగించే కాలుష్యాలను విడుదల చేస్తున్న పరిశ్రమలను మంత్రి తనిఖీ చేయాల్సి ఉంటుంది. నిబంధనలు పాటించని పరిశ్రమలు, యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. కొండా సురేఖ తన బాధ్యతను మరిచినట్లున్నారని పర్యావరణవేత్తలు ఆరోపిస్తున్నారు. మంత్రిగా రెండేండ్లయినా ఇప్పటి వరకు ఒక్క పరిశ్రమను కూడా ఆమె సందర్శించలేదని తెలుస్తున్నది.

పర్యావరణ పరిరక్షణకు ప్రజలు, పరిశ్రమల యజమానుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలేవి చేపట్టలేదు. రాష్ట్రంలో వందలాది పరిశ్రమలు ప్రజలకు హాని కలిగించే రసాయనాలను వెదజల్లుతున్నాయి. వాటి వల్ల లక్షలాది మంది ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ప్రజల సంక్షేమం కోసం పనిచేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా వ్యవహరిస్తే ఎలా? అంటూ నిలదీస్తున్నారు. అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు ఎవరూ పట్టించుకోకపోవడంతో పరిశ్రమల యజమానులు ఇష్టారీతిన కాలుష్యాలను విడుదల చేస్తూ జనజీవనానికి హాని కలిగిస్తున్నారు.

# రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు పట్టణాన్ని తీర్చిదిద్దుతా


- స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి













**పటాన్ చెరు, నవంబర్ 30, (పీపుల్స్ న్యూస్ ) :** రాష్ట్ర, జాతీయ క్రీడలకు వేదికగా పటాన్ చెరు పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా గత మూడు రోజులుగా జరుగుతున్న 44వ తెలంగాణ రాష్ట్ర అంతర్ జిల్లా అండర్ 14 బాలుర బాలికల కోకో క్రీడా పోటీలు ఆదివారం ఘనంగా ముగిసాయి. ముగింపు వేడుకలకు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. అండర్ 14 బాలుర విభాగంలో ఆదిలాబాద్ జిల్లా జట్టు ప్రథమ స్థానంలో, రంగారెడ్డి జిల్లా జట్టు రెండవ స్థానంలో, హైదరాబాద్ జట్టు మూడో స్థానంలో నిలిచాయి. అండర్ 14 బాలికల విభాగంలో ఆదిలాబాద్ ప్రథమ స్థానంలో మహబూబ్ నగర్ రెండవ స్థానంలో, నల్లగొండ మూడవ స్థానంలో నిలిచాయి. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వతహాగా క్రీడాకారుడునైన తనకు క్రీడారంగాన్ని ప్రోత్సహించడం సంతోషాన్ని అందిస్తుందని తెలిపారు. క్రీడలకు కేంద్రంగా పటాన్ చెరును తీర్చిదిద్దడంలో భాగంగా ఏడు కోట్ల రూపాయలతో మైత్రి మైదానాన్ని ఆధునికరించామని గుర్తు చేశారు. ఏడాది పొడవున వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందిస్తే మానసిక ఆరోగ్యం, శారీరక ధారుడ్యంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడలు నిర్వహించబోతున్నట్లు తెలిపారు. క్రీడాకారుల కోసం ఎమ్మెల్యే జీఎంఆర్ సొంత నిధులతో ఉచిత వసతి, భోజనం, బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కోకో జాతీయ జట్టుకు కోచ్ గా వ్యవహరించిన నరేష్, రిఫరీ నరేష్ లను ఎమ్మెల్యే జీఎంఆర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోకో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణమూర్తి, సీఐ వినాయక రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరికిషన్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, కోకో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ధాన్యం డబ్బులు ఇవ్వండి మహాప్రభో

**ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో నగదు చెల్లింపులో తీవ్ర జాప్యం**

**జిల్లాలో రూ.13కోట్లకు గాను రూ.65 లక్షలే చెల్లింపు**

**సన్నరకం కొనుగోళ్లపై బోనస్ ఊసే ఎత్తని సర్కార్**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతన్నలు**



**మేడ్చల్:** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి సంబంధించి నగదు చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఏర్పాటు చేసిన 15 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు 5,650 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా.. రైతులకు రూ.13 కోట్ల 78 లక్షలు చెల్లించాల్సి ఉండగా ఇప్పటి వరకు రూ.65 లక్షలు మాత్రమే చెల్లించారు.

మిగతా వారికి త్వరలోనే వారి ఖాతాలలో నగదు జమ చేస్తామని అధికారులు చెపుతున్నారు. అయితే ధాన్యాన్ని కొనుగోలు చేసిన నాలుగు నుంచి ఐదు రోజులలో రైతుల ఖాతాలలో నగదు జమ చేస్తామని చెప్పినా ఇప్పటివరకు నగదు జమకాలేదని రైతులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా 25 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లే లక్ష్యంగా జిల్లా పౌరసరఫరాలశాఖ ఏర్పాట్లు చేసింది. గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.2,369 ధర కాగా కామన్ రకానికి క్వింటాల్‌కు మద్దతు ధర రూ.2,369గా నిర్ణయించారు. అయితే సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్‌ను ప్రభుత్వం అందించాల్సి ఉంది. గతేడాది డబ్బులే ఇంతవరకు ఇవ్వని పరిస్థితి.

**25వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా..**


జిల్లావ్యాప్తంగా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారుల అంచనా. అయితే సన్న రకం ధాన్యానికి గత సీజన్‌లో విక్రయించిన వాటికే రూ500 బోనస్ అందించలేదని అయితే ఈ సీజన్‌లో విక్రయించిన సన్న రకం ధాన్యానికి అసలు బోనస్ అందిస్తారా లేదా అని రైతులు.. అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత సీజన్‌లో విక్రయించిన సన్న రకం ధాన్యానికి రూ. కోటి 63 లక్షలను రైతుల ఖాతాలలో జమ చేయాల్సి ఉంది. ఈ సీజన్‌లో విక్రయించిన సన్న రకం ధాన్యానికి ధాన్యం నగదుతో పాటు బోనస్ డబ్బులను జమచేయాలని రైతులు కోరుతున్నారు. 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అంచనా వేయగా ఇప్పటివరకు మాత్రమే 5,650 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు మాత్రమే జరిగాయి.

# ఏపీలో తుఫానుల నష్టంపై చర్చ జరగాలి: జనసేన ఎంపీ బాలశౌరి



**ఢిల్లీ, నవంబర్ 30:** ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఈరోజు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఏపీలో మొంతా తుఫాను, దిత్వా తుఫానుల వల్ల జరిగిన నష్టంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో కోరారు.ఏపీలో చాలా జిల్లాలకు జల్ జీవన్ మిషన్ కింద నిధులు రావాల్సి ఉందని, ప్రతి ఇంటికి మంచినీటిని అందించే జల్ జీవన్ మిషన్ కొనసాగించాలి.. దీనిపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని ఆయన విన్నవించారు. జల జీవన్ మిషన్ పథకం కింద ఏపీకి కేంద్ర సహకారం కావాలని, %హా×=%(ఎన్నికల జాబితా సవరణ) పై పార్టీలో చర్చించి మా పార్టీ నిర్ణయాన్ని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కేంద్రానికి చెబుతారని కూడా అఖిలపక్షానికి బాలశౌరి తెలియజేశారు.పోలవరం ప్రాజెక్టును 2027 లోపు పూర్తి చేయాలని, అమరావతి రాజధాని నిర్మాణం 2028 లోపు పూర్తయ్యేలా సహకారం అందించాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని కూడా బాలశౌరి వెల్లడించారు. రాజధాని, పోలవరం, ఔటర్ రింగ్ రోడ్డు సహా అనేక విషయాల్లో రాష్ట్రానికి కేంద్ర సహకారం ఉందని ఆయన చెప్పారు. 'మేము ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాం.. రాష్ట్రం వెనుకబడి ఉంది.. కేంద్రం సహకారాన్నిమరింత పెంచాలని కోరాం' అని ఎంపీ తెలిపారు.

# లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం




**అమరావతి, నవంబర్ 30:** వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం స్కాంలో సిట్ అధికారులకు తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. మాజీ సీఎం వైఎస్ జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్ రెడ్డి అక్రమాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. తెలంగాణలో ఆయన భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్లు తమ దర్యాప్తులో సిట్ అధికారులు గుర్తించారు. ఈ ఆస్తులను జప్తు చేసేందుకు వారు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ ఆస్తులు జప్తు చేసేందుకు సిట్ అధికారులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు మద్యం కేసులో వచ్చిన నగదుతో తెలంగాణలో ఆయన భారీగా స్థిరాస్తులు కూడబెట్టినట్లు సిట్ అధికారులు గుర్తించినట్లు సమాచారం.తెలంగాణలోని ఒక జిల్లాలో భారీ నగదు చెల్లించి.. మూడు ప్లాట్లు ఆయన కొనుగోలు చేసినట్లు సిట్ అధికారులు కనుగొన్నారు. ఈ ఆస్తుల కొనుగోలుకు చెల్లించిన సొమ్ము మద్యం ముడుపులేనని సిట్ అధికారులు పక్కాగా ఆధారాలు సేకరించారు. అలాగే మహేశ్వరం, రామచంద్రపురంలోని సైతం ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డికి మరిన్ని ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వాటి వివరాలను సైతం సిట్ అధికారులు డాక్యుమెంట్లు సేకరించి జప్తునకు రంగం సిద్ధం చేశారు. అలాగే ఈ నగదుపై ఆదాయపు పన్ను శాఖ అధికారులకు సైతం సిట్ అధికారులు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.ముందస్తుగా ఒక పక్కా ప్రణాళికతో కృష్ణమోహన్ రెడ్డి ఈ విధంగా వ్యవహరించినట్లు సమాచారం. ఇక ఇప్పటికే మద్యం స్కాంలో ఏ1 గా ఉన్న రాజ్ కసిరెడ్డికి సంబంధించి భారీగా స్థిరాస్తులు తెలంగాణలో వెలుగులోకి వచ్చాయి. వాటిని సైతం ఇప్పటికే అధికారులు జప్తు చేశారు. అయితే ఈ జప్తు చేసిన ఆస్తుల్లో ఇతర నిందితులకు సంబంధించిన ఆస్తులు ఉన్నాయా? అనే కోణంలో సిట్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఈ మద్యం స్కాంలో ఇప్పటి వరకు అరెస్ట్ అయిన వారి సంఖ్య 13కి చేరింది.

# గ్రేటర్ సాకారమైతే మరింత అభివృద్ధి



**విజయవాడ, నవంబర్ 30:** విజయవాడ సిటీకి ఆనుకుని ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. నిజానికివి సిటీ కన్నా ప్రశాంతం, ఆహ్లాదంగా ఉంటాయి. బందరు రోడ్డు నుంచి నిడమానూరు జాతీయ రహదారి వరకు 4 కిలోమీటర్ల దూరమున్న ఈ ప్రాంతం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. ఒకప్పుడు పచ్చని పొలాలున్న ఈ ప్రాంతంలో ఇప్పుడు పెద్ద పెద్ద భవంతులు, అపార్ట్‌మెంట్ల నిర్మాణం జరుగుతున్నాయి. ఉద్యోగస్థులు, వ్యాపారులు ఇక్కడ నివాసముంటున్నారు. దీంతో ఈప్రాంతం గేటెడ్ కమ్యూనిటీలా తయారైంది. ఈ ప్రాంతంలో భూముల ధరలు నాలుగైదేళ్ల క్రితం కంటే ఇప్పుడు రెట్టింపయ్యాయి. విజయవాడ - గన్నవరం రహదారి రద్దీగా ఉన్నప్పుడు 100, 50 అడుగుల రోడ్లలోనే వాహనాలు పరుగులు పెడతాం ు.జిల్లాల పునర్విభజన సమయంలో రెండు జిల్లాల మధ్య ఉండిపోవడంతో అభివృద్ధి నిలిచిపోతుందేమోనని బందరు రోడ్డు(పోరంకి) - నిడమానూరు మధ్య ప్రాంత ప్రజలు కాస్త ఆందోళనకు గురయ్యారు. పోరంకి, నిడమానూరు ప్రాంతంలో సగభాగం ఎన్టీఆర్ జిల్లాలో ఉంటే మిగిలిన అర్ధభాగం కృష్ణా జిల్లాలో ఉంది. ఈ రెండు నియోజకవర్గాలు రెండు జిల్లాలను కలపడంతో పాటు రెండింటికీ వారధిగా ఉండడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. విద్యాసంస్థలు, ఆసుపత్రుల నిర్మాణాలతో ఉద్యోగులు, వ్యాపారస్థులు ఇక్కడ నివసించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. పైగా నగరానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ ప్రశాంతంగా ఉంటుంది. దీంతో, ఉద్యోగులు.. స్థలాలు, ప్లాట్ల ధరలు ఎక్కువున్నా కొనేందుకు వెనుకడుగు వేయటం లేదు.

# ఏపీ నకిలీ మద్యం కేసులో తలారి రంగయ్య అరెస్ట్



**విజయవాడ, నవంబర్ 30:** ఆంధ్రప్రదేశ్‌లో గత కొన్ని నెలలుగా సంచలనం సృష్టిస్తున్న నకిలీ మద్యం కేసులో మరో కీలక అరెస్టు జరిగింది. నకిలీ బ్రాండెడ్ మద్యం బాటిళ్లకు ఒరిజినల్ లాగా లేబుల్స్ సరఫరా చేసిన ఎ14 నిందితుడు తలారి రంగయ్యను ఎక్సైజ్ శాఖ సీఐడీ అధికారులు ఇవాళ అరెస్టు చేశారు.కాగా, అరెస్ట్‌కు ముందు ముందస్తు బెయిల్ కోసం రంగయ్య ఏపీ హైకోర్టును ఆశ్ర యించారు. అయితే ఈ వ్యవహారాన్ని కింది కోర్టులోనే తేల్చుకోవాలంటూ హైకోర్టు ఆ పిటీషన్‌ను కొట్టివేసింది. తర్వాత విజయవాడలోని 6వ అదనపు మేజిస్ట్రేట్ కోర్టులో కూడా ఆయన బెయిల్ పిటీషన్ రిజెక్ట్ అయింది. దాంతో ఎట్టకేలకు నేడు ఎక్సైజ్ అధికారులు రంగయ్యను అదుపులోకి తీసుకున్నారు.నకిలీ మద్యం తయారీ చైన్‌లో రంగయ్యదే కీలక పాత్ర అని పోలీసులు ఆరో పిస్తున్నారు. పెద్ద ఎత్తున ఒరిజినల్ బ్రాండ్ల లేబుల్స్‌ను అతనే ముద్రించి, నకిలీ మద్యం నింపిన బాటిళ్లకు అతికించేందుకు సరఫరా చేశాడని ఆధారాలు లభించాయి. ఈ కేసులో ఇప్పటివరకు 50కి అరెస్టులు జరగగా, రంగయ్య అరెస్టుతో దర్యాప్తు మరింత లోతుగా సాగే అవకాశం ఉంది.

# మదనపల్లి జిల్లా ప్రకటనపై టీడీపీ కౌన్సిలర్ల హర్షం




**మదనపల్లె,:** మదనపల్లె జిల్లా ప్రకటనపై టీడీపీ కౌన్సిలర్ పచ్చిపాల తులసి, మరో ఇద్దరు టీడీపీ మద్దతుదారులైన కౌన్సిలర్లు మార్పూరి నాగార్జునవాబు, ఎస్. కరీముల్లాలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మా టను నిలబెట్టుకున్న సీఎం చంద్రబాబునా యుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేశ్ పట్టుబట్టి ముందుండి అమలు చేయించిన స్థానిక ఎమ్మెల్యే ఎం. షాజహానా బాషాకు కృతజ్ఞతలు తెలిపారు.మరోవైపు జిల్లా సాధనకు పోరాటాలు చేసిన ఉద్యమ వీరులకు అభినందనలు తెలిపారు. జిల్లా ప్రకటనతో కూటమి ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆ ముగ్గురు కౌన్సిలర్లు ప్రకటించారు. అయితే మున్సిపల్ చైర్‌పర్సన్ వి. మనూజ సహా వైసీపీ కౌన్సిలర్లు ఎవరూ వీరి ప్రకటనకు మద్దతు పలకపోగా, సమావేశం ప్రారంభమై చైర్‌పర్సన్ ప్రసంగం చేయకనే జిల్లా అంశం ఎందుకని లేవనెత్తారని ప్రశ్నించారు.అంతలో మరో కౌన్సిలర్ బి.ఏ. ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ.. ఇక్కడి కౌన్సిల్లో టీడీపీ కౌన్సిలర్ ఉన్నది ఒకరేనని, మిగిలిన ఇద్దరు వైసీపీ నుంచి గెలిచి టీడీపీకి మద్దతుగా నిలవడాన్ని తప్పుపట్టారు. ముగ్గురు చెప్పే అంశాలను తాము ఎలా ఒప్పుకుంటామని మెజారిటీ తామే ఉన్నామనే ధోరణి ప్రదర్శించడంతో కౌన్సిల్లో కొంతసేపు గందర గోళం నెలకొంది. దీంతో ఆ ముగ్గురు కౌన్సిలర్లు సమావేశం నుంచి బయటకు వచ్చేయగా, వైసీపీ కౌన్సిలర్ ప్రసాద్ బాబు అజెండాలోని రెండు అంశాలను వాయిదా వేయాలని కోరారు. అప్పటికే అన్ని అంశాలు ఆమోదించేశామని, సమావేశం ముగిసిందని వైసీపీ కౌన్సిలర్లంతా బయటకు వచ్చేశారు. ఆ అంశాలను అవసరాన్ని బట్టి తానే ర్యాటిఫై చేశారని చైర్ పర్సన్ చెప్పడంతో కౌన్సిలర్ ప్రసాద్ బాబు కూడా అంగీకరించినట్లయింది. రెండు సమావేశాలు చేపట్టి, వాటిపై చర్చ జరగకుండానే కేవలం అయిదు నిమిషాల్లో ం, అంతా అయిపోయిం దని, ఎలా ప్రకటిస్తారని స్వపక్షంలోనే వివక్ష కౌన్సిలర్ కరీముల్లా వాపోయారు. ఇలా ఇంకా ఎన్నాళ్లు? ఇలా చేస్తారు.? ఇదేనా? ప్రజాస్వామ్యం అంటూ నిలదీశారు. మెజార్టీ మీదే ఉందని, ఇంతకాలం ఇలానే చేశారు? అభివృద్దే లేకుండా చేశారని, ఇక వార్డుల్లోకి పోతే జనాలే చెబుతారంటూ నిట్టూరుస్తూ బయటకు వచ్చేశారు. అనంతరం చర్చ లేకుండా ఆమోది ంచిన అంశాలను పరిగణలోకి తీసుకోవద్దని, ఆ అంశాలను రీషెడ్యూల్ చేయాలని, లేకుంటే న్యాయపరంగా ముందుకెళ్తానని కరీముల్లా, మున్సిపల్ కమిషనర్ ప్రమీలకు సూచించారు. ఇదిలా ఉండగా, స్వపక్షంలోనే విపక్షంగా ఏడాది కాలంగా అభ్యంతరాలు, ఆటంకాలతో కొన్ని వాయిదా పడుతూ, మరి కొన్ని రద్దయిన వాటితో కలిపి సాధారణ, ఆత్యవసర అజెండాల్లోని 55 అంశాలూ ఆమోదం అనే పదంతో పూర్తయ్యాయి. దీంతో ఆటు మున్సిపల్ అధికారులు, ఆటు కాంట్రాక్టర్లు ఊపిరి పీల్చుకున్నట్లయింది.

# జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థ విధ్వంసం




**పశ్చిమగోదావరి, నవంబరు30 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. నర్సాపురం మండలం పీఎం లంక గ్రామంలో రూ. 12.50 కోట్లతో చేపట్టే నల్లిక్రీక్ పనులకు మంత్రి నిమ్మల ఇవాళ(ఆదివారం) శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.తమ ప్రభుత్వంలో శ్రీశైలం ప్ల%శీ%జ్ పూల్, సైడ్ వాల్ నిర్మాణాలకు రూ.200 కోట్లు, తుంగభద్ర గేట్లకు రూ. 54 కోట్లు, ధవలేశ్వరం బ్యారేజ్‌కు రూ. 150 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. మత్స్యకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని తెలిపారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న భృతిని రూ. 20 వేలకు పెంచామని వివరించారు. ఎన్నికల్లో మత్స్యకారులకు ఇచ్చిన హామీకి అనుగుణంగా రూ 12.50 కోట్లు కేటాయించామని గుర్తుచేశారు. నర్సాపురం తీరంలో నల్లి క్రీక్ తవ్వక పనులు చేపడతామని పేర్కొన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటన.ఈరోజు పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రి నిమ్మల పర్యటించారు. నరసాపురం మండలం వేములదీవిలో రూ 12.50 కోట్లతో చేపట్టిన నల్లి క్రీక్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పుటేరు వీళ్లేందుకు పెద్ద బోటు ఎక్కారు మంత్రి నిమ్మల. పరిమితికి మించి ఎక్కువమందిని బోటుపై ఎక్కించడంపై మంత్రి ఫైర్ అయ్యారు. బోటులో సామర్థ్యానికి మించి జనం ఎక్కితే మునిగి పోదా అంటూ అధికారులను ప్రశ్నించారు మంత్రి నిమ్మల రామానాయుడు.

# ఏపీ సీఎస్ విజయానంద్ పదవీ కాలం పొడిగింపు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ పదవీ కాలాన్ని కేంద్రం పొడిగించింది. రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్ధన మేరకు ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సీఎస్ విజయానంద్ పదవీకాలం నవంబర్ 30తో ముగియనుంది. నవంబర్ నెలాఖరున ఆయన రిటైర్ కావాల్సి ఉంది. అయితే విజయానంద్ పదవీ కాలాన్ని మరో మూడు నెలలు పొడిగించాలని కేంద్రాన్ని ఏపీ ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో విజయానంద్ పదవీకాలం పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో 2026 ఫిబ్రవరి వరకూ విజయానంద్ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతారు. అనంతరం నూతన సీఎస్‌గా.. ఏపీ జలవనరుల శాఖ, సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న జి.సాయిప్రసాద్ నియమితులు కానున్నారు.మరోవైపు సాయిప్రసాద్ సర్వీస్ 2026 మే నెలాఖరు వరకూ ఉంది. అయితే ఆ తర్వాత కూడా కొన్ని రోజులు సర్వీసు పొడిగించి సాయిప్రసాద్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కొనసాగించే అవకాశాలు ఉన్నాయని తెలిసింది.అయితే ఒకే సమయంలో పాత సీఎస్ పదవీకాలం పొడిగింపు, కొత్త సీఎస్ నియామకం చేపట్టడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే పరిపాలనా బాధ్యతల బదిలీతో పాటుగా ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేయడంలోనూ.. పాలనలో సమన్వయం కోసం ఈ విధానం చేపట్టినట్లు సమాచారం.1991వ బ్యాచ్‌కు చెందిన సాయిప్రసాద్ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ కార్యదర్శిగా, సీఎంవో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సేవలు అందిస్తున్నారు. ఫిబ్రవరి 28వ తేదీన విజయానంద్ సీఎస్ పదవి నుంచి తప్పుకున్న అనంతరం సాయిప్రసాద్ బాధ్యతలు చేపడతారు. అయితే ఆయన సర్వీస్ 2026 మేతో ముగియనుండగా.. ప్రభుత్వం మరికొన్ని రోజులు పొడిగించాలని నిర్ణయించినట్లు తెలిసింది.ప్రస్తుత సీఎస్ విజయానంద్ నేపథ్యానికి వస్తే.. ఈయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. అలాగే ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగానూ సేవలు అందించారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనర్జీ, ఐటీ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీగా పనిచేశారు. ఏపీ రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగానూ బాధ్యతలు నిర్వహించారు.2024 డిసెంబర్ 30 న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. తాజా పొడిగింపుతో 2026 ఫిబ్రవరి 28 వరకూ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు.

# కృష్ణా జలాల వినియోగం నీటి కేటాయింపులపై చర్చ జరగాలి



**న్యూఢిల్లీ, నవంబర్ 30:** కృష్ణా నదీ జలాల వినియోగం.. నీటి కేటాయింపుల్లో స్పష్టతపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కేంద్రాన్ని కోరినట్లు లోక్‌సభలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. ఆదివారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిరణ్ రిజిజు అధ్యక్షత అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించి లేవనెత్తిన అంశాలను విలేకర్లకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయాలు వివరించారు. పార్లమెంట్‌లో ఏడు అంశాలపై చర్చించాలని కోరామన్నారు. ఓటర్ల జాబితా క్రమబద్ధీకరణ సర్ స్వాగతిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సత్వరమే సర్ (%హా×=%) ప్రక్రియను ప్రారంభించాలని కోరినట్లు తెలిపారుఆధార్ తరహాలో.. ఓటర్ కార్డును సైతం పకడ్బందీగా రూపొందించాలని కోరామన్నారు. జి.ఎస్.టిలో మార్పుల వల్ల కలిగిన ఆర్థిక ప్రయోజనాలు, అలాగే పర్యవసానాలపై చర్చ జరగాలని విజ్ఞప్తి చేశారు. పత్తి, మొక్కజొన్న, అరటి, ఆక్వా రైతుల సమస్యలపై సభలో సమగ్రంగా చర్చించాలని కోరినట్లు చెప్పారు. అయితే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ)తో కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. అరటి, మొక్కజొన్న పంటలకు లభించే కనీస మద్దతు ధర (ఎమ్.ఎస్.పి)తోపాటు అమెరికా పన్ను విధానం కారణంగా ఏపీలోని ఆక్వా రైతుల ఇబ్బందులపై కూడా చర్చించాల్సి ఉందన్నారు.ఆక్వా రైతుల సమస్యలపై చర్చ జరిపి.. పార్లమెంట్ వేదికగా వారికి స్పష్టమైన హామీతోపాటు భరోసా ఇవ్వాలని కోరినట్లు వివరించారు. ఇక బహిరంగ సభలు, తొక్కిసలాటలో మరణాలు సంభవిస్తున్న నేపథ్యంలో అందుకు సంబంధించి.. ఒక జాతీయ విధానం రూపొందించాలన్నారు. దీనిపై చర్చ సైతం జరగాలని కోరామని చెప్పారు. ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల ఏపీలో జరిగిన నష్టంపై చర్చకు అనుమతించాలని కూడా కోరినట్లు ఆయన తెలిపారు. విశాఖపట్నం వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో జరిగిన సీఐఐ పార్టనర్‌షిప్ సమావేశంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరామన్నారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు సరఫరా పథకంపై సైతం చర్చ జరగాలని ఈ సమావేశంలో కోరినట్లు తెలిపారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, కిరణ్ రిజిజు అధ్యక్షతన ఆదివారం ఉదయం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అన్ని పార్టీల ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాని విపక్ష పార్టీ సభ్యులకు కేంద్రమంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు సైతం ఆమోదం పొందనున్నాయి. వీటిపై కూడా ఆదివారం జరిగిన భేటీలో కీలకంగా చర్చించారు.

# గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఖరారు



**గోదావరి:** మన దేశంలో పుష్కరాలకు చాలా ప్రాముఖ్యత ఉంటుంది. దేశంలోని పవిత్ర నదులకు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. మన దగ్గర కృష్ణా, గోదావరి నదుల పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలో గోదావరి పుష్కరాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ కీలక ప్రకటన చేసింది. పుష్కరాలకు ముహూర్తం ఖరారు చేసింది. ఈ నివేదికను ప్రభుత్వానికి పంపింది. ఇక గోదావరి పుష్కరాల కోసం రూ. 5,704 కోట్లు కేటాయించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారుఏపీ దేవాదాయ శాఖ గోదావరి పుష్కరాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలను నిర్వహించాలని ఆగమ, వైదిక పండితులు సూచించారు. ఈ మేరకు ఆయా తేదీలతో కూడిన నివేదికను దేవాదాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పంపింది. అలానే ఈసారి గోదావరి పుష్కరాలకు 7 కోట్ల నుంచి 8 కోట్ల మంది భక్తులు తరలి వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో.. అన్ని శాఖల సమన్వయంతో పనులు చేపట్టాలని ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. మంత్రుల కమిటీ, వివిధ శాఖల కార్యదర్శులతో కమిటీలను ఏర్పాటు చేసింది.గోదావరి పుష్కరాల నిర్వహణకు ముహూర్తం ఖరారు చేయడం కోసం తాజాగా దేవాదాయ శాఖ అధికారులు సమావేశం నిర్వహించారు. దీనికి ఉమ్మడి, ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన ఆగమ, వైదిక పండితులు, టీటీడీ ఆస్థాన సిద్ధాంతితో కలిపి మొత్తం 16 మంది హాజరయ్యారు. చర్చల అనంతరం గోదావరి పుష్కరాల తేదీలపై అందరూ ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ మేరకు నివేదికను ప్రభుత్వానికి పంపారు. దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుని.. పుష్కరాల నిర్వహణ తేదీకి సంబంధించి అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంది. గతంలో 2015లో జులై 14 నుంచి 25 వరకు గోదావరి పుష్కరాలు జరిగాయి.

# నేషనల్ హెరాల్డ్ కేసులో ట్విస్ట్ సోనియా, రాహుల్‌పై కొత్త ఎఫ్ఐఆర్

**ఢిల్లీ, నవంబర్ 30:** నేషనల్ హెరాల్డ్ కేసు లో కీలక పరిణామం చోటుచేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేతలైన ఎంపీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీతో సహా మరికొందరిపై ఢిల్లీ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈవోడబ్ల్యూ) కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన సమాచారంతో ఎఫ్ఐఆర్‌లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు మరో ఆరుగురిపై నేరపూరిత కుట్ర అభియోగాలు నమోదు చేసినట్లు ఈవోడబ్ల్యూ అధికారులు పేర్కొన్నారు.ఈ కేసులో కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతో పాటు యంగ్ ఇండియా సంస్థ కూడా కుట్ర, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. వీరందరూ కుట్రపూరితంగా కేవలం రూ.50 లక్షలు మాత్రమే చెల్లించి.. అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.2వేల కోట్ల విలువైన ఆస్తులపై హక్కు పొందారని ఆరోపించింది. కాగా ఈ కేసులో నిందితులుగా ఉన్న మోతీలాల్ వోరా 2020లో



మృతిచెందగా. ఆస్కార్ ఫెర్నాండెజ్ 2021లో మృతిచెందారు.ఇక నేషనల్ హెరాల్డ్ కేసు విషయానికి వస్తే... నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్ లిమిటెడ్ కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించి దాని ఆస్తుల్ని ఆధీనంలోకి తీసుకుందని, రాహుల్, సోనియాకు మెజార్టీ వాటా ఉన్న యంగ్ ఇండియా రూ.50 లక్షలు మాత్రమే కాంగ్రెస్‌కి చెల్లించి ఏజేఎల్‌ను సొంతం చేసుకొన్నట్లు అభియోగపత్రంలో ఈడీ పేర్కొంది.ఎన్నికల్లో పార్టీ టికెట్లు కేటాయిస్తామని, పదవులకు ఎంపికచేస్తామని, వ్యాపారాలకు రక్షణ కల్పిస్తామం టూ వివిధ వ్యక్తుల నుంచి పార్టీ సీనియర్ నేతల ద్వారా భారీగా అక్రమార్జనకు పాల్పడ్డారని తెలిపింది. 2025 అక్టోబర్ 3 నాటి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ రూపొందించబడింది. ఈడీ తమ దర్యాప్తు నివేదికను ఢిల్లీ పోలీసులతో పంచుకోవడంతో కొత్త ఎఫ్ఐఆర్ నమోదైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణను ఢిల్లీ కోర్ట డిసెంబర్ 16కి వాయిదా వేసింది.

# రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిల పక్షం భేటీ

**న్యూఢిల్లీ, నవంబర్ 30:** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు రేపటి నుంచి అంటే సోమవారం (డిసెంబర్ 1వ తేదీ) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అధ్యక్షతన ఆదివారం న్యూఢిల్లీలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు సహకరించాలంటూ విపక్ష పార్టీలకు చెందిన సభ్యులను కేంద్రం కోరింది. అలాగే ఈ సమావేశాల్లో సభలో ప్రవేశపెట్టిన బిల్లులను ఆమోదించేందుకు మద్దతు ఇవ్వాలని వారికి విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అర్జున్ రామ్ మేఘవాల్, ఎల్. మురుగన్, అనుప్రియ పటేల్‌తోపాటు జైరామ్ రమేశ్ (కాంగ్రెస్), లావు శ్రీకృష్ణ దేవరాయలు (టిడిపి), మిథున్ రెడ్డి (వైసీపీ), సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), బాల శౌరి(జనసేన), కమల్ హాసన్, డెరాక్ ఒబ్రెయిన్, తిరుచ్చి శివ, టి.ఆర్ బాలు, కళ్యాణ్ బెనర్జీ సహా పలు పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు హాజరయ్యారు.ఈ సమావేశాల్లో కొత్తగా మొత్తం 10 బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. నాలుగు ఆర్థిక సవరణ బిల్లులతో పాటు కాలం చెల్లిన మొత్తం 120 చట్టాలను రద్దు చేసే బిల్లు,హెూం, అణుశక్తి, విద్య, రహదారులకు సంబంధించి మరో ఐదు కీలక బిల్లులను



ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. అణుశక్తి ని సమర్ధవంతంగా వినియోగించుకునేలా చట్టం చేసేందుకు బిల్లును ప్రవేశపెట్టనుంది. దేశంలో నేషనల్ హైవేలు (జాతీయ రహదారులు) వేగవంతంగా పూర్తయ్యేలా పారదర్శకతో కూడిన భూసేకరణ కోసం కీలకమైన చట్ట సవరణ బిల్లును సైతం ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. భారత ఉన్నత విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు కీలక బిల్లుతోపాటు శాస్త్ర, సాంకేతిక విద్యాసంస్థలు, పరిశోధన రంగం, ఉన్నత విద్యలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పే లక్ష్యంగా, సమన్వయంతో పనిచేసేందుకు ఈ ఉన్నత విద్యా కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. అలాగే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టి పార్లమెంట్ సెలెక్ట్ కమిటీల పరిశీలనకు పంపిన మరో రెండు బిల్లులు ఈ శీతాకాల సమావేశాల్లో కేంద్రం ఆమోదించేందుకు రంగం సిద్ధం చేసిందిఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. డిసెంబర్ 1 నుంచి 19వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సభలో అనుసరించాల్సిన వ్యూహంపై వివిధ రాజకీయ పార్టీల సభ్యులకు ఆయా పార్టీల అధినేతలు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత.. అంటే 2014 నుంచి ఆయన పలుమార్లు ప్రధాని పీఠాన్ని చేపడుతున్నారు. నాటి నుంచి నేటి వరకు అతి తక్కువ రోజులు శీతాకాల సమావేశాలు మాత్రం ఈ సారే జరగనున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఈవీఎంపలు, ఎస్ఐఆర్, మావోయిస్టులపై కేంద్రం అనుసరిస్తున్న వైఖరి తదితర అంశాలను లక్ష్యం చేసుకుని అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నాయి.

# కాంగ్రెస్ సర్కార్ ప్రజలను గాలికొదిలేసి రిసార్ట్ రాజకీయాలు చేస్తోంది

**కర్ణాటక:** కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ పోరు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ సంక్షోభం మరింత తీవ్రమవుతోందని జనతాదళ్ (సెక్యులర్) పార్టీ నేత హెచ్?డీ కుమారస్వామి విమర్శించారు. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రాష్ట్రంలోని సమస్యలను పక్కనపెట్టి అధికార పంచాయతీలోనే మునిగిపోయారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో ఐక్యత చూపించే ప్రయత్నాలు జరుగుతున్నప్పటికీ, అంతర్గతంగా గ్రూపు రాజకీయాలు తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.“కాంగ్రెస్‌లో స్నాక్స్ సర్వ్ చేయడానికి కూడా హైకమాండ్ జోక్యం అవసరమన్న మాట నిజమే అనిపిస్తోంది. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? ప్రభుత్వం వాటి అమలుకు కృషి చేయటం మాని సీఎం కుర్చీకోసం పోటీపడుతోంది. కేవలం 2.5 సంవత్సరాల్లోనే కుర్చీ కోసం రెండు గ్రూపులుగా చీలిపోయింది. ఎమ్మెల్యేలను రిసార్ట్‌లో ఉంచి వారికి కాపాలా కాస్తూ రిసార్ట్ రాజకీయాలు చేస్తోటంది. రాష్ట్ర పరిస్థితిని అధోగతికి తీసుకెళ్తూ, సీఎం-డిప్యూటి సీఎం బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు, హైకమాండ్ సమావేశాలు, ఆలయ సందర్శనలతో సమయం వృథా చేస్తున్నారు.”- కుమారస్వామి, జేడీ(ఎస్) పార్టీ అధ్యక్షుడుతీవ్ర సంక్షోభంలో రైతులు :జేడీ(ఎస్)



పార్టీరాష్ట్రంలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారని జేడీ(ఎస్) పార్టీ ఆరోపించింది. పంటలకు మద్దతు ధర లేక, చెరకు-మొక్కజొన్న ధరలు పూర్తిగా పడిపోవటంతో రైతులు నిరుపేదలుగా మారిపోవటం చాలా బాధాకరమైన విషయం అని పార్టీ విమర్శించింది. ధరల పెరుగుదల, మౌలిక సదుపాయాలను మెరుగు పరచకపోవటం వలన ప్రజలు అవస్థలు ఎదుర్కోవటం బాధించే విషయం అని తెలిపింది. వేలాది ప్రభుత్వ పాఠశాలల మూసివేత, అభివృద్ధి లేకపోవటంతో ప్రజలు నిరాశాచెందుతున్నారని జేడీ(ఎస్) విమర్శించింది. అయినా ప్రభుత్వం ఈ సమస్యలను పట్టించుకోకుండా అధికార పోరులోనే ఆటలాడుతోందని విమర్శలు గుప్పించింది.క్లారిటి ఇచ్చిన సిద్ధరామయ్య మరోవైపు, బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ తర్వాత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ,ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్? ఇద్దరూ కలిసి మీడియా ముందుకు వచ్చి, తమ మధ్య ఎలాంటి గందరగోళం లేదన్నారు. పార్టీ హైకమాండ్ తీసుకునే ఏ నిర్ణయాన్నైనా పాటిస్తామని, దానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మీటింగ్‌లో వారు 2028 అసెంబ్లీ ఎన్నికలలో పార్టీని తిరిగి అధికారంలోకి తెచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా చర్చించామని తెలిపారు.ఈ సమావేశం కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సూచన మేరకు జరిగినట్లు తెలుస్తోంది. ఈ వివాదాలు కర్ణాటక రాజకీయాల్లో మరిన్ని మలుపులు తిప్పే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# పార్లమెంటు శీతాకాల సమావేశాలు- ఎస్ఐఆర్ ఢిల్లీ పేలుడుపై చర్చించాలని విపక్షాలు డిమాండ్

**ఢిల్లీ,:** సోమవారం నుంచి జరగనున్న పార్లమెంటు శీతాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలోనూ విపక్షాలు ఈ అంశాన్ని ప్రస్తావించాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ అంశాలపై చర్చించేందుకు సుముఖంగా లేదనే విషయం అఖిలపక్ష సమావేశంలో అర్థమైందని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది. మరోవైపు శీతాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కోరారు. ఈ విషయంలో విపక్షాలతో సంప్రదింపులు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి డిసెంబర్ 19 వరకు జరగనున్నాయి.ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు!“ఎస్ఐఆర్ అంశాన్ని విపక్షాల్లో ప్రతిఒక్కరూ ప్రస్తావిస్తున్నారు.మరోవైపు కంపెనీల చట్టం 2013, ఎల్ఎల్‌పీ చట్టం 2008లోని నిబంధనలను సవరించడానికి ఉద్దేశించిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లు 2025, సెబీ చట్టం 1992, డిపాజిటరీల చట్టం 1996, సెక్యూరిటీ కాంట్రాక్టుల (నియంత్రణ) చట్టం 1956లను ఏకీకృత మార్కెట్ కోడ్‌గా



ఏకీకృతం చేయడానికి ఉద్దేశించిన సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు 2025, బీమా చట్టాలు (సవరణ) బిల్లు 2025 కూడా ఈ జాబితాలో ఉన్నాయి.కాగా, ఇటీవలి సుప్రీంకోర్టు పరిశీలనల తర్వాత సెక్షన్ 34తో సహా ఆర్బిట్రేషన్, రాజీ చట్టానికి సవరణలను ప్రతిపాదించే ఆర్బిట్రేషన్ మరియు రాజీ (సవరణ) బిల్లు 2025, సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) బిల్లు 2025, హెల్త్ సెక్యూరిటీ, నేషనల్ సెక్యూరిటీ సెస్ బిల్లు 2025 కూడా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్నది. అయితే వివాదం నేపథ్యంలో చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి నేరుగా రాష్ట్రపతికి అధికారం ఇచ్చే బిల్లు ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకున్నది. విపక్షాలు ప్రస్తావించిన అనేక అంశాలపై చర్చిస్తున్నప్పుడు ఎస్ఐఆర్‌పై ఎందుకు చర్చించరు? మీకు ఈ విషయం తెలుసా కొద్దిరోజులుగా ఎస్ఐఆర్ విషయంలో 40 మంది చనిపోయారు. ఏడెనిమిది మంది ఆత్మహత్యాయత్నం చేశారు. పది నుంచి 12 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇది చాలా తీవ్రమైన అంశం. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ఎస్ఐఆర్ ప్రక్రియ ఏకపక్షంగా సాగడానికి వీల్లేదు. గతంలో వీలైనన్ని ఎక్కువ పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలనే ఉద్దేశం ఎన్నికల సంఘానికి ఉండేది. ఇప్పుడేమో వీలైనన్ని ఓట్లు తొలగించాలని చూస్తోంది. ఈ వ్యవహారంపై చర్చించాలి” అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ అన్నారు.శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని విశ్వసిస్తున్నా : రిజిజు“విపక్షాలు అనేక అంశాలను ప్రస్తావించాయి. అందులో ఎస్ఐఆర్ ఒకటి. ఎస్ఐఆర్ అంశంపై పార్లమెంటును సాగనివ్వమని ఏ పార్టీ కూడా చెప్పలేదు. ఎవరైనా బయట చెప్పి ఉంటే దానిని సామూహిక ప్రకటనగా భావించడానికి వీల్లేదు. శీతాకాల సమావేశాలు సజావుగా సాగుతాయని నేను విశ్వసిస్తున్నాను. ప్రభుత్వం కూడా ఇదే కోరింది. విపక్షాలు కూడా అనేక మంచి సలహాలు ఇచ్చాయి. అంతా కలిసి శీతాకాల సమావేశాలను సజావుగా నడపాలనే అభిప్రాయంతో ఉన్నాం” అని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ గడువు 7 రోజులు పొడిగింపు ఈసీ కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ:** పన్నెండు రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ ప్రక్రియను ఏడు రోజులు పొడిగిస్తూ భారత ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది. ఓటర్లు తమ వివరాలను తనిఖీ చేసుకునేందుకు, అప్‌డేట్ చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో ముసాయిదా ఎన్నికల జాబితా డిసెంబర్ 9వ తేదీకి బదులుగా డిసెంబర్ 16న విడుదల అవుతుంది. తుది ఓటర్ల జాబితా 2026 ఫిబ్రవరి 7వ తేదీకి బదులుగా ఫిబ్రవరి 14న విడుదలవుతుంది.ప్రస్తుతం ఎస్ఐఆర్ రెండో దశ అండమాన్ నికోబార్ ఐలాండ్స్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో జరుగుతోంది. తొలి విడత ఎస్ఐఆర్ బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెప్టెంబర్‌లో పూర్తయింది.ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ రివైజ్డ్ షెడ్యూల్ ప్రకారం, ఎన్యూమరేషన్ పీరియడ్ డిసెంబర్ 11వ తేదీకి మారింది. రేషనలైజేషన్, రీ అరేంజ్‌మెంట్ ఆఫ్ పోలింగ్‌స్టేషన్స్ గడువు డిసెంబర్ 11వ తేదీ వరకూ ఉటుంది. కంట్రోల్ టేబుల్ అప్డేషన్, ముసాయిదా జాబితా ప్రక్రియ డిసెంబర్ 12-15 వరగూ జరుగుతుంది. ముసాయిదా ఓటర్ల జాబితా డిసెంబర్ 16న ప్రచురితమవుతుంది. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రకటనకు డిసెంబర్ 16 నుంచి 2026 జనవరి 15వ తేదీ వరకూ గడువు ఉంటుంది. నోటీస్ ఫేజ్ డిసెంబర్ 16 నుంచి 2026 ఫిబ్రవరి 7 వరకూ ఉంటుంది. ఫిబ్రవరి14న తుదిజాబితా విడుదలవుతుంది.

# సిలిగురి కారిడార్‌లో భద్రత మరింత పటిష్టం

**న్యూఢిల్లీ,** దేశ రక్షణకు అత్యంత కీలకమైన సిలిగురి కారిడార్‌లో కేంద్ర ప్రభుత్వం భద్రతను మరింత పటిష్ఠం చేసింది. భారత్ ప్రధాన భూభాగాన్ని ఈశాన్య రాష్ట్రాలతో కలిపే 22 కిలోమీటర్ల ప్రాంతాన్ని సిలిగురి కారిడార్ అంటారు. బంగ్లాదేశ్‌కు సమీపంలోని ఈ ప్రాంతంలో తాజాగా మూడు కొత్త సైనిక స్థావరాలను ఏర్పాటు చేశారు. అక్కడి దుబ్రీ, కిషన్‌గంజ్, చోప్రా ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు



చేశారు. అత్యవసర సమయాల్లో వేగంగా సేనలను రంగంలోకి దింపేలా వివిధ సాయుధ దళాలు, మిలిటరీ, నిఘా బృందాలను సైనిక స్థావరాల్లో ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతానికి ఎలాంటి ముప్పు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. సిలిగురి కారిడార్‌కు పూర్తి రక్షణ ఇచ్చేలా వ్యూహాత్మక ప్రాంతాల్లో మిలిటరీ స్థావరాలను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా చోప్రాలోని సైనిక స్థావరం బంగ్లాదేశ్ సరిహద్దుకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే ఉందిఇటీవల కాలంలో బంగ్లాదేశ్‌తో దౌత్య ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత్ ఈ చర్య తీసుకుంది. చైనా, పాకిస్థాన్‌లకు బంగ్లాదేశ్ సన్నిహితమవుతున్న నేపథ్యంలో సిలిగురి కారిడార్ శత్రుదుర్భేద్యంగా మార్చేందుకు నడుం కట్టింది. చైనా నుంచి బంగ్లాదేశ్ అత్యాధునిక జే-10సీ ఫైటర్లను 2.2 బిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తుందన్న వార్తలు వినబడుతున్నాయి. చైనాతో కలిసి సంయుక్త డ్రోన్ ఉత్పత్తి ప్రాజెక్టు నెలకొల్పేందుకు కూడా బంగ్లాదేశ్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌కు అత్యంత సమీపాన ఉన్న సిలిగురి కారిడార్ భారత్‌కు భద్రతాపరంగా అత్యంత కీలకంగా మారింది. దీంతో, కేంద్రం ప్రభుత్వం కొత్త సైనిక స్థావరాలను ఏర్పాటు చేసింది.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ బస్తర్‌లో 37 మంది లొంగుబాటు



**ఛత్తీస్‌గఢ్ :** మావోయిస్టుల కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బస్తర్ రీజియన్ దంతెవాడ జిల్లా లో ఆదివారం 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 27 మందిపై మొత్తం రూ.65 లక్షల రివార్డు ఉందని అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'లోన్ వర్రాటు', 'పూనా మర్గం' పథకాలకు ఆకర్షితులై వారు లొంగిపోయారని చెప్పారు.తాము హింసామార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధంగా ఉన్నామని, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ పునరావాస విధానంపై తమకు పూర్తి నమ్మకం ఉందని లొంగిపోయిన మావోయిస్టులు చెప్పారు. దంతెవాడలోని డీఆర్‌జీ కార్యాలయంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల సమక్షంలో వారు లొంగిపోయారు. వాళ్లలో 12 మంది మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి పెద్ద ఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# ఢిల్లీ పేలుడు కేసులో పాటియాలా కోర్టు కీలక నిర్ణయం

**ఢిల్లీ :** పేలుడు కేసులో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. అల్‌ఫలా యూనివర్సిటీలో మరోసారి దర్యాప్తు సంస్థలు సోదాలు నిర్వహించాయి. పేలుడు కేసులో ప్రధాన నిందితురాలిగా ఉన్న డాక్టర్ షహీన్ గదిలో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ. 18 లక్షల నగదును సీజ్ చేశారు. పేలుడుకు ఉపయోగించిన కార్లను కొనడానికి డాక్టర్ షహీన్ డబ్బు సమకూర్చినట్టు గుర్తించారు. ఢిల్లీ పేలుడు కేసులో ఇప్పటివరకు 30 మంది డాక్టర్లను విచారించింది. ఎర్రకోట దగ్గర ఆత్మాహుతి దాడికి పాల్పడ్డ డాక్టర్ ఉమర్‌తో సంబంధాలు ఉన్న వాళ్లను విచారిస్తున్నారు.మరోవైపు ఢిల్లీ పేలుడు కేసులో నిందితులను కోర్టులో హాజరుపర్చారు. డాక్టర్ ముజామ్మిల్ , డాక్టర్ షహీన్ , ఇర్ఫాన్ , ఆదిల్‌ను కోర్టులో హాజరుపర్చారు. 10 రోజుల పాటు నిందితులను విచారించిన తరువాత అధికారులు కోర్టులో హాజరుపర్చారు. గట్టి భద్రత మధ్య నలుగురిని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపర్చారు. న్యాయస్థానం నలుగురు నిందితులకు కస్టడీని మరో 10 రోజుల పాటు పొడించింది. దేశవ్యాప్తంగా ఈ టెర్రర్ నెట్‌వర్క్‌ను అధికారులు గుర్తించే పనిలో ఉన్నారు.

# బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టులను పక్కనబెడితే ఊరుకోం..

**పనులు వెంటనే మొదలుపెట్టకపోతే రైతుల పక్షాన పాదయాత్ర చేపడుతాం మాజీ మంత్రి హరీష్ రావు**



**శంకరంపేట:** బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టు పనులు మొదల పెట్టకపోతే పాదయాత్ర చేపడతాం అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు

ఆదివారం నారాయణఖేడ్లు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ యాసంగిలో సగం మంది రైతులకు రైతుబంధు కోత.. సాగు చేసిన భూమికే అనే సాకుతో 70 లక్షల ఎకరాలకు ఎసరు. పెట్టారని విమర్శించారు పత్తి, చెరుకు, తోటల రైతులకు ఇక ఏడాదికి ఒకసారి మాత్రమే రైతుబంధు. ఇచ్చేలా ప్రభుత్వం కృప చేస్తుందని రేవంత్ రెడ్డి కుట్రను ఇచ్చేలా ప్రభుత్వం కృప చేస్తుందని రైతులు తిప్పికొట్టాలని అన్నారు సోయా, మొక్కజొన్నలు కొనుగోలు చేసి 48 రోజులు దాటినా రైతులకు చిల్లిగవ్వ ఇవ్వలేద ని పేర్కొన్నారు చేతల ప్రభుత్వం బీఆర్ఎస్ – చెత్త ప్రభుత్వం కాంగ్రెస్.. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించకపోతే రైతుబంధు పథకం పూర్తిగా బంద్ కావడం ఖాయం. అని పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నదని ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గం వెళ్తే రెండు లారీల సోయాబిన్ కొంటే అందులో 60 క్వింటాళ్లను వాపస్ పంపించార ఉ రన్నారు. నారాయణఖేడ్లో అయినా రాష్ట్రంలో అయినా మక్కలు, సోయాబిన్ పంట కొని నెల రోజులు అయిపోయింది. మక్క, సోయాబిన్ కు ఇప్పటిదాకా ప్రభుత్వం ఒక రూపాయి విడుదల చేయలేదని పేర్కొన్నారు పంట కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో ఏమి చెప్తాఈ విషయంలో ఏమి చెప్తా రాన్నారు రాష్ట్రంలో సోయాబీన్ రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. కొనుగోలు చేయడం లేదు. కొన్న పంటను కూడా వాపస్ పంపిస్తున్నారని వెంటనే మక్క, సోయాబిన్ పంట కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు జరపాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు రెండుసార్లు రైతుబంధు ఇచ్చి రెండుసార్లు ఎగ కొట్టారు.పోయిన యాసంగి బోనస్ ఇంకా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంవెంటనే 1150 కోట్లను యాసంగి బోనస్ కింద సన్న వడ్లకు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామ ని అన్నారు మూడు పంటలకు రైతుబంధు ఇయ్యాలని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు సాగుచేసిన భూమికే రైతు బంధు ఇస్తా అంటున్నాడు.55 లక్షల ఎకరాల్లో పత్తి పంట పండుతుంది. 8 నెలలకు ఒకసారి పంట వస్తుంది. అంటే పత్తి రైతుకు సంవత్సరానికి ఒకసారి రైతుబంధు ఇస్తావా. అని అన్నారు చెరుకు అనేది 11 నెలల పంట. చెరుకుకి ఒక్కసారే రైతుబంధు ఇస్తా అని ప్రభుత్వం అంటున్నదని పేర్కొన్నారు పసుపు, పత్తి, ఆయిల్ పామ్, పండ్ల తోటలకు ఒక సారి మాత్రమే రైతుబంధు ఇస్తానని ప్రభుత్వం చెబుతున్నదని రైతులు ఆలోచించాలన్నారు ఏదో వంకతోరైతుబంధు ఎగ్గొట్టే కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఉన్నాడని అన్నారు ఇప్పటికే బోనస్ ఎగ్గొట్టిండు. పంటల బీమా ఎగగొట్టిండు. యాసంగిలో సాగు చేసిన వారికే రైతు బంధు అని ప్రభుత్వం చెపుతుందని పేర్కొన్నారు సర్పంచ్ ఎలక్షన్లలో కాంగ్రెస్ ని ఓడగొడితేనే రెండు పంటలకు రైతుబంధు వస్తుంది. 11 సార్లు రైతు బంధు ఇచ్చింది కేసీఆర్.కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతుబంధు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం.70 లక్షల ఎకరాలకు రైతుబంధు ఒకటే సారి ఇస్తామని ప్రభుత్వం అంటున్నది.కేవలం వరికి మాత్రమే రైతుబంధు ఇస్తారా అని ఎద్దే వేశారు యాసంగిలో కోటి 46 లక్షల మందికి ఇస్తావా? లేదా సగం మందికి ఎగ్గొడతావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒక విధానం లేదా? అని విమర్శించారు కేసీఆర్ దేశంలో మొట్టమొదటిసారి రైతుబంధు పథకాన్ని తెచ్చాడు. రైతులందరికీ రైతుబంధు సంవత్సరానికి రెండుసార్లు ఇచ్చాడు. కాంగ్రెస్ పార్టీని సర్పంచ్ ఎన్నికల్లో ఓడ కొట్టాలి లేకపోతే రైతుబంధు పోతుందని పేర్కొన్నారు చేతల ప్రభుత్వం బీఆర్ఎస్ చెత్త ప్రభుత్వం కాంగ్రెస్.బీఆర్ఎస్ అందరికి భరోసా ఇచ్చింది. కాంగ్రెస్ అవినీతికి భరోసా ఇచ్చిందని మంత్రివిమర్శించారు. రేవంత్ రెడ్డి చీరలు కేవలం డ్వాక్రా మహిళలకు మాత్రమే ఇస్తున్నాడు.కేవలం ఓట్లు ఉన్నాయని ఊర్లలో చీరలు పంచుతున్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఓట్లు లేవని చీరలు పంచడం లేదని పేర్కొంటూ కేసీఆర్ పండుగకు చీరలు ఇస్తే రేవంత్ రెడ్డి ఓట్లకు చీరలు ఇస్తున్నాడని విమర్శించారు.ఈ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన పేర్కొన్నారు చీరలు యూనిఫామ్ చీరల్లాగ ఉన్నాయని కేసీఆర్ రంగుల చీరలు ఇచ్చాడని పేర్కొన్నారు. కోటి 30 లక్షల చీరలను ప్రతి బతుకమ్మకు కేసీఆర్ ఇచ్చాడు. ఈ ప్రభుత్వం ఇస్తుంది 50 లక్షల చీరలేనని కోరుకుంటూ మహిళలకు నెలలకు 2500 ఇస్తానని చెప్పావు అది ఇస్తే మహిళలకు సారె పెట్టినట్టు. రెండేళ్లకు 60 వేల రూపాయలు ప్రతి మహిళకు బాకీపడ్డ రేవంత్ రెడ్డి ముందు అది చెల్లించి సారె పెట్టానని చెప్పాలన్నారు . నారాయణఖేడ్ కి బీఆర్ఎస్ హయాంలో రోజూ మంచినీళ్లు వచ్చేది. ఇప్పుడు ఎందుకు రావడం లేదు ప్రజలు ఆలోచించాలన్నారు 100 కోట్ల రూపాయ లను నారాయణఖేడ్ తండాలకు కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసింది.ఆ విమర్శించారు డబ్బును రేవంత్ రెడ్డి ఇవ్వడం లేదని విమర్శించారు.కాళేశ్వరం నీళ్లను బసవేశ్వర ప్రాజెక్టు ద్వారా నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇవ్వాలని కేసీఆర్ బసవేశ్వర ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశారన్నారు.బసవేశ్వర ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారో రేవంత్ రెడ్డి చెప్పాలి అన్నారు బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.అన్నారు సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల కోసం బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంది అవసరమైతే పాదయాత్ర కూడా చేస్తాం మనీ పేర్కొన్నారు సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటున్నారు. ఎందుకు సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడం లేదో ఉత్తంకుమార్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి.

# వంటింట్లో ఒక్క పదార్థంతో బరువుకు చెక్ పెట్టొచ్చు!

బరువు తగ్గించడానికి మన వంటింట్లో నిత్యం ఉపయోగించే అనేక పదార్థాలు ఎంతగానో దోహదం చేస్తాయి. ముఖ్యంగా మన వంటింట్లో ఉపయోగించే ధనియాలు బరువు తగ్గించడానికి బాగా ఉపయోగపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్లతో సమృద్ధిగా ఉండి, జీర్ణక్రియకు మరియు మెటబాలిజంకి మద్దతు ఇవ్వడానికి ఉపయోగపడే ధనియాలు బరువు తగ్గడానికి కూడా దోహదం చేస్తాయి. ఇక బరువును తగ్గించడంలో కీలకంగా ఉండే ధనియాల గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.ధనియాలు ఆహార ఫైబర్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇది మన శరీరంలో జీర్ణక్రియకు సహాయం చేస్తుంది. అంతేకాదు ఎక్కువ తినడాన్ని కూడా నిరోధిస్తుంది. ధనియాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని పెంపొందించడానికి దోహదం చేస్తాయి. ప్రతిరోజు మన భోజనంలో ధనియాలు ఉండేలా చూసుకుంటే మొత్తం ఆరోగ్యానికి దోహదం చేస్తుందిధనియాలను ఆహారంలో ఇలా చేర్చుకుంటే బెస్ట్ ధనియాలను మనం వివిధ రూపాలలో ఉపయోగించవచ్చు. రాత్రంతా నానబెట్టి నీళ్లను ఉదయం తాగడం ఒక విధానం అయితే కొద్దిగా వేయించి పొడి చేసుకుని ఉదయం వేడినీళ్లలో కలుపుకొని తాగడం మరొక విధానం. ఇది మాత్రమే కాకుండా మనం చేసుకునే వంటలలో ధనియాల పొడిని, ధనియాలను కలుపుకొని చేసుకోవడం కూడా మనకు ఎంతగానో దోహదం చేస్తుంది.ధనియాలలో పోషకాలు ఇలా వివిధ రకాల సూప్ లలో, కూరలలో, సలాడ్లలో ధనియాలను చేర్చుకుంటే మనకు ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. వంద గ్రాముల ధనియాలలో 298 క్యాలరీలు ఉంటాయి. 12.37 గ్రాముల ప్రోటీన్, 41.9 గ్రాముల డైటరీ ఫైబర్, 709 మిల్లీగ్రాముల క్యాల్షియం, 16.32 మిల్లీగ్రాముల ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ధనియాలు మన కండరాల నిర్మాణానికి, ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి.మన శరీరానికి కావలసిన ప్రోటీన్ అందించటానికి కూడా దోహదం చేస్తాయి.

# నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం





**మాజీమంత్రి హరీష్ రావు**

**పెద్ద శంకరంపేట.** తెలంగాణ ప్రజలను దొంగ మాటలు చెప్పి నమ్మించి ప్రజలను తెలంగాణ ప్రజలను దొంగ మాటలు చెప్పి నమ్మించి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వంమోసం చేసిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు ఆదివారం నారాయణరెడ్డి ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గ పల్లెలోని పెద్ద శంకరంపేట సిర్గాపూర్ నారాయణఖేడ్ మండలాల్లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి ఆయన పర్యటించారు. పెద్ద శంకరంపేట లోని బాయికాడి పద్మజ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో రెండు సంవత్సరాలు గడుస్తుందని ఎన్నికలకు ముందు ఇచ్చిన గ్యారెంటీ కార్డులో ఒక్కటి కూడా నెరవేర్చలేదని బట్టి హామీలు ఇచ్చి ప్రజలను ఓట్లను కాంగ్రెస్ పార్టీ దండుకుందని ఆరోపించారు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు నారాయణఖేడ్ మండల పరిధిలోని అనంతసాగఅనంతసాగర్ సిర్గాపూర్ లో జరిగిన మల్లన్న జాతరలో పాల్గొని మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్కి బుద్ధిచెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్రవు అన్నారు. ఆదివారం సాయంత్రం పెద్దశంకరంపేటలో మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణతో పాటు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్లో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ విధానాలపై ప్రశ్నిస్తే జైలుకు పంపడమే లక్ష్యంగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. బూటకపు హామీలతో గద్దెనెక్కిన పార్టీ ప్రజలను మోసం చేసిందన్నారు. తాము కేసీఆర్ వారసులమని, బెదిరింపు రాజకీయాలకు భయపడేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంకుల మాజీ ఛైర్మెన్ మఠం బిక్షపతి, డీసీఎంస్ మాజీ ఛైర్మెన్ శివకుమార్, మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, సురేష్ గౌడ్, జంగం రేణుక, భవానీ, శంకర్ గౌడ్, భూత్కూరి సుభాష్. లింగయ్య, జంగం రాఘవులు, దశరత్,తదితరులున్నారు

# తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



**నారాయణఖేడ్లో మాజీ మంత్రి హరీష్ రావు**



**పెద్ద శంకరంపేట:** నారాయణఖే ప్రాంత ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లన్న వేడుకున్నానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు ఆదివారం నారాయణఖేడ్ నియోజకవర్గం పరిధిలోని అనంతసాగర్ లో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డితో కలిసి ని మల్లన్న జాతరలో పాల్గొని స్వామివారి కల్యాణోత్సవంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నారాయణఖేడ్ మండలం అనంత సాగర్ గ్రామంలో సిర్గాపూర్ మండల కేంద్రంలో నేడు శ్రీ మల్లన్న జాతర కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు , నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి తోలి కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతం తో పాటుగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లన్న స్వామి వారి చల్లని ఆశీస్సులు అందరిపైనా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర గిడ్డంగుల మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ మఠం భిక్షపతి డీసీఎంఎస్ ఛైర్మెన్ శివకుమార్ మాజీ జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్ నారాయణఖేడ్ మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్, సంజీవరావు పాటిల్, నియోజకవర్గంలోని మాజీ ఎంపీపీ లు, జడ్పీటీసీ లు, సర్పంచులు, అనంత సాగర్ గ్రామం నాయకులు ,సిద్దు, నర్సింలు, రాజు మరియు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిగి లో కాంగ్రెస్ కు భారీ షాక్

**- రోజు రోజుకు బిఆర్ఎస్ లోకి పెరుగుతున్న వలసల పర్వం**

**- మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కారెక్కిన కాంగ్రెస్, బిఎస్పీ నాయకులు**

**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం**

**- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**









**పరిగి :** ప్రజావ్యతిరేక పాలన అంతం కావాలంటే రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మోసాలను అవినీతి అక్రమాలను సహించలేక కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి వలసలు మొదలయ్యాయి. ఆదివారం పూడూర్, పరిగి, దోమ,గండిడ్, చౌడపూర్, మండలాలకు చెందిన కాంగ్రెస్, బిఎస్పీ పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, సుమారు 100 మందికి పైగా మాజీ జెడ్పిటిసి కొప్పుల నాగిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, చౌడపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, గోపాల్, రాజిరెడ్డి, వెన్నచేడ్ రాంరెడ్డి, సంతోష్, మంచన్పల్లి ఆనంద్,ల ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,మాట్లాడుతూ...రాష్ట్రంలో మార్పు మొదలైంది, అధికార పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లోకి వలసలు పెరుగుతాతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరిస్తూ కేవలం అధికారం కోసం మాత్రమే ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చారంటూ మండిపడ్డారు. అధికారం లోకి వచ్చిన నాటి నుండి బీఆర్ఎస్ వర్గ నాయకులపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నడుపిస్తున్నది.. ప్రజా పాలనా కాదు దుర్మార్గ పాలన నడుస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత పెరుగుతుందని భావించి ప్రజల దృష్టి మరల్చడానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ప్రెసిడెంట్ కేటీఆర్, పై అక్రమంగా పార్ములా ఈ కారు రేసు కేసును పెట్టి ఎలాగైనా జైలు, కు పంపాలని రేవంత్రెడ్డి కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. కాంగ్రెస్ చేస్తున్న కుట్రలాన్ని రాష్ట్ర ప్రజలు గమినిస్తున్నారు. ఈ ప్రభుత్వానికి త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కొంతమంది. నాయకులు స్వార్థం కోసం పార్టీలు మారుతుంటే యువత మాత్రం కేసీఆర్ వెంటే నడవాలని బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నరన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువత బతుకులు బాగుపడతాయని బోగస్ హామీలిచ్చి యువతను నిండా ముంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను రాజకీయాలకు మాత్రమే వాడుకుని మోసం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేస్తారని ఆశించిన యువత అంతా కూడా ఆందోళనలో ఉందన్నారు. యావత్ తెలంగాణ యువత నిరాశలో ఉందని, ఈ తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ మాత్రమే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి, పూడూర్, చౌడాపూర్ గండీడ్ దోమ, మండలాల పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


## బి కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలు ఉచిత సేవలను ఉపయోగించుకోవడం చాలా సంతోషకరం

**కాలనీ ప్రజల సమస్యలను తన దృష్టికి వస్తే సమస్య పరిష్కరిస్తా**
**కాలనీ ప్రజలు బి కే ఆర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు**




**కుత్బుల్లాపూర్, నవంబర్ 30:**సూరారం విశ్వకర్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ ఉచిత వైద్య శిబిరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ విశ్వకర్మ కాలనీలో బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.సంతోషం వ్యక్తం చేసిన విశ్వకర్మ కాలనీ ప్రజలు బి కే ఆర్ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన కాలనీ ప్రజలు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఉచిత సేవలను ఉపయోగించుకోవడం చాలా సంతోషాన్నిస్తుంది. కాలనీ ప్రజల సమస్యలను తన దృష్టికి వస్తే సమస్య పరిష్కారం అయ్యేవరకు కృషి చేస్తాను ఇక ప్రజల మధ్యలో ఉండి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిష శ్రీశైలం యాదవ్ జగన్ ముదిరాజ్ శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు మౌనిష్ యాదవ్ డివిజన్ యూత్ నాయకులు శివ కార్తీక్ రెడ్డి మరియు కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## అయ్యప్ప స్వామి ద్వితీయ మహా పడిపూజ మహోత్సవం



**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 :**125 డివిజన్ గాజుల రామారం కాలనీ హెచ్.ఎల్ కాలనీ లో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ద్వితీయ మహా పడిపూజ మహోత్సవం హనుమాద్రి వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్న మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నే రాజు,సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ,ఈ పూజ కార్యక్రమం వీరారెడ్డి స్వామి,ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్,అరుణ,శంకరయ్య,చిరంజీవి,చందు స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ నాయకులు



**(గోదావరిఖని) నవంబర్ 30 :**గోదావరిఖని ఆర్టీసీ డిపో లో గత 29 సంవత్సరాలుగా కండక్టర్ గా విధులు నిర్వహించిన శ్రీమతి కాంద్రేగుల మణి కుమారి నేడు పదవి విరమణ చేసిన సందర్భంగా ఆర్టీసీ డిపో లో జరిగిన సన్మాన కార్యక్రమంలో సిపిఐ నాయకులు మణి కుమారి చిన్న సత్యనారాయణ దంపతులకు పూలగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి కందుకూరి రాజారత్నం, మహిళా సమాఖ్య నాయకురాలు మడికొండ ఓదెమ్మ, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్, ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఆసాల నవీన్ లు పదవి విరమణ చేసిన వీరికి శుభాకాంక్షలు తెలుపుతూ వారి శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు.

## ఆలయాలను సందర్శించిన మనాలి ఠాకూర్

**-అయ్యప్ప స్వామి దీవెనలు అందరి పై ఉండాలి**
**-శ్రీమతి మనాలి ఠాకూర్**



**(గోదావరిఖని) నవంబర్ 30 :** రామగుండం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ఆదివారం గోదావరిఖని ప్రాంతంలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం అయ్యప్ప స్వామి ఆలయం, గౌతమీ నగర్, ఆర్ ఎఫ్ సి ఎల్ పరిసరాల్లోని అయ్యప్ప స్వామి ఆలయాలను సందర్శించి, అక్కడి గురుస్వాములు, కన్నెస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు మరియు భక్తులను ప్రత్యేకంగా కలిసి వారి సమస్యలు, సేవా కార్యక్రమాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాబోయే డిసెంబర్ 5వ తారీఖున రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భక్తిపూర్వకంగా నిర్వహించబోయే అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో తప్పనిసరిగా హాజరుకావాలని భక్తులకు, గురుస్వాములకు, వ్యాపారవేత్తలకు మరియు ప్రాంతీయ ప్రజలకు ఆహ్వానం పలికారు.అయ్యప్ప స్వామి దీవెనలు అందరికీ శాంతి, అభివృద్ధి, ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.పడి పూజ కార్యక్రమం వైభవంగా, ఆధ్యాత్మిక జ్యోతితో నిండుగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనేలా అన్ని ఏర్పాట్లు ఎమ్మెల్యే పర్యవేక్షణలో జరుగుతున్నాయని వారు తెలిపారు.

# సిరిసిల్ల జిల్లా డిసిసి పదవి ప్రమాణ స్వీకరణ చేపట్టిన సంగీతం శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల, నవంబర్30, :**రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో ఆదివారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి పదవి ప్రమాణ స్వీకరణోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ సభ్యుడు ఆది శ్రీనివాస్ మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు మానకొండూరు శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం రాష్ట్ర వక్ బోర్డు చైర్మన్ అజ్మత్తుల్ల సిరిసిల్ల జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ పార్లమెంటు నియోజకవర్గం వెలిచాల రాజేందర్ సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాజీ శాసనసభ్యుడు కేమృత్యుంజయం జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ మహిళా సంఘ అధ్యక్షురాలు జిల్లాలోని పలు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. అనంతరం డిసిసి అధ్యక్షుడిగా సంగీతం శ్రీనివాస్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..స్థానిక



ఎన్నికలలో ప్రతి మండలంలోని గ్రామ గ్రామానికి వెళ్లి సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తి విజయాన్ని సాధించేలా డిసిసి అధ్యక్షుడు అన్నిమండలాల అధ్యక్షులను పట్టణ అధ్యక్షులను గ్రామ శాఖ అధ్యక్షులను కార్యకర్తలను కలుపుకొని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ లు సన్న బియ్యం ఉచిత కరెంట్ మహిళ



సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో పథకాలను ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత లబ్ధి పొందారని అన్నారు. రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడానికి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరు అనుక్షణం కష్టపడుతూ ఉండాలని అప్పుడే పార్టీ పలు రంగాలలో అభివృద్ధిని సాధించి దేశంలో మొదటి స్థానంలో ఉంటుందని పలు సూచనలు చేశారు.

# కృషి, ఏకాగ్రతలే విజయానికి కీలకం

**మియపూర్, నవంబర్ 30, :** మదినగూడ లోని సెయింట్ ఆన్స్ స్కూల్లో జరిగిన వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో విద్యార్థులు తమ అద్భుతమైన ప్రతిభను, విద్యా సంబంధిత విజయాలను ప్రదర్శించారు. ?ముఖ్య అతిథిగా ప్రసంగించిన మంజుల రఘునాథ్ రెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ద్దేశించి "ఏకాగ్రత కృషి ఉన్న పిల్లలు ఖచ్చితంగా విజయాన్ని చూస్తారు" అని ఆమె స్పష్టంగా తెలిపారు. ?ప్రసంగంలోని ముఖ్యాంశాలు ?ప్రాథమిక అంశాలపై దృష్టి: కేవలం ప్రతిభ సరిపోదని, దానికి నిలకడైన దృష్టి నిరంతర ప్రయత్నం జత చేయాలని రెడ్డి నొక్కి చెప్పారు.?ఏకాగ్రత శక్తి: నేటి పరధ్యానాలతో కూడిన ప్రపంచంలో, ఏకాగ్రతను పెంపొందించుకోవాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు.




ఇది విద్యాపరమైన వ్యక్తిగత ఎదుగుదలను ప్రభావితం చేసే ముఖ్యమైన నైపుణ్యమని పేర్కొన్నారు. ?పట్టుదలకు పిలుపు: పట్టుదలకు విలువ ఇవ్వాలని ఆమె సందేశం తెలియజేసింది. నిరంతర కృషి తమ కలలను సాధించడానికి సవాళ్లను అధిగమించడానికి అత్యంత నమ్మకమైన మార్గమని యువ ప్రేక్షకులకు ఆమె హామీ ఇచ్చారు. ?ఈ వేడుకల్లో నృత్యాలు, నాటకాలు, సంగీత ప్రదర్శన లతో సహా అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. ఇది సమగ్ర విద్య పట్ల పాఠశాల నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రిన్సిపాల్ గత విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాలను హైలైట్ చేస్తూ వార్షిక నివేదికను సమర్పించా రు. అనంతరం ముఖ్య అతిథి ప్రతిభావంతులైన విద్యార్థు లకు బహుమతులు పంపిణీ చేశారు.?కృతజ్ఞతాభినంద నలతో ఈ కార్యక్రమం ముగిసింది. విద్యార్థులు, హాజరైన వారందరూ ఉత్సాహంగా, దృష్టితో కూడిన భవిష్యత్తు దృక్పథంతో ఉండిపోయారు

# "ఒక అడుగు గాంధీ" పాదయాత్రలో పాల్గొన్న నిఫారాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజును సన్మానించిన కోలగని శ్రీనివాస్

**కరీంనగర్, నవంబర్ 30,:**ఒక అడుగు గాంధీ పేరిట చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్న నిఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు ని ఆదివారం రోజున మాజీ కార్పొరేటర్ , నిఫా రాష్ట్ర సెక్రెటరీ కోలగాని శ్రీనివాస్ , వారి మిత్రబృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాజు మాట్లాడుతూ చిన్నతనం నుండి గురువుల వద్ద ప్రేరణ పొందిన అనేక విషయాలు, అంశాలు తనను ఎంతో ప్రభావితం చేశాయన్నా రు. ముఖ్యంగా స్కాట్ వెడ్స్ ఎన్ఎస్ఎస్, ఎన్వైపి, నిఫా ,నెహ్రూ కేంద్ర లాంటి సంస్థలు ఇచ్చినటువంటి స్ఫూర్తి ఎంతో గొప్పదనీ, అందులో ప్రధానంగా వివేకానంద ల వారి జీవిత చరిత్ర గాంధీ యొక్క జీవిత చరిత్ర తన జీవితం పైన ఎంతో ప్రభావం చూపెట్టాయన్నారు. ఎంతోమంది మహానుభావుల ను ఆదర్శంగా తీసుకొని అనేక సేవా కార్యక్రమాలను నిర్వహి0చినట్లు తెలిపారు. నిఫా కార్యదర్శి కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాదయాత్ర అక్టోబర్ 2, 156వ గాంధీ జయంతి సందర్భంగా వారణాసి లో మొదలయ్యి




నవంబర్ 26 తారీకు భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో ముగిసిందన్నారు. ఈ పాదయాత్రలో పాల్గొనడానికి తెలంగాణ రాష్ట్రం నుండి ఏడు మంది సభ్యులకు అవకాశం వచ్చిందన్నారు. ముఖ్యంగా నిఫా రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు గత 35 సంవత్సరాల నుండి అనేక స్వచ్ఛంద , సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నా రన్నారు. ప్రకృతి వైపరీత్యాలకు తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుని సేవలు అందిస్తూ ఎంతో మంది యువతకు యాదవ రాజు ప్రేరణగా స్ఫూర్తి గా నిలిచారన్నారు. దుర్గా యూత్ సభ్యులు ఎన్వైపి రాష్ట్ర కోశాధికారి గొల్లతిరుపతి మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుంచి స్కూలు పిల్లలను , కళాశాల యువతను , మీద స్వచ్ఛంద సంస్థల యొక్క ప్రతినిధులను అనేకమందిని ఈ దేశ సేవలోకి ఆహ్వానిస్తూ ప్రేరణస్తున్నటువంటి ఒక గొప్ప సామాజిక కార్యకర్త యాదవ రాజు అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో సత్యనారాయణ, కొలగాని శ్రవణ్, వేల్పుల సాయికిరణ్, రాహుల్ , చందన్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభం

**- ప్రారంభించిన నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 30 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో 4వ వార్డ్, 23 వ వార్డ్ లో రోడ్స్ డ్రైనేజీ, పాడువట%శీ%, పార్కులు పూర్తిగా పాడువటం తో నిరుపయోగం ఉండడంతో తీవ్ర ఇబ్బంది గురువాతున్న కాలనీ వాసులు గత నెల నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి సదరు కమీషనర్ తో పలు అభివృధి పాలీనులకు కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు చేయించారు. మదర్ థెరిసా పార్క్ లో చిల్డ్రన్'స్ ఎక్విప్మెంట్స్, సాయి కీర్తి లేఔట్ పార్క్ ఓపెనింగ్, సాయి కీర్తి అండర్ గ్రౌండ్



డ్రైనేజీ పనులనుకు 14 లక్షల రూపాయలుతో, సాయి లక్ష్మి రోడ్ ఓపెనింగ్ 20 లక్షల రూపాయలుతో ,ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ 55 లక్షల రూపాయలు తో ప్రశాంత్ గోల్డెన్ హిల్స్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంబించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో(ఎన్ఎంసి) అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కోలన్ జీవన్ రెడ్డి ఎన్ఎంసి మహిళ అధ్యక్షురా లు శ్రీమతి కడియాల ఇందిరా ఆలేటి శ్రీనివాస్, 23వ డివిజన్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ బాబు, సిద్దనాల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ నాగరాజు, వీరబాబు, వాసు, శివ యాదవ్, మధు, నారాయణ రెడ్డి,సురేంద్ర యాదవ్ తులసి దాస్ , ప్రశాంత్ రెడ్డి, మురళి కృష్ణ, అది రెడ్డి, కోటేశ్వర్ రావు, సుధాకర్, రవీందర్ రెడ్డి, రమణ, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన కండ్లు.. ఇద్దరికి వెలుగులు..!

**-అనారోగ్యంతో వృద్ధుడు మృతి**
**-స్ఫూర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ**
**-నేత్రదాత కుటుంబాన్ని అభినందించిన**

**(గోదావరిఖని) నవంబర్ 30 :**పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని కళ్యాణ్‌నగర్ కు చెందిన గుల్బం సత్య నారాయణ(67) అనే వృద్ధుడు అనారోగ్యంతో ఆదివారం మృతి చేశాడు. మృతుని కండ్లను దానం చేయడం ద్వారా, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని, ఇది గొప్ప కార్యమని కుటుంబ సభ్యులకు గోదావరిఖని స్ఫూర్తి లయన్స్ క్లబ్ ప్రతి నిధులు నేత్రదానంపై అవగహన కల్పించారు. దీంతో స్పందిం చిన కుటుంబం విషాదంలో కూడా నేత్రదానంకు అంగీకారం తెలిపారు.వారు నేత్ర దానం చేయడానికి ముందుకొచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు సహకారంతో, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ ద్వారా మృతుని కార్నియాలను సేకరించి, హైదరాబాద్ తరలించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన తీరని బాధలో ఉండి కూడా, మృతుని కళ్లను దానం చేసి మరో ఇద్దరి కంటి చూపును ప్రసాదించడానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు సతీష్, రమేష్, సురేష్, నరేష్ లను లయన్స్ డీజీ సింహరాజు కోదండరాం, ఆర్ సీ రాజేందర్, జెడ్ సీ లయన్ నార్ల ప్రసాద్, క్లబ్ పీ ఎస్ టీ లయన్స్ మామిడిపెల్లి శ్రీధర్, కొల్లూరి విజేందర్, కొలిపాక సతీష్, గోదావరిఖని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ రేణుకుంట చందర్ కుమార్, జోన్ -2 ఐ విజన్ కో-ఆర్డినేటర్ కోదాటి ప్రవీణ్ తో పాటు పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు. నేత్ర దానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు టి.శ్రవణ్ కుమార్, కార్యదర్శి లింగమూర్తి, ప్రతినిధులు సానా రామకృష్ణా రెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి, అనంత రాములు, కవిత, కే.ఎస్.వాసు తదితరులు అభినందించారు.




## కరీంనగర్ ఫిలిగ్రి వర్క్, వెండి కళాకృతులను ప్రపంచానికి పరిచయం చేసిన ప్రధాని మోదీ..


**మన్ కి బాత్ లో ప్రధాని మోదీ కరీంనగర్ వెండి కళాకృతుల గురించి ప్రస్తావించడం సంతోషకరం.. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్** వెండి సాంప్రదాయ కళాకృతుల (పిలిగ్రి వర్క్) ను ప్రధాని మోదీ ఎంతగానో ప్రోత్సహించారని , ప్రపంచానికి కరీంనగర్ వెండి కళాకృతులను మోడీ పరిచయం చేశారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం రోజున ప్రసారమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 128 వ మన్ కీ బాత్ కార్యక్రమంలో కరీంనగర్ వెండి సాంప్రదాయ కళాకృతుల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.జి 20 సమావేశాల సందర్భంగా కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులను ప్రధాని మోదీ వివిధ దేశాలకు చెందిన ప్రధాన మంత్రులకు బహుకరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విషయంపై ఆదివారం రోజున ప్రసారమైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 128 వ మన్ కీ బాత్ ప్రోగ్రాం సందర్భంగా పీఎం మోడీ కరీంనగర్ ప్రస్తావన తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. కరీంనగర్ లో తయారైన సాంప్రదాయ కళాకృతులు, సిల్వర్ తో తయారైన బుద్ధుడు ప్రతిమను జపాన్ ప్రధాని కి, పూల ఆకృతితో ఉన్న సిల్వర్ మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించిన విషయాన్ని ప్రధాని మోదీ మన్ కీ బాత్ సందర్భంగా ప్రస్తావించడం హర్షనీయమన్నారు..

## ప్రధాని మోదీ మన్ కీ బాత్ వీక్షించిన బోయినపల్లి ప్రవీణ్ రావు





**కరీంనగర్** ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ 128వ ఎపిసోడ్ ను ఆదివారం రోజున కరీంనగర్ పట్టణం విద్యానగర్ లోని 362 పోలింగ్ బూత్ లో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు వీక్షించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రావు మాట్లాడుతూ దేశ ప్రజలతో మమేకమయ్యే మన్ కీ బాత్ ప్రధానమంత్రి నరేంద్ర మోది 128 వ ఎపిసోడ్ సందర్భంగా ఎన్నో విషయాలను ప్రజలతో పంచుకున్నారని తెలిపారు. పరిశోధనా రంగంలో భారతదేశం దూసుకుపోతుందని , ప్రపంచంలో ఏదైనా సాధించే సత్తా, కష్టతరమైన వాటిని కూడా భారతదేశం సాధిస్తుందనే విషయాన్ని ప్రధాని మోదీ తెలియజేశారని ఆయన తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం, 150 వ వందేమాతరం ఉత్సవాలు, కరీంనగర్ వెండి కళాకృతుల గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారన్నారు. కరీంనగర్లో ప్రసిద్ధి చెందిన సిల్వర్ తో తయారైన బుద్ధుడి ప్రతిమను జపాన్ ప్రధానికి , పూల ఆకృతితో ఉన్న మిర్రర్ ను ఇటలీ ప్రధానికి బహుకరించిన విషయాన్ని ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా ప్రస్తావించి, కరీంనగర్ కు గుర్తింపు ను విశ్వ వేదికపై నిలబెట్టారన్నారు. మన్ కి బాత్ సందర్భంగా కరీంనగర్ ఫిలిగ్రి వర్క్ , వెండి కళాకృతుల గురించి ప్రస్తావించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## 18వ,తెలంగాణ స్టేట్ ఓపెన్ & జూనియర్స్ చెస్ టోర్నమెంట్ - 2025 ను ప్రారంభించిన మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు





**కరీంనగర్** భగత్ నగర్ లోని చైతన్య యూత్ క్లబ్ లో జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 18th తెలంగాణ స్టేట్ ఓపెన్ %డ% జూనియర్స్ చెస్ టోర్నమెంట్ – 2025 ను ప్రారంభించి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు గారు మాట్లాడుతూ చెస్ ఎంతో మేధాశక్తిని పెంచుతుందని ప్రతి మనిషి తప్పకుండా నేర్చుకోవాల్సిన, గేమ్ అని అన్నారు కరీంనగర్ జీనియస్ చెస్ అనూప్ సేవలు గుర్తు చేస్తూ వేద భవన్, బాల కుటీర వంటి పిల్లలకు ఎంతమంది విద్యార్థులకు ఉచితంగా చెస్ నేర్పించడం గొప్పతనమని అన్నారు తదుపరి చెస్ గేమ లో మొదటి ఎత్తున ప్రారంభించారు ఈ కార్యక్రమం లో జీనియస్ చెస్ అకాడమీ చైర్మన్ కంకటి కనకయ్య, చైతన్య క్లబ్ నిర్వాహకులు ధోలి ఉపేంద్రనాథ్, బొంతల ప్రవీణ్ కుమార్, వర్ధినేని వెంకట్రావు, పండుగ నాగరాజు, బత్తిని మధు,నూనె సాయికృష్ణ, డైరెక్టర్ అనూప్ కుమార్ కోఆర్డినేటర్ సృజన్ కుమార్ అకాడమీ కోచ్ లు అభిరామ్ ,రేవిక్ , అరుణ్ ప్రభు , శ్రీనిజ, స్వాతి, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ సభ్యులు స్థానిక లిశాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో విడుదల చేశారు




**ఎన్టీఆర్ జిల్లా :** జగయ్యపేట్ట పట్టణలో ని ఈరోజున స్థానిక శాసనసభ సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య నివాసము నందు ఈ రోజు న తిరుమలగిరి ఈవో మరియు సహాయ కమిషనర్ నూతక్కి సాంబశివరావు స్థానిక ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి తిరుమలగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం నుండి డిసెంబర్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవ మహోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను దేవస్థానం కమిటీ సభ్యులు స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని వారి నివాసంలో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వాహణ అధికారి నూతక్కి సాంబశివరావు డిసి కెనాల్ వైస్ చైర్మన్ మన్నె నారాయణరావు, బొల్లం పురుషోత్తం, ఇనపనూర్తి దాసు మరియు దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# హెచ్ఐవి-ఏయిడ్స్ వ్యాధి చికిత్స కన్న నివారణే మిన్న !

**(01 డిసెంబర్ "ప్రపంచ ఏయిడ్స్ దినం" సందర్భంగా)**

1981, 05 జూన్‌న తొలిసారి అమెరికాలో ఐదు హెచ్ఐవి – ఏయిడ్స్ కేసులను గుర్తించడం, 1986లో చెన్నైలో తొలి హెచ్ఐవి – ఏయిడ్స్ కేసు భారత్‌లో బయట పడడంతో ప్రపంచ దృష్టి ప్రాణాంతక హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిపై పడింది. "హూమన్ ఇమ్యూనో డెఫిసియెన్సీ వైరస్ (హెచ్ఐవి)" సోకడం వల్ల వచ్చే "అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిసియన్సీ సింద్రోమ్ (ఏఐడిఎస్–ఏయిడ్స్)" అనే ప్రమాదకర, ప్రాణాంతక వ్యాధి వస్తుంది. దీనినే "అర్జిత వ్యాధినిరోధకత లోపంతో బహువ్యాధి లక్షణం" లేదా ఏయిడ్స్‌గా అర్థం చేసుకోవాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉండగా, 40 మిలియన్లకు పైగా మరణించారు. 2023లోనే 1.3 మిలియన్లకు హెచ్ఐవి సోకగా, 6.3 లక్షల మంది హెచ్ఐవి – ఏయిడ్స్ కారణాలతో మరణించారు. 2023లో హెచ్ఐవి సోకిన 86% మందికి తమ ఆరోగ్య పరిస్థితులు తెలుసు అని, 77% మంది "ఆంటీ–రెట్రోవైరల్ థెరపీ" తీసుకుంటున్నారని, 72% మంది వైరల్ లోడ్‌ను తగ్గించుకున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. 2030 నాటికి హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధిని అంతం చేయడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూఎన్‌ఏఐడిఎస్ సంస్థలు కలిసి కృషి చేస్తున్నాయి. ఇలాంటి ప్రమాదకర హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధి పట్ల ప్రపంచ మానవాళికి అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 01 డిసెంబర్ రోజున "ప్రపంచ ఐయిడ్స్ దినం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ ఏయిడ్స్ దినం–2025 థీమ్‌గా "అవాంతరాలను అధిగమిస్తూ పరివర్తన దిశగా ప్రజా స్పందన కార్యాచరణ అమలు" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాప్తికి కారణాలు, వ్యాధి లక్షణాలు:

హెచ్ఐవి అనే వైరస్ సోకడానికి పలు కారణాలు ఉన్నాయి. అసురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవడం, స్టెరిలైజ్ చేయని సూది మందులు తీసుకోవడం, రక్త మార్పిడికి ముందు రక్త పరీక్షలు చేయకపోవడం, హెచ్ఐవి సోకిన తల్లి గర్భం దాల్చినా/ప్రసవించినా/రొమ్ము పాలు తాగినా శిశువుకు ఈ వైరస్ సోకుతుంది. లైంగిక సంబంధాలతో సోకడం వల్ల దీనిని "సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ డిసీజ్(ఎస్‌టిడి)"గా కూడా వర్గీకరిస్తారు. వేశ్యలు, అపరిచితులతో అక్రమ లైంగిక సంబంధాలు ప్రమాదకరం. హెచ్ఐవి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సోకడానికి రక్తం, సెమెన్, వజీనల్ ద్రవాలు, తల్లి రొమ్ము పాలు, నోరు, ఆనస్, పెన్నీస్, తెగిన చర్మం, రెక్టా ద్రవాలు వాహకాలుగా పని చేస్తాయి. భారత్‌లో అసురక్షిత లైంగిక సంబంధాల వల్ల 85.5%, తల్లి నుంచి శిశువుకు 5.9%, స్వలింగ సంపర్కం వల్ల 1.4%, రక్తమార్పిడి వల్ల 1.1%, అపరిశుభ్ర సూదుల వల్ల 1.3% మందికి వైరస్ సోకుతున్నది. హెచ్ఐవి – ఏయిడ్స్ సోకిన వ్యక్తుల్లో బరువు తగ్గడం, జ్వరం, రాత్రులు చెమట పట్టడం, అలసట, కడుపు నొప్పి, దగ్గు, ఆకలి నశించడం, డయేరియా, వాంతులు, నాలుక తెల్లవారడం, ఒళ్లు నొప్పులు, దురద, మింగడం ఇబ్బంది కావడంతో నొప్పి లాంటి పలు రోగ లక్షణాలు కనిపిస్తాయి.

తొలి దశలో గుర్తించడం మంచిది:

హెచ్ఐవి సోకిన వ్యక్తుల రక్తంలో టి–కణాలు నశించడం వల్ల రోగనిరోధకశక్తి తగ్గడంతో రోగాలను తట్టుకునే శక్తి పడిపోతుంది. హెచ్ఐవి సోకిన వ్యక్తులు కొందరు సామాన్య జీవితాలను గడుపుతుంటారు. తొలి దశలో (2,3 మాసాల్లో) గుర్తించి సరైన చికిత్స తీసుకున్నట్లయితే ప్రాణాపాయం తగ్గి అధిక కాలం పాటు ఆరోగ్యంగా బతకవచ్చు లేదా మంచి ఉపశమనం పొందవచ్చు. హెచ్ఐవి సోకిన వారికి సరైన వైద్యం అందకపోయిన యెడల అది ముదిరి ఏయిడ్స్ వ్యాధిగా మారి, ప్రాణాంతకం అవుతుంది. హెచ్ఐవిని గుర్తించడానికి ఆంటిజెన్/ఆంటీ బాడీ పరీక్షలు, ఆంటీ బాడీ పరీక్షలు లేదా న్యూక్లిక్ ఆసిడ్ పరీక్షలు చేస్తారు. నేడు హెచ్ఐవి – ఏయిడ్స్‌కు పూర్తి చికిత్స లేకపోయినా, దాని తీవ్రతను పూర్తిగా తగ్గించడానికి చికిత్సలు ఉన్నాయి.

హెచ్ఐవి – ఏయిడ్స్ సోకకుండా జాగ్రత్తలు:

హెచ్చఐవి సోకిన వ్యక్తితో ఆరోగ్యవంతులు అక్రమ లైంగిక సంబంధాలు పెట్టుకోవడం వల్ల ఈ వైరస్ సులభంగా వ్యాపిస్తుంది కాబట్టి ఇలాంటి సంబంధాలకు దూరంగా ఉంటూ లేదా కండోమ్స్ వాడితే వ్యాధి వ్యాప్తి కట్టడి చేయబడుతుంది. శుభ్రం చేయని సిరంజ్‌లను వాడరాదు. డిస్పోజబుల్ సిరంజెస్ వాడడం ఉత్తమం. హెచ్ఐవి సోకిన మహిళలు గర్భం దాల్చడం ప్రమాదకరం కావచ్చు లేదా గర్భిణులు తగు వైద్యుల సూచనలతో ప్రసవించాలి. ఎలాంటి ఔషధాలు లేదా చికిత్సలు లేని హెచ్ఐవి – ఏయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి, ఆచరణాత్మకంగా జీవనశైలిని మార్చుకొనడం మాత్రమే మన చేతిలో ఉన్నది. "రోగానికి చికిత్స కన్న రోగం రాకుండా చూసుకోవడం మిన్న" అని గమనించి మన ఆరోగ్యాలను కాపాడుకుందాం, హెచ్ఐవి – ఏయిడ్స్ కానరాని ప్రపంచాన్ని ఏర్పరచుకుందాం. నిశ్శబ్దాన్ని వీడుదాం – హెచ్ఐవి–ఐయిడ్స్ గూర్చి చర్చిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**పాస్టర్ ఐలుపోగు జయరాజు పాస్టర్ రాజేష్ పాల్. పాస్టర్ రాజేశ్వరి చేతుల మీదుగా ఆవిష్కరణ**

**ఎన్టీఆర్ జిల్లా** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న. సీయోను క్రీస్తు దాసుల ప్రార్థనా మందిరం ఆవరణ లో ఈ రోజున చర్చి పాస్టర్స్ నూతనంగా 2026 సంవత్సరానికి పురస్కరించుకొని క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు ఈ క్యాలెండర్ ఆవిష్కరణ సీయోను క్రీస్తు దాసుల ప్రార్థనా మందిరం అసోసియన్ పాస్టర్. ఐలుపోగు జయరాజ్ పాస్టర్ ఐలుపోగు .రాజేష్ పాల్ దైవిజను రాలు.ఐలుపోగు.రాజేశ్వరి చేతుల మీద నూతన క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రార్థన అంగస్తులు అందరూ ప్రతి ఒక్కరు ఎంతో ఈ క్యాలెండర్ ఉండాలని కోరారు ఈ



సందర్భంగా పాస్టర్ జయరాజు ప్రతి ఇంటికి వచ్చి ఇంటికి ఇస్తారని సంఘస్తులు చెప్పినారు. అదే విధంగా. ప్రతి ఇంట్లో ప్రతిరోజు ఆ వాక్యాన్ని. చదువుకొని దాని అనుసరిస్తూ ప్రబుద్ధితో దేవుని కృపతో దేవుని మహిమను ఆ వాక్యాన్ని ఆచరించాలని



కోరారు అదేవిధంగా దేవుడు క్యాలెండర్ మనీ ఇంట్లో ఉంటున్న వాళ్ళ ప్రతిరోజు దేవుని స్మరించుకుంటూ దయ కృప దేవుని ఆశీర్వాదం మన ఇంట్లో ఉంటదని కోరుతూ ప్రార్థనలు చేశారు ఈ.కార్యక్రమంలో. సంగస్తులు సంఘ పెద్దలు మహిళలు విశ్వాసులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

## జిల్లాలోని రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలి..

**రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బహిరంగ లేఖ..**

**ఏలూరునవంబర్30** జిల్లాకు వస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాలోని రైతాంగ సమస్యలపై దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ బహిరంగ లేఖలో కోరింది.ఆదివారం ఏలూరు అన్నే భవనంలో బహిరంగ లేఖను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కట్టా భాస్కరరావు, కె.శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారం ప్రైవేటీకరణ ఆపాలని, ఈ కర్మాగారం స్థానంలో కొత్తగా మరో ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు సాగడం లేదని, చింతలపూడి ఎత్తిపోతల ద్వారా సాగునీరు వస్తుందని మెట్ట ప్రాంత రైతులు ఎదురుచూస్తున్నారని చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసేందుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలన్నారు. ఈ పథకంలో భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రైవేటు మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్ల ప్రొవిజన్ కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలన్నారు. సర్వీస్ రోడ్లు లేకపోవడం వలన రైతాంగం అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.



గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. తుఫాన్ నేపథ్యంలో తేమశాతం నిబంధనలు సడలించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కోరారు. కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలన్నారు, ఎకో సెన్సిటివ్ జోన్, చిత్తడి నేలల పరిరక్షణ పేరుతో కొల్లేరును 10వ కాంటూరుకు పెంచరాదన్నారు. కొల్లేరు ప్రజలు, రైతులు జీవించే హక్కును కాపాడాలని కోరారు. మొక్కజొన్న విత్తన కంపెనీల మోసాలు అరికట్టాలని, కంపెనీల నుండి రైతులకు అగ్రిమెంట్స్ ఇప్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి డెల్టా పరిధిలో రబీ పంట కాలానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలన్నారు. కృష్ణా, గోదావరి డెల్టాల ఆధునీకరణకు చర్యలు చేపట్టాలన్నారు. అందుకు తగిన నిధులు కేటాయించాలని కోరారు.మొంథా తుఫాను కారణంగా జిల్లాలో రైతాంగం నష్టపోయారని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. కొబ్బరి, అరటి, నిమ్మ తదితర ఉద్యాన పంటలకు ధరలు పడిపోయి రైతాంగం నష్టపోతున్నారని, కనీస



ధరలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అన్ని పంటలకు ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని పత్తి కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం కాలువ పనులు పూర్తి చేసి ఏలూరు జిల్లా పరిధిలోని ద్వారకాతిరుమల మండలం, దెందులూరు నియోజకవర్గం లోని మెట్ట ప్రాంతానికి సాగునీరు అందించాలన్నారు. కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ప్రతి కౌలు రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20వేలు అందించాలన్నారు. కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. కోకో రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా అంతర్జాతీయ మార్కెట్ ధరను అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి కోకో గింజలకు ధర ప్రకటించాలని కోరారు. జిల్లాలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి జిల్లాకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి తగు చర్యలకు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.


# సివిల్ వ్యవహారం లో పోలీస్ దూరడంతో 5 అంతస్తు నుంచి దూకిన వ్యక్తి

**సంబంధం లేని సివిల్ వ్యవహారం లో దూరిన పోలీసులు .....**

. **ఎన్టీఆర్ జిల్లా** నందిగామ పట్టణంలోని కంప్లైంట్ లేకుండా ఇంటికి వచ్చి తీసుకున్న డబ్బులు ఇవ్వాలని పోలీసులను ఇంటికి పంపడంతో బిల్డింగ్ నుంచి దూకిన వెంకట్రావు (60)...చికిత్స పోందుతూ విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ మృతి ...సంబంధం లేని సివిల్ వ్యవహారం 1.5 లక్షలు ఇవ్వాలని కానిస్టేబుల్ ను పంపిన జగ్గయ్యపేట ఎస్ ఐ ?....ఇంటికి వచ్చి వెంకట్రావు తో గోడవకు దిగిన కానిస్టేబుల్ ?, ఫైనాన్స్ కంపెనీ ఉద్యోగి ?.గొడవ పడుతుండగా 5 అంతస్తు నుంచి దూకిన వెంకట్రావు తీవ్ర గాయాలు...సంబంధం లేని సివిల్ వ్యవహారం లో పోలీసులు ఇంటికి వచ్చారని మనస్తాపం తో దూకిన వెంకట్రావు....పోలీసులు, ఫైనాన్స్ ఉద్యోగి వచ్చిన సిసి ఫుటేజ్ దాచి పోలీసు కాపాడే ప్రయత్నం చేస్తున్న నందిగామ సబ్ డివిజన్ అధికారులు...ఉదయం కేసు నమోదు చేసినట్లు మీడియా కి ఫోటోలు ఇచ్చిన పోలీసులు...ఉదయం 7 గంటలకు కేసు నమోదు చేసి 8 గంటలకు నందిగామ లోని వెంకట్రావుకు ఇంటిలో పోలీసులు...ఈ విధమైన విచారణ మిగతా కేసుల్లో కూడా చేయాలని కోరుతున్న బాధితులు...ఇప్పటి వరకు ఈ ఘటనలో జరిగిన వ్యవహారం పై ఎటువంటి నోరు మెదపని పోలీసులు....చూస్తున్నాం చెబుతాం అంటూ వ్యవహారాన్ని



సాగదీసి నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.... ఉదయం ఘటన జరిగితే ఎటువంటి సమాచారం లేదు ? పోలీసులకు ఉన్నత పదవులు,పేరు వచ్చే కేసుల్లో మీడియాని పిలిచి చేసే రాచ మర్యాదలు ఇటువంటి కేసుల్లో కనీసం స్పందించి సమాచారం కూడా చెప్పక పోవడం గమనార్హం. కోర్టులో నడిచే సివిల్ వివాదం.కానీ తలుపు దగ్గరకే వచ్చిన పోలీసులు.పోలీసుల ఈ అతి చొరవ, అహంకారం, మరియు "మనం చెప్పిందే చట్టం" అనే ధోరణిఇవి ప్రమాదకరం మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికి విషపూరితం.సివిల్ వ్యవహారాలలో పోలీసులు జోక్యం వేసి ఇళ్లలోకి దూసుకెళ్లడం అంటే అది చట్టం పాటించడం కాదుబీ చట్టాన్ని తమ బూట్ల కింద పెట్టడం.ఇది ఒక పోలీస్ తప్పిదం కాదు.ఇది వ్యవస్థలోని ముడి పుట్టిన పుండ్లలో ఒకటి.ఇవన్నీ పక్కన పెడితే, మరింత ఘోరం ఏమిటంటేతమ హద్దులు తెలియని పోలీసులు ఒక వ్యక్తిని అంచున నిలబెట్టి,



చివరకు అతన్ని అక్షరాలా అంచు దాటి పడిపోవడానికి కారణం కావడం.ఈ ఘటనను "అపశృతి"గా, "అనుకోని సంఘటన"గా కొట్టిపారేస్తే,అది రేపటి దారుణాలకు ఆహ్వానం ఇచ్చినట్లే. పోలీసులపై స్వతంత్ర దర్యాప్తు, హద్దులు దాటి జోక్యంపై కఠిన చర్యలు లేకపోతే, పరిస్థితి మరింత పాడు దిశగా సాగుతుంది. పోలీసులు చట్టాన్ని కాపాడుతున్నారా?లేక చట్టం వాళ్లను కాపాడలేని స్థితికి వచ్చింది ?ఈ ఘటన కేవలం "విషాదం" కాదుఇది వ్యవస్థ విఫలమైన ఘోర ఉదాహరణని, పోలీసుల ఆదేశం ఎక్కడ నుంచి వచ్చిందని,ఎలాంటి హక్కుతో సివిల్ కేసులో జోక్యం చేసుకున్నారని,ఆ వ్యక్తి ప్రాణాన్ని ప్రమాదంలోకి నెట్టిన బాధ్యత ఎవరి మీదని,ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వక పోతే,ఇది చివరి ఘటన కాదని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు

## సీతాఫలం పండ్లే కాదు.. ఈ చెట్ల ఆకులు కూడా మనకు ఉపయోగకరమే.. వీటితో ఏం జరుగుతుందంటే..?



సీతాఫలాలను తినడం వల్ల ఎన్ని ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలుగుతాయో అందరికీ తెలిసిందే. ఇవి ఎంతో తియ్యగా, రుచిగా ఉంటాయి. కనుక ఈ పండ్లను అందరూ ఎంతో ఇష్టంగా తింటుంటారు. సీతాఫలాలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, మలబద్దకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి సైతం పెరుగుతుంది. అయితే సీతాఫలాలు మాత్రమే కాదు, ఈ చెట్ల ఆకులు కూడా మనకు ఎంతో మేలు చేస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకులు అనేక అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. కనుక ఈ ఆకులను ఉపయోగించడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే వ్యాధులను నయం చేసుకునేందుకు సీతాఫలం ఆకులను పలు ఇంటి చిట్కాల్లో ఉపయోగించాల్సి ఉంటుంది. దీంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.షుగర్ ఉన్నవారికి..షుగర్ ఉన్నవారికి సీతాఫలం ఆకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని ఉపయోగించి షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఇందుకు గాను సీతాఫలం ఆకులు 2 లేదా 3 తీసుకుని నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగాలి. ఇలా రోజూ చేస్తుండాలి. దీని వల్ల షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపశమనం లభిస్తుంది. అలాగే ఈ ఆకులతో చర్మాన్ని సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక ఈ ఆకులతో ఫేస్ ప్యాక్‌ను తయారు చేసి వాడడం వల్ల చర్మం సురక్షితంగా ఉంటుంది. ముఖ్యంగా సూర్యుని నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల బారి నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చు. దీని వల్ల చర్మంపై మచ్చలు ఏర్పడకుండా సురక్షితంగా ఉంటుంది. కాంతివంతంగా కనిపిస్తుంది. మీరు వాడే ఫేస్ ప్యాక్‌లలో సీతాఫలం ఆకులను కలిపి వాడుకోవచ్చు.కండరాల నొప్పులకు.. సీతాఫలం ఆకుల్లో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది కండరాలను ప్రశాంతంగా మారుస్తుంది. కండరాల నొప్పులను తగ్గిస్తుంది. దీని వల్ల శారీరక శ్రమ, వ్యాయామం చేసే వారికి ఎంతో ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య తగ్గుతుంది. ఆయా నొప్పుల నుంచి సైతం బయట పడవచ్చు. మెగ్నిషియం వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది. గుండె కండరాల వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. కనుక సీతాఫలం ఆకులను నీటిలో వేసి మరిగించి టీలా తయారు చేసి తాగుతుండాలి. దీంతో గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు.రోగ నిరోధక శక్తికి..సీతాఫలం ఆకులను వేసి మరిగించిన నీళ్లను తాగుతుంటే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. చలికాలంలో ఆస్తమా, బ్రాంకైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. శ్వాసనాళాలు శుభ్రంగా మారి గాలి సరిగ్గా లభిస్తుంది. అలాగే వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా శరీరం పోరాటం చేస్తుంది. కనుక రోగాలు రాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు. సీతాఫలం ఆకులను శుభ్రంగా కడిగి దంచి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. దీన్ని గాయాలు, పుండ్లపై రాస్తుండాలి. దీంతో అవి త్వరగా మానుతాయి. ఇలా సీతాఫలం ఆకులు మనకు ఎంతో మేలు చేస్తాయి. కనుక వీటిని వాడడం మరిచిపోకండి.

## త్రేన్పులు బాగా వస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాయా..? అయితే ఈ చిట్కాలను పాటించండి..



తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అవకపోతే అప్పుడు ఏర్పడే పరిస్థితిని అజీర్తి అంటారన్న విషయం అందరికీ తెలిసిందే. అజీర్తి సమస్య ఉన్నవారికి త్రేన్పులు కూడా అధికంగానే వస్తుంటాయి. అజీర్తి కారణంగా పొట్టలో గ్యాస్ ఏర్పడుతుంది. ఇది త్రేన్పులకు కారణం అవుతుంది. ఇక త్రేన్పులు వచ్చేందుకు పలు ఇతర కారణాలు కూడా ఉంటాయి. అజీర్తి సమస్య లేకపోయినా కొందరికి విపరీతమైన గ్యాస్ తయారవుతుంది. అలాంటి వారికి కూడా త్రేన్పులు వస్తాయి. అలాగే కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల కూడా కొందరికి పొట్టలో గ్యాస్ తయారై త్రేన్పులు వస్తుంటాయి. అయితే ఇది సాధారణ సమస్యే. ఇందుకు ఇంగ్లిష్ మెడిసిన్లను వాడాల్సిన పనిలేదు. మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే పలు సహజసిద్ధమైన చిట్కాలను పాటించడం వల్ల త్రేన్పుల సమస్య ఇట్టే తగ్గిపోతుంది. పైగా జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.పచ్చి అరటి కాయలు, లవంగాలు.త్రేన్పుల సమస్య అధికంగా ఉన్నవారు పచ్చి అరటి కాయలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. పచ్చి అరటికాయను తీసుకుని అందులో పావు వంతు ముక్కను కట్ చేయాలి. దాన్ని పొట్టు తీసి తినాలి. ఇలా పూటకు ఒకసారి తినాల్సి ఉంటుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. త్రేన్పులు తగ్గిపోతాయి. గ్యాస్ సమస్య నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అలాగే త్రేన్పుల సమస్యను తగ్గించేందుకు లవంగాలు కూడా బాగానే పనిచేస్తాయి. భోజనం చేసిన తరువాత ఒక లవంగాన్ని నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. దీని వల్ల సమస్య తొలగిపోతుంది. అదేవిధంగా రోజుకు 2 సార్లు ఒక గ్లాస్ చొప్పున కొబ్బరినీళ్లను తాగుతున్నా కూడా ఈ సమస్య తగ్గుతుంది. ఇక త్రేన్పుల సమస్య ఉన్నవారు ఒక టీస్పూన్ వాము, అంతే మోతాదులో మిరియాలను తీసుకుని కలిపి దంచాలి. ఆ మిశ్రమంలో కొద్దిగా తేనె కలిపి రోజుకు 2 సార్లు తీసుకోవాలి. ఇలా చేస్తున్నా కూడా త్రేన్పులు తగ్గుతాయి.అల్లం, పుదీనా ఆకులు..త్రేన్పులు ఉన్నవారు పలు ఆహారాలను తీసుకుంటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఈ సమస్యకు అల్లం అద్భుతంగా పనిచేస్తుంది. భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం సేవించాలి. ఇలా రోజుకు 3 పూటలా తీసుకోవాలి. అలాగే భోజనం చేసిన అనంతరం గుప్పెడు సోంపు గింజలను నోట్లో వేసుకుని బాగా నమిలి మింగాలి. అదేవిధంగా పుదీనా ఆకులను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. పుదీనా ఆకుల రసాన్ని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని దాన్ని ఒక గ్లాస్ మజ్జిగలో కలిపి సేవిస్తుండాలి. అదేవిధంగా కమోమిల్ టీ కూడా ఈ సమస్యకు బాగానే పనిచేస్తుంది. కమోమిల్ టీని రోజుకు 2 సార్లు తాగుతుంటే త్రేన్పుల సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ టీలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు త్రేన్పులను తగ్గిస్తాయి.పెరుగు, మజ్జిగ..త్రేన్పుల సమస్య ఉన్నవారు తేలిగ్గా జీర్ణం అయ్యే ఆహారాలను తినాలి. కారం, మసాలాలు అధికంగా ఉండే ఆహారాలు, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్స్‌ను తినకూడదు. పెరుగు, మజ్జిగను ఎక్కువగా తీసుకోవాల్సి ఉంటుంది. ఇవి ప్రో బయోటిక్ ఆహారాలు కనుక వీటిని తీసుకుంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గించి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే త్రేన్పుల సమస్య ఉన్నవారు ఆహారాన్ని నెమ్మదిగా తినాలి. బాగా నమిలి మింగాలి. త్వరగా తింటే సమస్య తగ్గదు. ఆహారం తినేటప్పుడు ఫోన్ లేదా టీవీ చూడడం, పేపర్ చదవడం, మాట్లాడడం వంటి పనులు చేయకూడదు. బయట ఏవైనా పానీయాలను తాగితే స్ట్రాను ఉపయోగించకూడదు. మద్యం సేవించడం, పొగ తాగడం మానేయాలి. ఇలా త్రేన్పులు ఉన్నవారు ఆయా చిట్కాలను పాటిస్తూ ఆయా ఆహారాలను తీసుకుంటుంటే ఈ సమస్యను సులభంగా తగ్గించుకోవచ్చు. అలాగే జీర్ణ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.

# ఐకెపి ప్యాడి సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య



**జైపూర్,నవంబర్ 30:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఐటిపి సెంటర్లను తనకి చేసిన మంచిర్యాల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య, డిపిఎం నాన్ ఫామ్ వి.సారయ్య ఐకెపి ప్యాడి సెంటర్ లను ఈ.ఈ. గంగిపల్లి శెట్టిపల్లి కుందారం నర్సింగాపూర్ తదితర సెంటర్లను విసిట్ చేయడం జరిగినది. సెంటర్లలో కౌలు రైతుల సమస్యలను పరిష్కరించడం గాను నేరుగా సంబంధి జిల్లా అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించవలసిందిగా ఆదేశించడం జరిగినది .అదే విధంగా పారదర్శకంగా ఉండాలని ఏ రైతుకు నష్టం చేయకుండా ఉండాలని అదేవిధంగా సెంటర్ కూడా నష్టపోకుండా ఉండేవిధంగా నడిపించాలని వాతావరణ పరిస్థితులను బట్టి నడిపించాలని తేమ శాతము బట్టి అర్హతగల వారి ధాన్యం పంపాలని ఆదేశాలు జారీ చేయడం జరిగినది .ఇందులో ఏపీఎం సంతోష్ కుమార్ సంబంధిత సీసీలు సెంటర్ బుక్ కీపర్ లో కమిటీ సభ్యులు హాజరు కావడం జరిగినది.

# చెన్నూర్ ఎంఎల్ఏ వివేక్ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల రక్తదానం




## అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**మంచిర్యాల జిల్లా, నవంబర్ 30** తెలంగాణ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్దఎత్తున రక్తదాన శిబిరాలు ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చెన్నూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం డాక్టర్ వివేక్ వెంకటస్వామి కృషి అపరిమితమని, ఉద్యమ సమయంలో ఎంఎల్ఏ వివేక్ ప్రాణాలను, పదవులను లెక్కచేయకుండా తెలంగాణ కోసం పోరాడారని పేర్కొన్నారు.కొంతమంది ఆంధ్ర పాలకులు తెలంగాణ రాష్ట్రం రావొద్దని ఎన్నో కుట్రలు పన్నిన సమయంలో, కేసీఆర్ ని, కొంతమంది ఉద్యమ నాయకులను స్వయంగా సోనియా గాంధీ వద్దకు తీసుకెళ్లి, "మా యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు, మా రాష్ట్రానికి అన్యాయం జరుగుతోంది, మా తెలంగాణ మాకు అవసరం" అని విజ్ఞప్తి చేసినట్లు గుర్తుచేశారు. పార్లమెంటులో ఓటింగ్ విధానంలో కాకుండా 'వాయిస్ ఓవర్' ద్వారా బిల్లు పాస్ చేయించాలి అని డాక్టర్ వివేక్ వెంకటస్వామి పట్టుదలగా కోరడంతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందని చెప్పారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ కి వచ్చిన సీఎం పదవి డాక్టర్ వివేక్ వెంకటస్వామి మహత్తర కృషితో లభించిన వరమే అని వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ ఇలియాజుద్దీన్ పేర్కొన్నారు.



# రాంచీలో కోహ్లీ విశ్వరూపం సచిన్ 'ఆల్‌టైమ్ రికార్డు' బద్దలైపోయిందిగా






ప్రపంచంలోని మేటి బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లో కొత్త అధ్యాయం లిఖించాడు. రాంచీ వన్డేలో సూపర్ శతకంతో రెచ్చిపోయిన విరాట్ సచిన్ టెండూల్కర్‌పేరిట ఉన్న 'ఆల్‌టైమ్ రికార్డు'ను బ్రేక్ చేశాడు. ఇదివరకూ వన్డేల్లో మాస్టర్ బ్లాస్టర్ సెంచరీలను దాటేసిన కింగ్ కోహ్లీ.. ఈసారి ఒక ఫార్మాట్‌లో అత్యధిక శతకాలతో సచిన్ రికార్డును బద్ధలుకొట్టాడు.సుదీర్ఘ ఫార్మాట్‌లో సచిన్ 51 శతకాలతో ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు. అయితే.. కోహ్లీ వన్డేల్లో 52వ సారి మూడంకెల స్కోర్ అందుకొని అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీతో చరిత్ర సృష్టించాడు. ప్రస్తుతం విరాట్ అన్ని ఫార్మాట్లలో కలిపి 83 సెంచరీలు సాధించాడు. మొత్తంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 7 వేల శతకం కోహ్లీ సాధించడం విశేషం. సచిన్ 100 శతకాలతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. క్రికెట్ గాడ్ అయిన సచిన్ టెస్టుల్లో 51, వన్డేల్లో 49 సార్లు మూడంకెల్ స్కోర్ నమోదు చేశాడు.వరల్డ్ క్లాస్ బ్యాటర్ అయిన కోహ్లీ వన్డేల్లో పరుగుల వరద పారిస్తున్నాడు. రాంచీలో దక్షిణాఫ్రికా బౌలర్లపై ఊచకోతకు దిగిన అతడు వింటేజ్ కోహ్లీని తలపించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో రెండు డకౌట్ల తర్వాత ఆఖరి వన్డేలో అజేయ అర్ధ శతకం బాదిన విరాట్.. ఇప్పుడు స్వదేశంలో సొంత ప్రేక్షకుల సమక్షంలో శతకంతో కదంతొక్కాడు.జాన్సెన్ ఓవర్లో సిక్సర్‌తో వన్డేల్లో 75వ హాఫ్ సెంచరీ సాధించిన విరాట్.. 64 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ద్వైపాక్షిక వన్డే సిరీస్)లో10 వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. రాంచీ వన్డేకు ముందు అతడి ఖాతాలో 9,936 రన్స్ ఉన్నాయి. సూపర్ సెంచరీ కొట్టిన కోహ్లీ 135 వద్ద ఔటైయ్యాడు. దాంతో.. ద్వైపాక్షిక సిరీస్‌లో 10,071 రన్స్ సాధించాడు. ఈ జాబితాలో మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 7,669 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు.

# ఐపీఎల్‌కు రస్సెల్ రిటైర్‌మెంట్



ఐపీఎల్ 2026కి ముందు మరో ఊహించని పరిణామం ఎదురైంది. కేకేఆర్ డేంజరెస్ ప్లేయర్ ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. వేలానికి ముందు ఐపీఎల్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించాడు. ఇటీవల రిటెన్షన్ ప్రక్రియలో భాగంగా రస్సెల్‌ను కేకేఆర్ వదిలేసింది. ఈ క్రమంలో అతడి ఈ నిర్ణయం తీవ్ర చర్చనీయాంశం అయింది. కాగా వచ్చే సీజన్ నుంచి రస్సెల్) పవర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.మాట తప్పింది. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు రస్సెల్ ఎన్నో ఏళ్లుగా కీలక ఆటగాడిగా ఉన్నాడు. కానీ ఈ ఆల్‌రౌండర్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. గత సీజన్‌కు ముందు జరిగిన మెగా వేలంలో రస్సెల్‌ను కోల్‌కతా రూ.12 కోట్లకు కొనుగోలు చేసింది. ఇప్పుడు అతడిని జట్టులో కొనసాగించకుండా వేలానికి వదిలేసింది. భారీ సిక్సర్లు కొట్టడంలో దిట్ట అయిన ఈ వెస్టిండీస్ ఆల్‌రౌండర్ 2014లో కేకేఆర్‌లో చేరాడు. చాలా మ్యాచ్‌ల్లో ధనాధన్ ఇన్నింగ్స్‌లు ఆడి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. 2014, 2024లో కోల్‌కతా ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. అయితే, గతంలో రస్సెల్‌కు కేకేఆర్ ఓ హామీ ఇచ్చింది. ఈ ఆల్‌రౌండర్ టీ20 క్రికెట్‌కు వీడ్కోలు పలికేంత వరకు తమ ఫ్రాంఛైజీలో భాగంగా ఉంటాడని 2020లో కేకేఆర్ సీఈవో వెంకీ మైసూర్ పేర్కొన్నాడు. ఇప్పుడు అతడిని రిటైన్ చేసుకోకపోవడంతో గతంలో ఇచ్చిన హామీని ఫ్యాన్స్ తాజాగా గుర్తు చేసుకుంటున్నారు. కోల్‌కతా మేనేజ్‌మెంట్ ఇచ్చిన మాటను తప్పిందని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు

# కావ్యపాప ప్లేయర్ పెను విధ్వంసం



సయ్యద్ ముష్తాక్ అలీ 2025 ట్రోఫీలో, పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మ టీ20 క్రికెట్ ప్రపంచంలో తుఫాన్ సృష్టించాడు. దీంతో ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్‌గా మారాడు. బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో, అభిషేక్ అద్భుతమైన హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా చరిత్ర సృష్టించాడు. విశేషమేమిటంటే, అతను ఒక్క పరుగు కూడా చేయకుండా కేవలం ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ద్వారా 50 పరుగులు సాధించాడు. దీంతో, అతను తన గురువు యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు.అభిషేక్ శర్మ అద్భుతమైన అర్ధ శతకం.పంజాబ్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఇది టీ20 క్రికెట్ చరిత్రలో ఉమ్మడిగా మూడవ వేగవంతమైన అర్ధ సెంచరీగా నిలిచింది. 2007లో 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా తన గురువు యువరాజ్ సింగ్ రికార్డును సమం చేశాడు. అర్ధ సెంచరీకి చేరుకునే మార్గంలో అతను 5 ఫోర్లు, 5 సిక్సర్లు కూడా కొట్టాడు. అంటే అతను బౌండరీల ద్వారా మాత్రమే 50 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీ తర్వాత తుఫాన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయిన అభిషేక్ శర్మ సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 52 బంతుల్లో 8 ఫోర్లు, 16 సిక్స్‌లతో 148 పరుగులు చేశాడు. దీంతో పంజాబ్ జట్టు 5 వికెట్లు కోల్పోయి 310 పరుగులు చేసింది.2025 సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో బెంగాల్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ అభిషేక్ శర్మ చేసిన విధ్వంసక ఇన్నింగ్స్ ఇప్పుడు అతన్ని వైభవ్ శర్మతో కలిపి ఓ రికార్డులో చేర్చింది. అభిషేక్ కేవలం 32 బంతుల్లోనే సెంచరీ సాధించాడు. 7 ఫోర్లు, 11 అద్భుతమైన సిక్సర్లు బాదాడు. అతని స్ట్రైక్ రేట్ 321.88గా నిలిచింది.గంభీర్, అగార్కర్‌ల మూర?త్వానికి నలుగురు బలి.ఇది అభిషేక్ 35 బంతుల్లో లేదా అంతకంటే తక్కువ సమయంలో చేసిన రెండవ టీ20 సెంచరీగా నిలిచింది. గత సంవత్సరం , ఇదే టోర్నమెంట్‌లో , అతను 28 బంతుల్లో సెంచరీ చేశాడు. ఇప్పుడు, వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇంత వేగంగా రెండు టీ20 సెంచరీలు సాధించిన ప్రపంచంలో రెండవ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మ ఈ ఇన్నింగ్స్‌లో మొత్తం 148 పరుగులు చేశాడు. దీనికి అతను 52 బంతులు ఎదుర్కొని 8 ఫోర్లు, 16 సిక్సర్లు బాదాడు.దోహాలో యునైటెడ్ రబ్ ఎమిరేట్స్‌తో జరిగిన 2025 ఆసియా కప్ రైజింగ్ స్టార్స్‌లో తన మొదటి మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. అతను 42 బంతుల్లో మొత్తం 144 పరుగులు చేశాడు. గతంలో, అతను ఐపీఎల్ 2025లో గుజరాత్ జట్టుతో ఆడుతూ 35 బంతుల్లో సెంచరీ చేశాడు.2007లో యువరాజ్ సింగ్ 12 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. టీ20 ప్రపంచ కప్ సందర్భంగా ఇంగ్లాండ్‌పై ఈ ఘనత సాధించాడు. అలాగే, స్టువర్ట్ బ్రాడ్‌పై ఆరు బంతుల్లోనే ఆరు సిక్సర్లు బాదాడు. ఈ గురు–శిష్యుల కలయిక సినిమా కథ కంటే తక్కువేం కాదు. యువరాజ్ ఒకప్పుడు భారత బ్యాట్స్‌మెన్స్ ఎంత నిర్భయంగా ఉండగలరో ప్రపంచానికి చూపించాడు. ఇప్పుడు అభిషేక్ ఆ దూకుడును తదుపరి తరానికి ముందుకు తీసుకెళ్తున్నాడు.పంజాబ్ దూకుడు.ఈ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ పంజాబ్‌కు బలమైన ఆరంభాన్ని ఇచ్చాడు. అతని విధ్వంసక ఇన్నింగ్స్ పవర్‌ప్లేలో పంజాబ్ వికెట్ కోల్పోకుండా 93 పరుగులు చేయడంలో సహాయపడింది. దక్షిణాఫ్రికాతో టీమిండియా త్వరలో టీ20 గమనించాలి. కాబట్టి, అభిషేక్ ఫామ్ భారత జట్టుకు శుభసూచకం.

# ఊర్లో ఉంటూ కాలు మీద కాలేసుకొని బతకొచ్చు



చాలా మందికిక ఉన్న ఊర్లోనే ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ దర్జాగా బతకాలని ఉంటుంది. కానీ, సరైన పెట్టుబడి లేకనో, ఏ వ్యాపారం చేయాలనే అవగాహన లేకనో ఆగిపోతుంటారు. అయితే పల్లెటూర్లలో ఉంటే పరిస్థితులకు తగ్గట్లు చేసే వ్యాపారాలు సక్సెస్ అవుతాయి. ఊర్లో 90 శాతం మంది ఆధారపడేది వ్యవసాయంపైనే, దానికి అనుబంధమైన వ్యాపారం మొదలుపెడితే తిరుగు ఉండదు. ఇప్పుడు అలాంటి వ్యాపారం గురించే తెలుసుకుందాం.ఎరువులు, ఫెర్టిలైజర్ షాప్‌ను రైతులు ఎక్కువగా ఉండే ప్రాంతంలో పెడితే మంచిగా సక్సెస్ అవ్వొచ్చు. పంటలకు అవసరమైన నాణ్యమైన ఎరువులు, పురుగు మందులను సరసమైన ధరలకు విక్రయిస్తూ వ్యాపారం చేయొచ్చు. పైగా ఇది ఒక రకంగా రైతులకు, వ్యవసాయ రంగానికి సేవగా కూడా భావించాలి. ఎందుకంటే.. కాలానికి తగ్గట్లు ఏ మందు కొడితే పంటకు మంచిదో, ఏ రోగం వస్తే ఎలాంటి పురుగు మందులు పిచకారి చేయాలనేది రైతులకు వివరిస్తూ ఒక రకంగా వారికి గైడ్‌గా కూడా వ్యవహరించవచ్చు. వారికి మంచి చేస్తూనే వ్యాపారం కూడా వృద్ధి చేసుకోవచ్చు.సమాజంలో గౌరవం.ఊర్లలో ఎరువుల షాపు నిర్వహించే వారికి సమాజంలో మంచి గౌరవ మర్యాదలు లభిస్తాయి. ఎందుకంటే వారు నిత్యం రైతులతో మాట్లాడుతూ ఉంటారు. వారిచ్చిన ఎరువులు, పురుగుల మందులు బాగా పని చేసి పంట దిగుబడి బాగా వస్తే ఆ రైతు, ఆ వ్యాపారికి కృతజ్ఞతలు తెలుపుతుంటారు. మీరిచ్చి మందులతోనే మంచి దిగుబడి వచ్చిందని ఆ ఏడాదంతా చెప్పుకుంటూ ఉంటాడు. అలాగే చాలా మంది రైతులకు ఈ వ్యాపారంలో ఖాతాలు పెట్టాల్సి వస్తుంది. తమను సమయానికి ఆదకుంటూ, పంట నష్టపోకుండా చేసే వ్యక్తి అంటూ రైతులంతా వ్యాపారిని గౌరవ భావంతో చూస్తారు. అయితే ఈ వ్యాపారం మొదలుపెట్టేందుకు ఓ రూ.5 లక్షల పెట్టుబడితో పాటు పలు లైసెన్సులు అవసరం అవుతాయి.

# మీకు తెలియకుండా క్రెడిట్ కార్డులో డబ్బులు కట్ అయ్యాయా



ఇటీవల సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయి. సైబర్ నేరగాళ్ల బారిన పడి వేలు, లక్షలు కోల్పోయారంటూ నిరంతరం వార్తలు చూస్తూనే ఉంటాం. సైబర్ నేరగాళ్లు రోజుకో వినూత్న రీతిలో ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. బ్యాంకు అకౌంట్లోని లక్షల రూపాయలను కొల్లగొట్టేస్తున్నారు. చివరికి మోసపోయాక సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినా లాభం లేకుండా పోతుంది. విదేశాల నుంచి లేదా వేరే రాష్ట్రాల నుంచి సైబర్ నేరగాళ్లు ఇలాంటి మోసాలకు పాల్పడుతుండటంతో వారిని పట్టుకుని డబ్బులను రికవరీ చేయడం కూడా కష్టంగా మారుతుంది. దీంతో మోసపోయాక కాకుండా ముందుగానే జాగ్రత్త పడటం మంచిది. ఇటీవల క్రెడిట్ కార్డు మోసాలు మరింతగా పెరిగిపోతున్నాయి. మోసగించి క్రెడిట్ కార్డుల్లోని డబ్బులను దోచేస్తున్నారు. ఇలాంటి సమయంలో కొన్ని మార్గాల ద్వారా మనం డబ్బులు తిరిగి తెచ్చుకోవచ్చు.కార్డు బ్లాక్ చేయండిమీకు తెలియకుండా క్రెడిట్ కార్డులోని డబ్బులు విత్ డ్రా అయినప్పుడు వెంటనే కార్డ్ బ్లాక్ చేయండి. బ్యాంక్ మొబైల్ యాప్స్ లేకుండా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫామ్‌ల ద్వారా మీరు ఈ పని చేయవచ్చు. 24 గంటలు ఈ సేవలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. మీరు ఏ క్షణమైనా కార్డను బ్లాక్ చేసుకోవచ్చు. మీ క్రెడిట్ కార్డు నుంచి అనధికార ట్రాన్సాక్షన్లు జరగకుండా ఇది ఉపయోగపడుతుంది.బ్యాంక్‌కు ఫిర్యాదు చేయండిమీ క్రెడిట్ కార్డు నుంచి మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు వెంటనే మీ బ్యాంకుకు తెలియజేయండి. బ్యాంకులు వివాద ఫారమ్‌ను నింపమని అడుగుతాయి. వీరి ఆ ఫారమ్‌లో తేదీ, ఐడీ, చెల్లింపు ఆమోదించలేదని నిర్ధారించే వివరాలు వంటివి నమోదు చేయాలి. మీరు వివరాలు ఇవ్వగానే బ్యాంకు దర్యాప్తు చేపడుతుంది. ఒకవేళ మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు నిర్ధారణ అయితే బ్యాంక్ మీకు సహాయపడుతుంది.అన్నీ ఫ్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదు చేయండిమీ కేసును త్వరగా పరిష్కరించడానికి మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు అన్నీ అధికారిక ఫ్లాట్‌ఫామ్‌లపై ఫిర్యాదు చేయండి. బ్యాంక్ కస్టమర్ కేర్, యాప్స్, ఆన్‌లైన్ ఫ్లాట్ఫామ్, ఆర్‌బీఐ ఫిర్యాదు నిర్వహణ వ్యవస్థ, సమీప పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయండి. ఇలా ఫిర్యాదు చేయడం వల్ల మీకు త్వరగా పని జరుగుతుంది.సేవ్ చేసుకోండిమోసానికి సంబంధించిన ప్రతీ సమాచారాన్ని మీరు భద్రపర్చుకోండి. మెస్సేజ్‌లు, స్టేట్‌మెంట్, ఎఫ్ఐఆర్ కాపీలు, లావేదేవీల స్క్రీన్ షాట్‌లు, బ్యాంకు ఈ మెయిల్స్ వంటివి సేవ్ చేసి పెట్టుకోండి. ఈ రికార్డులు మీ క్లెయిమ్‌ను బలవంతం చేయడానికి ఉపయోగపడతాయి. అలాగే ఆర్‌బీఐ, బ్యాంక్ నిబంధనల ప్రకారం డబ్బులను తిరిగి పొందటంలో ఇవి సహాయపడతాయి. ఒకవేళ మోసపూరిత లావాదేవీ జరిగినట్లు నిర్ధారణ అయితే మీకు తిరిగి డబ్బులు పొందే అవకాశం ఉంటుంది.

# హోమ్ లోన్ తీసుకుంటున్నారా



పెళ్లి చేసి చూడు.. ఇల్లు కట్టి చూడు అని అంటారు పెద్దలు. ఎందుకంటే ఆ రెండు అత్యంత ఖర్చుతో కూడుకున్న పనులు. జీవితంలో ప్రతీఒక్కరికీ మంచి ఇల్లు కట్టుకుని కుటుంబసభ్యులతో హాయిగా గడపాలనే ఆశ ఉంటుంది. కానీ కొత్త ఇంటిని నిర్మించాలంటే లక్షలకు లక్షలు ఖర్చు అవుతాయి. ఇక మధ్య తరగతి ప్రజలకు అయితే సొంతింటి కల అనేది పెద్ద కష్టంగా మారుతుంది. ధరలు పెరిగిపోవడంతో సొంత ఇళ్లు కట్టుకోవాలనేది పెద్ద కలగానే మారిపోయింది. అయితే సొంత ఇల్లు నిర్మించుకోవడానికి చాలామంది బ్యాంకుల నుంచి హోమ్ లోన్ తీసుకుంటూ ఉంటారు. బ్యాంకులు తక్కువ వడ్డీ రేటుకే హోమ్ లోన్ ఆఫర్ చేస్తున్నాయి. అయితే హోమ్ లోన్ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తెలుసుకోవాలంటున్నారు బ్యాకింగ్ రంగ నిపుణులు.క్రెడిట్ హోమ్ లోన్ దాదాపు అన్నీ బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయి, కొత్త ఇల్లు కట్టుకోవాలనుకునేవారు డాక్యుమెంట్స్ సమర్పించి బ్యాంకుల నుంచి లోన్ పొందవచ్చు. అయితే బ్యాంకు లోన్ తీసుకునేటప్పుడు కొన్ని విషయాలు తెలుసుకోవాలి. తక్కువ వడ్డీ రేటు ఏ బ్యాంకులో ఉంది.. ?ప్రాసెసింగ్ ఫీజు వివరాలు ఏంటి? అనేవి తెలుసుక్కోవాలి.స్కోర్‌హోమ్ లోన్ తీసుకోవాలంటే ముందుగా మీ క్రెడిట్ స్కోర్ చెక్ చేసుకోండి. మీ సిబిల్ స్కోర్ ఆధారంగా హోమ్ లోన్‌పై ఎంత వడ్డీ నిర్ణయించాలనేది బ్యాంకులు నిర్ణయిస్తాయి. మీ క్రెడిట్ స్కోర్ ఎక్కువగా ఉంటే తక్కువ వడ్డీ.. తక్కువగా ఉంటే ఎక్కువ వడ్డీ ఉంటుంది. అధిక మొత్తంలో లోన్ కావాలంటే క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువగా ఉండాలి. తక్కువ క్రెడిట్ స్కోర్ ఉంటే మీకు హోమ్ లోన్ ఇవ్వకపోవచ్చు.వడ్డీ రేటుహోమ్ లోన్లకు వడ్డీ రేటు తక్కువగానే ఉంటుంది. కానీ మీరు లోన్ తీసుకోవాలనుకున్నప్పుడు తక్కువ వడ్డీ రేటును ఏ బ్యాంకులు ఆఫర్ చేస్తున్నాయనేది ఒకసారి తెలుసుకోండి. వడ్డీ రేటు 0.5 శాతం ఎక్కువ ఉన్నా సరే.. మీ వడ్డీలో చాలా వ్యత్యాసం ఉంటుంది. దీంతో అన్ని బ్యాంకుల వడ్డీ రేట్లను చెక్ చేసి ఏ బ్యాంకు తక్కువ వడ్డీ రేటుకు ఇస్తుంటే ఆ బ్యాంకులో తీసుకోండి.ప్రాసెసింగ్ ఫీజుఇక హోమ్ లోన్ తీసుకున్నప్పుడు లోన్ మంజూరు చేయడానికి ప్రాసెసింగ్ ఫీజును బ్యాంకులు వసూలు చేస్తాయి. మీరు తీసుకున్న లోన్‌పై 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ప్రాసెసింగ్ ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు అయితే మీరు ఎంత లోన్ తీసకుంటున్నారనేది సంబంధం లేకుండా ఫ్లాట్ ప్రాసిసెంగ్ ఫీజు వసూలు చేస్తున్నాయి.

సోమవారం,
డిసెంబర్ 01, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# మళ్లీ నోరు జారిన రాజేంద్రప్రసాద్



దశాబ్దాలుగా తెలుగు సినీరంగంలో అనేక హిట్ చిత్రాలు, వైవిధ్యమైన పాత్రలు పోషించి తనదైన ముద్ర వేశారు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ చాలా బిజీగా ఉంటున్నారు. కానీ కొన్నాళ్లుగా ఆయన మాటలతో వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సినిమాల్లో తన నటనతో అలరించిన రాజేంద్రప్రసాద్... ఇప్పుడు పలు సినిమా ఈవెంట్లలో మాట్లాడే తీరు అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. నటకిరీటి రాజేంద్రప్రసాద్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా తన నటనతో సినీప్రియులను అలరిస్తున్నారు. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన.. ఇప్పుడు సహాయ నటుడిగా కొనసాగుతున్నారు. ఇప్పటికీ వరుస సినిమాలతో బిజీగా ఉంటున్నారు. కానీ గతకొంత కాలంగా పలు సినీ ఈవెంట్లలో ఆయన చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. సినిమా ఫంక్షన్లలో ఆయన మాట్లాడే తీరు వివాదాస్పదమవుతుంది. తోటీ నటుల గురించి రాజేంద్రప్రసాద్ చేసే కామెంట్స్ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇటీవల రాబిన్ హుడ్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ పై డేవిడ్ వార్నర్ గురించి అనుచితంగా మాట్లాడారు. అలాగే అంతకు ముందు ఓ ఈవెంట్లో అలీని దారుణంగా తిట్టారు. ఆ తర్వాత తన మాటలపై వివరణ ఇచ్చారు. మరోసారి నోరు జారకుండా జాగ్రత్తలు తీసుకుంటానని వివరణ ఇచ్చారు. అయితే ఇప్పుడు మరోసారి తన మాట తీరుతో విమర్శలకు గురవుతున్నారు. తాజాగా స:కుటుంబానాం సినిమా ఈవెంట్ కు బ్రహ్మానందంతోపాటు రాజేంద్రప్రసాద్ కూడా హాజర ్యారు. బ్రహ్మీ ప్రసంగం ముగిసిన తర్వా మైక్ అందుకుని మాట్లాడుతూ మరోసా రి నోరు జారారు రాజేంద్రప్రసాద్. పద్మ శ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం గారు మాట్లాడిన తర్వాత మేం మాట్లాడటం.. ఎంతైనా మీ శిష్యులమే కదా అని స్టార్ట్ చేసిన ఆయన.. ఆకస్మాత్తుగా.. నువ్వు ముసలి..అంటూ నోరు జారారు. వెంటనే బ్రహ్మానందం ఎవరు ? అని అడగ్గా.. నేనే అంటూ కవర్ చేసేందుకు ప్రయత్నించారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరలవుతుంది. మరోసారి రాజేంద్రప్రసాద్ కామెంట్స్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. సినిమా ఈవెంట్లలో ఆయన ప్రతిసారి ఇలాగే ప్రవర్తిన్నారని కామెంట్స్ చేస్తున్నారు. రాజేంద్రప్రసాద్ తీరులో ఎలాంటి మార్పులు రావడం లేదని అంటున్నారు. అయితే ఈ విషయంపై ఇప్పటివరకు రాజేంద్రప్రసాద్ స్పందించలేదు.

# ఆ మంత్రం జపించిన తర్వాతే ఇంట్లో నుంచి బయటకు అడుగు పెడతా





రజనీకాంత్ సినిమా ఇండస్ట్రీలో సూపర్ స్టార్. ఆయన ఇప్పుడు పోయెస్ గార్డెన్‌లోని ఒక పెద్ద బంగ్లాలో నివసిస్తున్నారు. వందల కోట్ల విలువైన ఆస్తులు, పెద్ద కార్లు, వందల కోట్ల రెమ్యునరేషన్లు.. కానీ ఆయన ఎంతో సింపుల్ గా ఉంటారు. హంగులు, ఆర్భాటాలకు దూరంగా ఉంటారు. సింపుల్ గా ఒక పంచె ధరించే ఎక్కడికైనా వస్తారు. అలాగే ఓ సామాన్యుడిలా ఊతకర్ర తీసుకొని హిమాలయాలకు వెళ్లిపోతారు. ఇప్పుడే కాదు రజనీకి సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టినప్పటి నుంచే ఆధ్యాత్మిక చింతన ఎక్కువ. భక్తి విషయాలకు ఎక్కువ ప్రాధాన్యమిస్తాడు. అలా ఇటీవల ఒక కార్యక్రమంలో మాట్లాడిన ఆయన ఒక మంత్రం జపించకుండా ఇంటి నుంచి బయటకు రానని అన్నారు. ప్రసిద్ధ విద్యావేత్త డాక్టర్ శ్రీమతి వైజీపీ శత జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రజనీకాంత్ మాట్లాడుతూ, “1987-88 సమయంలో మా ఇంట్లో ఒక కార్యక్రమం జరిగింది. అప్పుడు, నేను శ్లోకాలు పఠించడం చూసి, శ్రీమతి వైజీపీ నాకు ఫోన్ చేసి, శ్లోకాలు ఇంత స్పష్టంగా ఎలా పఠిస్తున్నావని అడిగారు. నేను రామకృష్ణ ఆశ్రమంలో చదువుతున్నానని ఆమెకు చెప్పాను. అప్పుడు ఆమె, “ఈరోజు నుంచి ప్రతిరోజూ గాయత్రి మంత్రాన్ని జపించు. నువ్వు కళాకారుడివి. దీనివల్ల నీ ముఖంలో తేజస్సు పెరుగుతుంది. డైలాగులు చెప్పడం సులభమవుతుంది” అని అన్నారు. ఆమె శిష్యులలో ఒకరు నాకు గాయత్రి మంత్రాన్ని నేర్పించారు. అది విన్న తర్వాత నేను దాని గురించి మర్చిపోయాను”“నేను సత్యసాయి బాబా భక్తుడిని. ఒకసారి, నేను ఆయన ఆశీర్వాదం కోసం ఆయనను సందర్శించడానికి వెళ్ళినప్పుడు, భారతదేశం నుంచి అండమాన్ వెళ్తున్న విమానం కూలిపోయి 60 మందికి పైగా మరణించారు. దాని గురించి మాట్లాడుతూ, సత్యసాయి బాబా, ‘ఆ విమానంలో కనీసం ఒక్కరైనా గాయత్రి మంత్రాన్ని జపించి ఉంటే, ఆ విపత్తు తప్పేది’ అని అన్నారు. అది విన్న వెంటనే, నేను మళ్ళీ గాయత్రి మంత్రాన్ని జపించడం ప్రారంభించాను. ప్రారంభంలో, నేను రోజుకు ఒకసారి గాయత్రి మంత్రాన్ని జపించేవాడిని. ఆ తర్వాత రోజుకు మూడు సార్లు, తర్వాత తొమ్మిది సార్లు, తర్వాత 24 సార్లు, ఇప్పుడు రోజుకు వంద సార్లు గాయత్రి మంత్రాన్ని జపించకుండా ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టను’ అని రజనీకాంత్ చెప్పుకొచ్చారు.

# చేసిన సినిమాలన్నీ హిట్టు

సౌత్ ఇండస్ట్రీలో ఆమె గోల్డెన్ హీరోయిన్. స్టార్ హీరోలతో అనేక చిత్రాల్లో నటించింది. ఆమె నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. రెండేళ్లు అడియన్స్ ముందుకు రానీ హీరోయిన్.. ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉంది. ఇంతకీ ఆమె ఎవరో మీరు గుర్తుపట్టారా.. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఆమె నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. అయినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రాలేదు. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? దక్షిణాది సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఆమె నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. అయినప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రాలేదు.రెండేళ్లపాటు ఏ సినిమాలో నటించని ఆమె.. ఇప్పుడు మాత్రం చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉంది. అంతేకాదు.. రాబోయే నాలుగు నెలల్లో ఆమె నటిస్తోన్న నాలుగు



సినిమాలు
విడుదలకు సిద్ధంగా
ఉన్నాయి. ఇది ఆమె అభిమానులకు శుభవార్త అని చెప్పొచ్చింది. ఇంతకీ ఆమెను గుర్తుపట్టారా.. ? రెండేళ్లపాటు ఏ సినిమాలో నటించని ఆమె.. ఇప్పుడు మాత్రం చేతినిండా ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉంది. అంతేకాదు.. రాబోయే నాలుగు నెలల్లో ఆమె నటిస్తోన్న నాలుగు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇది ఆమె అభిమానులకు శుభవార్త అని చెప్పొచ్చింది. ఇంతకీ ఆమెను గుర్తుపట్టారా.. ?ఆమె మరెవరో కాదండి హీరోయన్ సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా దగ్గుబాటి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో సెకండ్ హీరోయిన్ అయినప్పటికీ అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించి.. ఒక్కసారిగా పాపులర్ అయ్యింది సంయుక్త.ఆమె మరెవరో కాదండి హీరోయన్ సంయుక్త మీనన్. పవన్ కళ్యాణ్, రానా దగ్గుబాటి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో సెకండ్ హీరోయిన్ అయినప్పటికీ అందం, అభినయంతో అందరి దృష్టిని ఆకర్షించి.. ఒక్కసారిగా పాపులర్ అయ్యింది సంయుక్త.ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష వంటి చిత్రాలతో వరుసగా హిట్స్ అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో మాత్రం అవకాశాలు రాలేదు. దాదాపు రెండేళ్లు అడియన్స్ ముందుకు రాకుండా సైలెంట్ అయ్యింది ఈ బ్యూటీ. ఇక ఇప్పుడు బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇది డిసెంబర్ 5న విడుదల కానుంది.ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష వంటి చిత్రాలతో వరుసగా హిట్స్ అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో మాత్రం అవకాశాలు రాలేదు. దాదాపు రెండేళ్లు అడియన్స్ ముందుకు రాకుండా సైలెంట్ అయ్యింది ఈ బ్యూటీ. ఇక ఇప్పుడు బాలకృష్ణ నటిస్తోన్న అఖండ 2 చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇది డిసెంబర్ 5న విడుదల కానుంది.అలాగే నిఖిల్ జోడిగా నటిస్తున్న స్వయంభు ఫిబ్రవరి 13న రిలీజ్ కానుంది. మూడవది నారి నారి నడుమ మురారి ఫిబ్రవరి మూడవ వారంలో రిలీజ్ కానున్నట్లు సమాచారం. నాలుగవ సినిమా.. మహారాగ్ని: క్వీన్ ఆఫ్ క్వీన్స్. సంయుక్త నటించిన తొలి హిందీ చిత్రం మహారాగ్ని మార్చిలో విడుదల కానుంది. అలాగే నిఖిల్ జోడిగా నటిస్తున్న స్వయంభు ఫిబ్రవరి 13న రిలీజ్ కానుంది. మూడవది నారి నారి నడుమ మురారి ఫిబ్రవరి మూడవ వారంలో రిలీజ్ కానున్నట్లు సమాచారం. నాలుగవ సినిమా.. మహారాగ్ని: క్వీన్ ఆఫ్ క్వీన్స్. సంయుక్త నటించిన తొలి హిందీ చిత్రం మహారాగ్ని మార్చిలో విడుదల కానుంది.

# మినిమం గ్యారెంటీ రేంజ్‌కు చేరుకుంటున్న యంగ్ హీరో నెక్ట్స్ ఏంటి



సినిమా పరిశ్రమలో కొత్త తరం హీరోలు ఒక్కరోజులో స్టార్ స్థాయికి ఎదగడం అరుదు. కానీ కిరణ్ అబ్బవరం అది చేసి కష్టపడితే ఏదైనా సాధ్యమే అనే విషయాన్ని నిరూపించాడు. షార్ట్? ఫిలిమ్స్?తో కెరీర్? ప్రారంభించిన కిరణ్ రాజావారు రాణివారు సినిమాతో హీరోగా టాలీవుడ్? ఎంట్రీ ఇచ్చాడు. మొదటి సినిమాకే పక్కింటి అబ్బాయి అనే పేరు తెచ్చుకున్న కిరణ్? ఆరేళ్లలోనే పదకొండు సినిమాలు చేసి తనకు తానే సాటి అని ప్రూవ్? చేసుకున్నాడు.మూడు హిట్లు సాధించి, ఫ్యాన్ ఫాలోయింగ్‌ను భారీగా పెంచుకున్నాడు. కిరణ్ తన ఆరేళ్ల కెరీర్‌ను సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేసుకున్నట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించాడు. ఈ జర్నీలో ఎన్నో కష్టాలు, విజయాలు, మలుపులు ఉన్నాయి. కిరణ్? ఇన్‌స్పైరింగ్ స్టోరీని మనమూ తెలుసుకుందాం..!2019లో ‘రాజా వారు రాణి గారు’తో డెబ్యూ చేసిన కిరణ్ అబ్బవరం ఇప్పటికి ఆరేళ్లు పూర్తి చేసుకున్నాడు. తక్కువ కాలంలోనే కిరణ్? సగటు హీరో నుంచి మాస్ హీరో స్థాయికి ఎదిగాడు. మొత్తం 11 సినిమాలు, అందులో 5 హిట్లు, 2 సూపర్ హిట్లు .. ఈ రికార్డ్ చాలామంది సీనియర్ హీరోలకు కూడా లేదు! మొదటి సినిమా ‘రాజా వారు రాణి గారు’తోనే యూత్ ఫాలోయింగ్ సంపాదించుకున్నాడు.ఆ తర్వాత ‘%ా=% కల్యాణమండపం’ (2021)తో క్లాస్, మాస్ ఇమేజ్ సంపాదించాడు. ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అయి, కిరణ్‌ను ఒక్కసారిగా టాప్ లీగ్‌లోకి తీసుకొచ్చింది. తర్వాత ఇటీవల ‘క’ సినిమాతో మళ్లీ మాస్ అవతారం ఎత్తాడు. రౌడీ లుక్, డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీక్వెన్స్‌లలో కిరణ్ రచ్చ చేశాడు. సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ సక్సెస్ సాధించింది.ఆరేళ్లలోనే 3-4 కోట్ల రేంజ్ రెమ్యునరేషన్, లక్షల్లో ఫ్యాన్ ఫాలోయింగ్, పాన్ ఇండియా గుర్తింపు.. కిరణ్? సాధించిన ఘనత. ప్రేక్షకులు, అభిమానులు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టే మంచి ప్రాజెక్ట్స్ చేస్తున్నాడు కిరణ్?. రాబోయే సినిమా చెన్నై లవ్ స్టోరీ ఇప్పటికే మూవీ లవర్స్ లో బజ్ క్రియేట్ చేస్తోంది.తను నడిచివచ్చిన దారిని మర్చిపోని కిరణ్%ా% ఇండస్ట్రీలోకి రావాలనుకుంటున్న యంగ్ టాలెంట్ కు తన వంతు హెల్ప్ చేస్తానని ప్రామిస్ చేశాడు. తన కెరీర్ లో మాగ్జిమమ్ కొత్త దర్శకులను పరిచయం చేయడం కిరణ్ ప్రత్యేకత. కేఏ ప్రొడక్షన్స్ లో కొత్త వాళ్లకు అవకాశం కల్పిస్తూ ‘తిమ్మరాజుపల్లి టీవీ’ సినిమాను నిర్మిస్తున్నాడు. కొత్త వాళ్లకు సపోర్ట్ చేస్తూ, ఇండస్ట్రీకి న్యూ ఏజ్ సినిమాలు కాంట్రిబ్యూట్ చేస్తూ హీరోగా, ప్రొడ్యూసర్ గా తన కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నాడు!

# తనూజకు నాగార్జున సపోర్ట్

తెలుగు బుల్లితెర ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకున్నా బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 దాదాపు తుది అంకానికి వచ్చేసింది. సెప్టెంబర్ 07 నుంచి





రన్ అవుతోన్న ఈ సెలబ్రిటీ రియాల్టీ షో ఇప్పుడు 12 వారం ఎండింగ్ కు చేరుకుంది. అంటే మరో మూడు వారాల్లో ఈ రియాలిటీ షోకు ఎండ్ కార్డ్ పడుతుందన్న మాట. దీంతో బిగ్ బాస్ సీజన్ టాప్ -5లో ఎవరుంటారు? కప్పు కొట్టేదెవరు? అని ఆడియన్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ విషయాలపై చర్చ సాగుతోంది. ఈ క్రమంలో చాలా మంది తనూజకి సపోర్ట్ చేస్తున్నారు. ఆమె గెలుపును ఎవరూ అడ్డుకోలేరంటూ జోస్యం చెబుతారు. మరోవైపు కల్యాణ్ పడాల విన్ అవుతాడంటూ మరికొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున బిగ్ బాస్ విన్నర్ గురించి చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్ శేఖర్ బాషా లేటెస్ట్ సీజన్ పై షాకింగ్ కామెంట్స్ చేశారు. టాప్ కంటెస్టెంట్ తనూజకు హోస్ట్ నాగార్జునతో పాటు బిగ్ బాస్ యాజమాన్యం సపోర్టుగా ఉందని ఆరోపించాడు. ఆమెను విజేతగా నిలిపేందుకు అందరూ ట్రై చేస్తున్నారన్నాడు.బిగ్‌బాస్-9 విన్నర్ ఎవరంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై మాట్లాడిన శేఖర్ బాష.. నాగార్జున తనూజ కు సపోర్ట్ చేస్తున్నాడని ఆరోపించాడు. ‘ నాకెందుకో నాగార్జున గారు తనూజ మీద ఫేవరిటిజం చూపిస్తున్నట్లు అనిపిస్తుంది.. ఒకవేళ తనూజని తిట్టాల్సి వచ్చినప్పుడు కూడా నువ్వు అలా చేయకమ్మా.. నీకు పొగరు నెత్తికి ఎక్కిందా, తలకెక్కిందా.. అంటూ చాలా సాఫ్ట్‌గా మాట్లాడుతున్నారు.. ఎక్కడ గట్టిగా మాట్లాడితే ఆమె మళ్లీ ట్యాప్ ఇప్పేస్తుందా అన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఆవిడకి సీరియల్ ఎక్స్‌పీరియన్స్ ఉంది కాబట్టి జస్ట్ ఇలా చిటికేసినంత ఈజీగా ఏడ్చేయగలదు. మిగతా లేడీ కంటెస్టెంట్లతో పోలిస్తే తనూజ బెటరే. కానీ ఒక కామనర్ గెలిస్తే పబ్లిక్‌కి వచ్చే కిక్కు వేరు.. ఒక కామనర్ కప్పు కొడితే అది గ్రేట్ గా ఫీల్ అవుతారు. నాకు తెలిసి కళ్యాణ్‌కే స్కోప్ ఎక్కువ ఉంది. సె లబ్రెటీలకి పీఆర్ టీమ్స్ గట్టిగా ఉంటాయి.. దీనికి తోడు తనూజ లాంటి సీరియల్ యాక్టర్ కు ఆడియన్స్ నుంచి సపోర్టు చాలా ఎక్కువగా ఉంటుంది. మొదటి నుంచి కూడా ఆమె నామినేషన్ లోకి వెళ్లిన ప్రతీసారి టాప్ లోనే కొనసాగుతుంది. కానీ కళ్యాణ్ గ్రాఫ్ అలా కాదు.. జీరో నుంచి పైకి వచ్చింది.. ఇప్పుడు పెరుగుతూనే ఉంది. మరోవైపు తనూజ గ్రాఫ్ ఈ మధ్య తగ్గింది.. కళ్యాణ్ ఇప్పుడు హీరోలానే కనబడుతున్నాడు జనాలకి. కనుక కళ్యాణ్ కప్పు కొడితేనే బావుంటుంది’ అంటూ చెప్పుకొచ్చాడు శేఖర్ బాష. మరి ఈ మాజీ కంటెస్టెంట్ జోస్యం నిజమవుతుందో ? లేదో? చూడాలలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.

# టాలీవుడ్?లో సమంత, కీర్తి సురేష్ మాత్రమే



సినిమా అంటేనే గ్లామర్? ప్రపంచం. అందులోనూ బాలీవుడ్?, టాలీవుడ్?లో అందమైన భామలకే అవకాశాలు. టాలీవుడ్?లో స్టార్ హీరోయిన్లు గ్లామర్, టాలెంట్‌తో రాజ్యం చేస్తూ, ఫ్యాన్స్‌ని మంత్రముగ్ధులను చేస్తూ ఉంటారు. కానీ ఇండస్ట్రీ వెనకాల రియాలిటీ? అది కొన్నిసారి కష్టాలు, ఇగ్నోరెన్స్, మర్యాద లేకపోతున్న కథలతో నిండి ఉంటుంది. ఇటీవల ఓ నటుడు హీరోయిన్ల ప్రవర్తనపై చేసిన వ్యాఖ్యలు నెట్టింట పెద్ద చర్చకు దారితీశాయి. ఇంతకీ ఎవరా నటుడు? ఎవరి గురించి మాట్లాడాడు?టాలీవుడ్ సినిమాల్లో మంచి పాత్రలతో తనకంటూ ఓ ఇమేజ్? సంపాదించుకున్న నటుడు అజయ్ ఘోష్! టాలీవుడ్‌లో క్యారెక్టర్ రోల్స్‌తో ఫేమస్ అయిన అజయ్ ఘోష్ తాజాగా ఓ విషయాన్ని పంచుకున్నారు. కీర్తి సురేష్? ప్రధాన పాత్రలో నటించిన ‘రివాల్వర్? రీటా’ సినిమా ప్రీ రిలీజ్? మీట్?లో మాట్లాడిన ఆయన టాలీవుడ్? హీరోయిన్లపై ఘాటు విమర్శలు చేశారు. ఇండస్ట్రీలో సమంత, కీర్తి సురేష్? తప్ప మిగతా వాళ్లెవరు తోటి నటీనటులకు గౌరవం ఇవ్వరని అన్నారు.ఆయన మాట్లాడుతూ.. ‘ఈ అమ్మాయి చాలా మంచిది. పరిశ్రమలో సమంత తర్వాత కీర్తి అంటేనే నాకు ఇష్టం. వీళ్లిద్దరూ తోటి నటీనటులను గౌరవిస్తారు. షూటింగ్? చివరి రోజున ఆ అమ్మాయే మాతో ఫొటోలు తీసుకోడానికి వచ్చింది. ఇలాంటి అమ్మాయిని ఎక్కడా చూల్లేదు. ఇతర హీరోయిన్లు పలకరిస్తే కూడా మాట్లాడరు’ అంటూ తన అనుభవాలను పంచుకున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com